ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 45 సంచిక : 1 అభివృద్ధి మాసపత్రిక నవంబర్ 2016 ₹ 22


## పన్ను సంస్కరణలు

**పన్నుల సంస్కరణలు - ఒక సింహావలోకనం**
టీ.ఎన్. అశోక్

**వస్తుసేవల పన్ను.. దేశ ఆర్థిక వ్యవస్థకు దన్ను!**
డాక్టర్ రంజిత్ మెహతా

**జి.ఎస్.టి. - రాజ్యాంగ మీమాంస**
జయంతరాయ్ చౌదరి

**భారత పన్నుల విధానం గురించి సంక్షిప్తంగా...**
మాలినీ చక్రవర్తి




ప్రత్యేక వ్యాసం
**జి.యస్.టి : అంతర్జాతీయ అనుభవాలు**
ప్రవాకర్ సాహూ, అశ్విని బిష్ణోయ్

విశిష్ట వ్యాసం
**నల్లధనంపై యుద్ధం ప్రకటించిన కేంద్రం**
దిలాషా సేథ్

సమైక్యత లేని మానవ శక్తి బలమైనది కాదు. మానవ శక్తిని సరైన విధంగా ఐక్యం చేస్తే అది ఆధ్యాత్మిక శక్తిగా రూపొందుతుంది - సర్దార్ పటేల్



# సర్దార్ వల్లభ్‌భాయి పటేల్

అక్టోబర్ 31, 1875 - డిసెంబర్ 15, 1950

జన్మస్థలం : నదియాడ్, గుజరాత్

అక్టోబర్ 31న భారత మొదటి ఉప ప్రధానమంత్రి, కేంద్ర మొట్టమొదటి సమాచార, ప్రసార శాఖా మంత్రి **సర్దార్ వల్లభ్‌భాయి ఝువేర్‌భాయి పటేల్** జయంతి సందర్భంగా **యోజన** ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తోంది. **ఉక్కు మనిషి సర్దార్ పటేల్** జయంతి ఉత్సవాలను కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అక్టోబర్ 31 నుంచి వారం రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తోంది.

**నవంబర్ 2016** ISSN : 0971-8729 **సంపుటి : 45** **సంచిక : 1**

# యోజన

ముఖ్య సంపాదకులు: **దీపికా కచ్చల్**
వరిష్ఠ సంపాదకుడు : **విజయకుమార్ వేదగిరి**
సంపాదకుడు : **మహమ్మద్ సిరాజుద్దీన్**
జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్) : **వి.కె. మీనా**

e-mail : yojana_telugu@yahoo.co.in
e-mail : yojana.telugu@nic.in

*ఆనోభద్రా క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. పన్నుల సంస్కరణలు – ఒక సింహావలోకనం 5
 – టి.ఎన్. అశోక్
2. వస్తుసేవల పన్ను .. దేశ ఆర్థిక వ్యవస్థకు దన్ను! 9
 – డాక్టర్ రంజిత్ మెహతా
3. జి.ఎస్.టి. – రాజ్యాంగ మీమాంస 14
 – జయంతరాయ్ చౌదరి
4. భారతీ పన్నుల విధానం గురించి సంక్షిప్తంగా... 16
 – మాలినీ చక్రవర్తి
5. జి.యస్.టి : అంతర్జాతీయ అనుభవాలు 19
 – ప్రవాకర్ సాహూ, అశ్విని బిష్ణోయ్
6. నల్లధనంపై యుద్ధం ప్రకటించిన కేంద్రం 23
 – దిలాషా సేథ్
7. విజ్ఞాన విపంచి – ప్రాతూరి పోతయ్య శర్మ 26
8. దర్పణం 29
9. పన్నులు, పన్నుల సంస్కరణలు – ఓ దృష్టి కోణం 31
 – బొమ్మరాజు రామకోటయ్య
10. పరోక్ష పన్ను సంస్కరణల్లో కీలక పరిణామం – జియస్టి 34
 – వి. అనిల్‌కుమార్
11. పరోక్ష పన్నుల సంస్కరణ – వస్తు సేవల పన్ను (GST) 37
 – ప్రొఫెసర్ వి. ఉషాకిరణ్
12. పన్ను ప్రోత్సాహకాలతో తయారీ రంగానికి ఊతం 39
 – డా. అమియకుమార్ మహాపాత్ర
13. భారత్‌లో ప్రత్యక్ష పన్నుల దశ–దిశ 41
 – ప్రొ. ఆర్. సుదర్శన్ రావు, డా॥ ఎన్. శ్రీదేవి
14. ఆదాయ పన్ను సంస్కరణలు 43
 – యం. రవీంద్ర సాయి, కె. రఘురాం
15. పన్నుల సంస్కరణలో నవశకం 46
 – డి.ఎస్. మాలిక్
16. ప్రభుత్వ లావాదేవీలకు రాచమార్గం – జి.ఈ.ఏం. 49
 – హెచ్.ఆర్. శర్మ

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు, తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

## యోజన (తెలుగు) చందా వివరాలు

**1 సంవత్సరానికి - రూ. 230/- 2 సంవత్సరాలకు - రూ. 430/- 3 సంవత్సరాలకు - రూ. 610/-**

**మరిన్ని వివరాల కోసం : 040-27546312 /13 / 14 ఈ ఫోన్ నంబర్లకు సంప్రదించండి.**

**చందాను Bharatkosh.gov.in సైట్‌లో Publications Division లింకును క్లిక్ చేసి ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చు :**

ఎడిటర్, **యోజన (తెలుగు),** 205, 2వ అంతస్తు, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ – 500 080.

యోజన ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరిచిన భావాలు ఆయా రచయితలవే, వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు, వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం / సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు.


ISSN : 0971-8729

# యోజన

చీఫ్ ఎడిటర్స్ డెస్క్

## సంపాదకీయం

### పన్ను సంస్కరణలతో అగ్రస్థానానికి




పన్నులు అనగానే మనకు సాధారణంగా గడువు ముగుస్తోందని, పన్ను చెల్లింపుకు పరుగెడుతున్న ఉద్యోగే దృష్టికి వస్తాడు. లేదా ఏ నల్లధనం ఆసామి మీదో జరుగుతున్న ఆదాయపు పన్ను విభాగం వారి దాడి కళ్ళ ముందు మెదులుతుంది. ప్రజలకు, ఈ పన్ను అనేది ఎంత భీతిగొల్పేదైనా, దేశాభివృద్ధికి ఇది అత్యావశ్యకము. పౌరులు కట్టే ఈ పన్నుల నుండే, అభివృద్ధి కార్యక్రమాలన్నీ రూపుదిద్దుకుంటాయి. పాతకాలంలో రాజులు, మహారాజులు కూడ పన్నులు వసూలు చేసేవారు. అయితే, అశోకుడు, అక్బరు వంటి తెలివైన ప్రభువులు మాత్రం, పన్నుల విధానాన్ని హేతుబద్ధంచేసి, ప్రజలపై అధిక భారం పడకుండా, ఖజానాకు అధిక రాబడి వచ్చే విధంగా నిర్వహించారు. కొన్ని రాజ్య వంశాలలో ఐతే, పన్ను వసూళ్ళకు ఒక మధ్యవర్తి వ్యక్తి/సంస్థ ఉండేవారు. వీరు కూడ ప్రభువులవలే, అత్యంత విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారు. నేటి ఆధునిక ప్రపంచంలో మాత్రం, పన్నుల విధానాన్ని చట్టబద్ధంగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో నియంత్రిస్తున్నారు. మన దేశంలో ప్రస్తుతమున్న పన్నుల విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ, స్థానిక సంస్థలు ఎవరికి వారు ప్రత్యేక పన్నుల నియమావళితో ప్రపంచంలోనే అత్యంత క్లిష్టమైన విధానంగా ఉన్నది. ఆదాయపు పన్ను, సంపద పన్ను వంటి ప్రత్యక్ష పన్నులు, కొనుగోలు చేస్తున్న, లేదా పొందుతున్న వస్తు సేవలకు చెల్లించే పరోక్ష పన్నులు వంటివాటిని, పౌరులు ఈ మూడు స్థాయిల ప్రభుత్వాలకూ చెల్లిస్తున్నారు.

సగటు మనిషి, పారిశ్రామిక/వాణిజ్య సంస్థ ప్రతి బడ్జెట్‌లోనూ ఏదైనా ఊరట లభిస్తుందేమోనని ఎదురుచూస్తారు. వీరి ఆశలకు వీలైనంత న్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంటుంది. ఇటీవలి కాలంలో మన ఆర్థికాభివృద్ధి వేగంగా ఉన్నది. ఈ వృద్ధి వేగాన్ని నిలపడానికి, అంటే దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను మరింతగా ఆకర్షించడానికి పన్నుల సంస్కరణలు అవసరం. మారుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా, మన పన్నుల విధానంలో కూడ విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన వస్తు, సేవల పన్ను విధానం, జి.ఎస్.టి. మనదేశంలో విప్లవాత్మక పన్ను సంస్కరణలకు నాంది పలకనున్నది. ఇప్పటి వరకూ ఉత్పత్తి/తయారీల్లో వివిధ దశలలో అంటే వినియోగదారుని చేరేలోపు అనేకసార్లు వసూలు చేస్తున్న పన్నుల స్థానంలో ఇకపై కేవలం చివరి దశలో, అంటే, అమ్మకం దశలోనే పన్ను విధిస్తారు. దీనివల్ల, అంటే, ఒకే దేశం – ఒకే పన్ను విధానం వల్ల, ప్రజలకూ, వర్తక, వాణిజ్య వర్గాలవారికీ వెసులుబాటేకాక, ప్రభుత్వ ఆదాయం కూడ ఇనుమడిస్తుంది. తద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న దాదాపు 15 రకాల పన్నులను రద్దుచేసి, ప్రభుత్వానికి, సహకార సమాఖ్య విధానంపై మరింత దృష్టి సారించడానికి వీలు కలుగుతుంది. ఇప్పటికే 16కు పైగా రాష్ట్రాలు ఈ చట్టానికి తమ ఆమోదం తెలిపాయి. ఏప్రియల్ 01, 2017న ఈ చట్టం దేశవ్యాప్తంగా అమలులోకి రానున్నది. దీనితో మనదేశం ప్రపంచ ఆర్థిక మార్కెట్‌లో ఒక పెద్ద పోటీదారుగా మారుతుంది. ఇంతవరకూ, పన్ను ఎగవేతలకు పాల్పడుతున్నవారు సైతం ఇకపై పన్నువు చెల్లింపులలో ముందుంటారు. దీనివల్ల, నల్లధనం సమస్యకూడ తగ్గుతుంది. ఈ నల్లధనం ఇంతవరకూ, దేశంలో ఒక సమాంతర ఆర్థిక వ్యవస్థలాగా పేరుకుపోయింది. అత్యంత భారీ స్థాయిల్లో పేరుకుపోయిన ఈ నల్ల ధనం గుట్టలను కరిగించడానికి ప్రభుత్వం ఎన్నో విధానపరమైన చర్యలను చేపట్టింది. స్వచ్ఛంధ నల్ల ధన ప్రకటన పథకం, నల్ల ధనం (వెల్లడించని విదేశీ ఆస్తుల) చట్టం – 2015, ఇంకా పార్లమెంటు ఆమోదం పొందవలసిన బినామీ లావాదేవీల నిరోధక చట్టం వంటివెన్నో ఈ చర్యలలో ఉన్నాయి. ఇనుప తెరల నుండి, మన పన్నుల విధానం ఎన్నో రూపాంతరాలు చెంది నేటికి ఎంతో ప్రోత్సాహక రూపాన్ని సంతరించుకున్నది. ప్రస్తుత మన ఈ ప్రభుత్వం ఈ సంస్కరణలను మరింత ముందుకు తీసుకు వెళ్ళి, మన దేశాన్ని అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల కేంద్రంగా మార్చడానికి కృతనిశ్చయమై ఉన్నది. ■

# పన్నుల సంస్కరణలు - ఒక సింహావలోకనం




**పారదర్శకతతో కూడుకున్న సమానమైన, అందరికీ అందుబాటులో ఉండే సులువైన పన్ను విధానం వృద్ధి చెందాలి. అన్ని ప్రభుత్వాలు కూడా ప్రత్యక్షంగా పన్నులు చెల్లించే వ్యక్తులకు అధిక లాభం చేకూరేలా చర్యలు చేపట్టలి. అంతర్జాతీయ మార్కెట్లకు 1991లో భారత్ తలుపులు బార్లా తెరిచిన దరిమిలా జీఎస్‌టీ బిల్లు మరో అతి పెద్ద ఆర్థిక సంస్కరణగా న్యూయార్క్ టైమ్స్ అభివర్ణించింది.**

ఏ దేశ అభివృద్ధి ప్రక్రియలోనైనా పన్ను సంస్కరణలన్నవి ఒక విడదీయరాని భాగంగా ఉంటాయి. ఇంగ్లాండ్, అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలు సైతం కొన్నేళ్ల క్రితం పన్ను సంస్కరణలు చేపట్టినప్పుడు అవి భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆదర్శంగా నిలిచాయి.

**ఇంగ్లాండ్‌ను పరిశీలిస్తే:**

కన్సర్వేటివ్ లిబరల్ డెమాక్రాటిక్ సంకీర్ణ ప్రభుత్వం 2010–2015 మధ్య కాలంలో పన్ను సంస్కరణలను అమలు చేసింది. 2013లో అమలు చేసిన పన్ను సంస్కరణల ఫలితంగా ఆ దేశ ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు దాదాపు ఇరవై లక్షల మంది ప్రజలకు ఆదాయపు పన్ను చెల్లింపు నుంచి మినహాయింపు లభించింది. ఈ పన్నుల మినహాయింపు ఫలితంగా వ్యక్తిగత ఆదాయం వృద్ధి చెందడంతో పాటు ఎవరూ కూడా వారి ఆదాయం 9,440 పౌండ్లు దాటే వరకు ఎలాంటి పన్ను చెల్లించనక్కర్లేకుండా పోయింది. ఇక వ్యక్తిగత ఆదాయాన్ని మినహాయిస్తే అత్యధికంగా 40 శాతం వరకు పన్ను చెల్లించే వర్గాల పరిమితి 34,370 పౌండ్ల నుంచి 32,010 పౌండ్లకి తగ్గిపోయింది.

అదే సమయంలో పన్ను పరిధిలోకి వచ్చే వార్షిక ఆదాయం 1,50,000 పౌండ్లు ఉన్నవారికి విధించే పన్ను 2013–14 మధ్య కాలంలో 50 శాతం నుంచి 45 శాతానికి పడిపోయింది.

**అమెరికాను పరిశీలిస్తే:**

స్వేచ్ఛా వాణిజ్యానికి, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు నమూనాగా నిలిచిన అమెరికా వంటి దేశంలో పన్ను సంస్కరణలు అమలు చేయడం ఎంతో అవసరం. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఇద్దరు సెనేటర్లు విస్తృతస్థాయిలో పన్ను సంస్కరణలను ప్రతిపాదించారు. అమెరికా కాంగ్రెస్ సెనేట్ పన్ను రచనా కమిటీకి అధిపతిగా ఉన్న డెమోక్రాటిక్ పార్టీకి చెందిన మాక్స్ బాకస్, కాంగ్రెస్ ప్రతినిధుల సభలో రిపబ్లికన్ పార్టీ తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న డేవ్ కేంప్ పన్ను సంస్కరణలపై మూడేళ్లుగా కసరత్తు చేశారు. వారు ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ పన్ను సంస్కరణలపై వారి ప్రతిపాదనలను ప్రచారం చేస్తూ వచ్చారు. అయితే పన్ను సంస్కరణల అమలుపై పూర్తిస్థాయి ప్రణాళిక ఏదీ సిద్ధంగా లేనప్పటికీ వారు ఎంచుకున్న ఆర్థిక నియమాలు బలంగా ఉండడంతో అవి పరిమిత స్థాయిలో లేదా విరామాలతో కూడిన

**టి.ఎన్. అశోక్,** ఎకనమిక్ ఎడిటర్.
E-mail: ashoktnex@gmail.com

పన్ను చెల్లించే వ్యక్తులకు, వ్యవస్థలకు అనుకూలంగా ఉన్నట్లు పేరు వచ్చింది.

అయితే వారిద్దరూ రెండు భిన్నమైన పార్టీలకు చెందిన వారైనా బాకస్, కేంప్ ఒకే అభిప్రాయానికి వచ్చారు. అభివృద్ధి, పరిశోధన, ఆరోగ్య బీమా, గృహ నిర్మాణం, దానధర్మ కార్యక్రమాలు వంటి ప్రజారంజకమైన వేటికీ కూడా పన్ను విరామాన్ని ఇవ్వరాదని తీర్మానించారు. దీనికి ప్రత్యామ్నాయంగా అత్యధిక పన్నుల రూపంలో ఒక ధరను వారు నిర్ణయించారు. ఒక ఆర్థికవేత్త తన వ్యాసంలో పేర్కొన్న విధంగా రాజకీయ వాస్తవికంగా చూస్తే పన్ను విరామాల అవసరం కనిపిస్తుంది. ఎందుకంటే దేశ ఆదాయాన్ని వృద్ధి చేసే అత్యంత సునిశితమైన 'కార్బన్ ట్యాక్స్' వంటివాటికి అవకాశం లేదు.

అయినా కేంప్, బాకస్ ఇద్దరూ సంయుక్తంగా సమర్థవంతమైన పన్ను వ్యవస్థ నిర్మాణానికి అవసరమైన పునాదులేర్పరిచారు. అయితే వారిద్దరూ పన్ను సంస్కరణలు అధిక ఆదాయాన్ని వృద్ధి చేస్తాయన్న కీలక భావనతో విభేదించారు. దీనికి ఒక రిపబ్లికన్‌గా కేంప్ వ్యతిరేకిస్తే, బాకస్ ఒబామా నేతృత్వంలోని ఇతర సహచర డెమోక్రాట్లలాగా అనుకూలంగా వాదించారు.

కాబట్టి భారత్ కూడా పన్ను సంస్కరణల నుంచి ఎలాంటి మినహాయింపు పొందదు. తొంభై దశకం తొలినాళ్లలో అమల్లోకి వచ్చిన ఆర్థిక సంస్కరణల దరిమిలా పన్ను సంస్కరణలపై డిమాండ్ రోజురోజుకీ పెరుగుతూ వస్తోంది. విస్తృతమైన చర్చల తరువాత అప్పటి ప్రభుత్వం ఏ పన్ను విధానమైనా సహేతుకంగా, పారదర్శకంగా విచక్షణా యుతంగా ఉండడం ద్వారా ప్రత్యక్ష పన్ను పరిధిలోకి వచ్చే వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారుడు, పరోక్ష పన్ను పరిధిలోకి వచ్చే కార్పొరేట్, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉండడంతో పాటు పన్ను చెల్లింపు ద్వారా అందరూ సామాజిక, పౌర బాధ్యతలను నెరవేరుస్తూ ఏ ప్రభుత్వమైన అభివృద్ధి కార్యకలాపాలు కొనసాగించడానికి సహకరించాలని భావించింది.

దీంతో 2016 వరకు అన్ని ప్రభుత్వాలు కూడా పన్ను సంస్కరణలను క్రియాశీలకంగా అమలు చేస్తూ వచ్చాయి. అయితే విధానాలు మాత్రం విస్తృతపరిధిలో యథాతథంగానే ఉన్నాయి. పారదర్శకతతో కూడుకున్న సమానమైన, అందరికీ అందుబాటులో ఉండే సులువైన పన్ను విధానం వృద్ధి చెందాలి. అన్ని ప్రభుత్వాలు కూడా ప్రత్యక్షంగా పన్నులు చెల్లించే వ్యక్తులకు అధిక లాభం చేకూరేలా చర్యలు చేపట్టలి.

ఏటికేడు గణనీయ స్థాయిలో ప్రాథమికంగా పన్ను పరిధిని పెంచుకుంటూ పోవడంతో ప్రస్తుతం మూడు ట్యాక్స్ శ్లాబులుగా స్థిరపడింది. రూ.2.50 లక్షలు, రూ.5 లక్షలు, రూ.10 లక్షల వరకు ఆదాయంపై 10, 20, 30 శాతం పన్ను విధించే వ్యవస్థ ఏర్పడింది. రూ.2.50 లక్షల కన్న తక్కువ వార్షిక ఆదాయం ఉన్న వారు ఎలాంటి పన్నులు చెల్లించనక్కర్లేకపోవడంతో, రూ.2.50 లక్షల నుంచి రూ.5 లక్షల మధ్య ఆదాయం ఉన్న వారు 10 శాతం, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల మధ్య వార్షిక ఆదాయం ఉన్న వారు 20 శాతం, ఎవరైతే రూ.10 లక్షలకు పైగా సంవత్సరాదాయం ఉన్న వారు 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

ఇక కార్పొరేట్ వర్గాలకు కూడా పన్ను సంస్కరణల్లో వెసులుబాటు కల్పించారు. ఎక్సైజ్, కస్టమ్స్ సుంకాల చెల్లింపులను సులభతరం చేశారు. అందరికీ పన్ను చెల్లింపు వ్యవస్థ సరళంగా ఉండడంతో పాటు ఆదాయపు పన్ను పరిధిలోకి అత్యధికులను తీసుకొని రావడమే లక్ష్యంగా పన్ను సంస్కరణలను అమలు చేస్తున్నారు. జీడీపీ, పన్ను నిష్పత్తి పురోగామిగా ఉంటే పన్ను చెల్లింపుదారుల సంఖ్య మాత్రం అతి తక్కువగా ఉంది. కేవలం రెండు శాతం దేశ ప్రజలు మాత్రమే పన్నులు చెల్లిస్తున్నారు. అందులోనూ ఈ పన్ను చెల్లించే వారి జనాభా అధికంగా పట్టణ ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై ఉంది.

ఆదాయ పన్ను ఆదాయాన్ని పెంచు కోవడానికి పన్ను చెల్లింపు పరిధిలోకి మరింత మందిని తీసుకొని రావడానికి ప్రభుత్వం పదే పదే చేస్తున్న ప్రయత్నాలకు ఒకే ఒక పరిష్కారం కనిపిస్తోంది అదే సరుకులు మరియు సేవల పన్ను (జీఎస్‌టీ). నిజానికి అన్ని రకాల పన్నులను ఒకే రూపంలోకి తీసుకొస్తే తయారీదారు ఒకే దేశంలో అనేకానేక పన్నుల చెల్లింపుల నుంచి విముక్తి పొందడంతో సరుకుల రవాణ సరళతరం అవుతుంది.

జిఎస్‌టి అన్నది ఒక చారిత్రాత్మక చట్టంగా ఎందుకు భావించాలని చూస్తే రెండు చట్ట సభల్లో అది చట్టరూపం దాల్చడానికి పడ్డ కష్టాలు, మార్పులు, చేర్పులు, ఒక దశలో అసలు అవుతుందా అనే అపనమ్మకాల మధ్య శాసనకర్తల ఆమోదముద్ర లభించడం కూడా ఒక కారణంగానే భావించాలి.

జీఎస్‌టీ దృష్టిలో వినియోగదారుడు ఒక మహారాజు. రాజ్యాంగంలోని 122 సవరణ ద్వారా మొదట జీఎస్‌టీ బిల్లును 2015లో లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తరువాత రాజ్యసభలో మార్పులు, చేర్పుల తరువాత వాటి ఆమోదానికి మరోసారి జీఎస్‌టీ బిల్లు లోక్‌సభ ముందుకొచ్చింది. అంతిమంగా ఉభయ సభల అంగీకారంతో రాష్ట్రపతి ఆమోదముద్ర కూడా లభించింది. ప్రభుత్వం మొత్తం ఆరు అధికారిక సవరణలను ప్రతిపాదిస్తే అందులో ఒక శాతం అదనపు పన్ను రద్దు కాగా దాన్ని ఎగువ సభ ఆమోదించింది.

జీఎస్‌టీ అన్నది ఒక చట్టపరమైన చర్య కావడంతో మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థను పారదర్శకంగా మారుస్తూ "ఒకే దేశం ఒకే పన్ను" అనే నినాదానికి బీజం వేసింది. జీఎస్‌టీ కింద పన్ను రేటు అతి తక్కువగా

ఉంటుంది. దీంతో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా తన ప్రజలపై అర్థం కాని పన్నులు విధించబోదు. అంతిమ పన్నును జీఎస్టీ మండలి మాత్రమే నిర్ణయిస్తుంది. జీఎస్టీ చట్ట రూపంలో దేశవ్యాప్తంగా అమలు కావాలంటే దేశంలోని మొత్తం 29 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాల శాసన సభలు ఆమోదించాల్సి ఉంటుంది.

విపరీతమైన రాష్ట్రాల పన్నుల భారం నుంచి దేశాన్ని ఒకే ఆర్థిక వ్యవస్థగా జీఎస్టీ మార్చబోతోంది. అంతర్జాతీయ మార్కెట్లకు 1991లో భారత్ తలుపులు బార్లా తెరిచిన దరిమిలా జీఎస్టీ బిల్లు మరో అతి పెద్ద ఆర్థిక సంస్కరణగా న్యూయార్క్ టైమ్స్ అభివర్ణించింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో క్రియాశీలక పురోగామి పథంలో ఉన్న భారత్‌లో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పన్ను విధానం దేశవ్యాప్త వాణిజ్యానికి అడ్డంకిగా మారింది.

నూయార్క్ టైమ్స్‌లో పేర్కొన దాని ప్రకారం దేశ వాణిజ్య వ్యవస్థ మరింత సులభతరం, వేగవంతం కావడానికి, ఒక ఏకీకృత ఆర్థిక వ్యవస్థ ఆవిర్భావానికి జీఎస్టీ దోహదపడుతుంది. "ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశం అయినప్పటికీ జీఎస్టీ అమల్లోకి రావడంతో వాణిజ్యం సులభతరం చేయడంతో పాటు భారత్ 21వ శతాబ్దంలోకి అడుగు పెట్టినట్లు బాహ్య ప్రపంచానికి చాటి చెప్పింది" అని కార్నియేజ్ ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ దక్షిణాసియా కార్యక్రమంలో సీనియర్ సహచరుడుగా ఉన్న మిలాన్ వైష్ణవ్ అభిప్రాయపడ్డారు.

జీఎస్టీ ఇప్పటికే ఉనికిలో ఉన్న 15 రాష్ట్రాల పన్నులను తనలో కలిపేసుకొని భారత్ ఆర్థిక వృద్ధి రేటు 0.5 నుంచి 2 శాతానికి పెరగడానికి దోహదం చేయనుంది. జీఎస్టీ ప్రస్తుత ప్రభుత్వాల ఆలోచనా ధోరణికి అనుకూలంగా ఉంటూ, జాతీయ ప్రయోజనా కోసం కేంద్రం, రాష్ట్రాలు ఉమ్మడిగా తమ వంతు కృషి చేయడానికి దోహదపడనుంది.

అంతే కాకుండా పన్ను ఆదాయ వాటాను కేంద్ర ప్రభుత్వం సరవణ చేయడం ద్వారా రాష్ట్రాలకు అధిక వాటా దక్కనుంది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పథంలో చెట్టపట్టాలు వేసుకొని ప్రయాణించడం సాధ్యం కానుంది.

రాష్ట్రాలకు మరిన్ని అధికారాలతో పాటు పన్ను ఆదాయంలో అధిక వాటా కట్టబెట్టడానికి 1991లో కేంద్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ప్రయత్నాలతోనే జీఎస్టీకి బీజం పడిందని చెప్పాలి. తరువాతి ప్రభుత్వాలు పన్ను విధానాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, కాలం చెల్లిన పన్ను విధానాలు అభివృద్ధికి అడ్డంకిగా మారతాయని భావించాయి.

అయితే జీఎస్టీ ప్రయోజనాలు చిన్నగా అయినా 2019 నాటికి కాని అనుభవంలోకి రావని ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద సుబ్రమణియన్ స్పష్టం చేశారు. భారత్‌లో ఏకీకృత పన్ను విధానమైన జీఎస్టీ స్నేహపూర్వకంగా, అమలు చేసే అధికార యంత్రాంగానికి అత్యంత అనుకూలంగా ఉంటుందని సుబ్రమణియన్ పేర్కొన్నారు.

సుదీర్ఘకాలంలో జీఎస్టీ కేపిటల్ గూడ్స్ వ్యయాన్ని తగ్గించడం ద్వారా విదేశీ పెట్టుబడులను కూడా ఆకర్షిస్తుందని, దీంతో తయారీ రంగం వృద్ధి చెందడంతో పాటు ఎగుమతులు పెరిగి పన్ను ఆదాయం పెరిగి తద్వారా మరిన్ని ఉపాధి అవకాశాల సృష్టి జరుగుతుందని భావిస్తున్నారు.

భారత్‌లో అన్ని ఆర్థిక సంస్కరణలకు జీఎస్టీ మాతృకగా అభివర్ణిస్తున్నారు. దేశంలోని వాణిజ్య, కార్పొరేట్ రంగాల అధిపతులు జీఎస్టీతో వారి రోజువారీ జీవితాల్లోనే పెను మార్పులు సంభవించనున్నాయని అంటున్నారు. పన్ను ఉగ్రవాదానికి జీఎస్టీ ముగింపు పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రాల్లో ఉన్న అసంఖ్యాక పన్నులతో పన్ను వసూలు చేసే అధికారుల వేధింపులతో విసిగి వేసారిపోయినట్లు చెబుతున్నారు. "రోజులో ఎక్కువ భాగం పన్ను చెల్లింపు విధానాలపై ఫిర్యాదులు, వివరణలతో, పన్ను చెల్లింపు, వసూలుతో, దరఖాస్తులు సమర్పించడం, పెట్టుబడులు నిలిచిపోవడం తదితర సమస్యలతో గడిచిపోతోంద"ని దేశీయ పారిశ్రామిక ప్రతినిధి ఒకరు వాపోయారు.

ఇక కేంద్ర, రాష్ట్రాల మధ్య జీఎస్టీకి సంబంధించిన పరిష్కారం కావాల్సిన ఒకే ఒక అంశం పన్ను రేటు. వారి ఆదాయానికి తగ్గ రీతిలో పన్ను ఆదాయంలో అధిక వాటాను రాష్ట్రాలు కోరుతుంటే, ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి రాష్ట్రాల వాటాను కేంద్ర ప్రభుత్వం కుదించే ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం దేశ ఆర్థిక వృద్ధి రేటు 7.6 శాతంతో దూసుకొని పోతుంటే చాలా దశాబ్దాల తరువాత అతి తక్కువ ద్రవ్యోల్బణం నమోదవుతోంది. అయితే ఉపాధి అవకాశాలు అనుకున్నంతగా లేకపోవడం, తయారీ రంగంలో నెలకొన్న స్తబ్ధత కారణంగా కార్పొరేట్ రంగం నిధుల లేమితో కొట్టుమిట్టాడుతుంటే, అధిక అభివృద్ధి అంతా సేవ, ఐటీ, ఐటీ ఆధారిత రంగంపైనే ఆధారపడగా దేశంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలు 370 అమెరికన్ బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

జీఎస్టీతోనే పన్ను సంస్కరణలు ఆగిపోవు. పన్ను సంస్కరణలను మరింత ముందుకు తీసుకొని పోవడానికి ప్రత్యక్ష పన్నుల విధానం (డీఎస్టీ)ని తీసుకొని రావడం ద్వారా ప్రత్యక్ష పన్నులను మరింత సరళీకృతం చేసి, మరింత మందికి ప్రయోజనం కలిగేలా చేయాల్సి ఉంటుంది. 2016-17 బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొన్న విధంగా ప్రత్యక్ష పన్నుల విధానాన్ని వెనక్కి తీసుకుంది. అయితే

పార్లమెంటు ఆర్థిక స్థాయి సంఘం మాత్రం ప్రత్యక్ష పన్నుల విధానాన్ని అమల్లో తీసుకొచ్చినప్పుడు మాత్రమే పన్నుల సంస్కరణలు మరింత వేగవంతం అవుతాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖకు నివేదించింది.

ప్రత్యక్ష పన్నుల విధానం అంటే ఏంటి? అందులో ఏముంటుంది? భారత ఆదాయపన్ను చట్టం 1961ని అందులోని అన్ని చట్టాలను ప్రత్యక్ష పన్నుల విధానం ద్వారా ఆదాయ పన్ను, డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్, ఫ్రింజ్ బెనిఫిట్ ట్యాక్స్, సంపద పన్ను వంటి వాటిని ఇక ఒకే ఛత్రం కిందకు తీసుకొని వస్తే ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు పన్ను చెల్లింపుదారుల్లో బాధ్యత పెరిగి స్వచ్ఛందంగా ముందుకు రావడంతో పన్ను-జీడీపీ నిష్పత్తి పెరుగుతుందని భావించారు.

ఇందులో మరో అదనపు ప్రయోజనం ఏంటంటే పన్ను చెల్లింపు వివాదాలు, న్యాయపరమైన చిక్కులు తగ్గుముఖం పడతాయి. అంతర్జాతీయ ప్రమాణాల మేరకు అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో నియమ నిబంధనలు రూపొందించినందున పన్ను వసూలు వ్యవస్థలో స్థిరత్వం ఏర్పడుతుంది. దీంతో ఏకీకృత పన్ను చెల్లింపు వ్యవస్థ ఏర్పాటుకు మార్గం సుగమమం అవుతుంది.

### ప్రత్యక్ష పన్నుల విధానంలోని ముఖ్యాంశాలు:

ప్రతిపాదిత చట్టంలో మొత్తం 319 విభాగాలు, 22 షెడ్యూళ్లు ఉంటాయి. ప్రస్తుత ఆదాయ పన్ను చట్టంలో 298 విభాగాలు, 14 షెడ్యూళ్లు ఉన్నాయి. ఒకసారి ప్రత్యక్ష పన్నుల విధానం చట్టరూపం దాలిస్తే పాత ఆదాయ పన్ను చట్టం నిరుపయోగంగా మారుతుంది. అయితే ఆ చట్టంలోని అనేక అంశాలు ప్రత్యక్ష పన్ను చట్టంలో అంతర్భాగంగా మారుతాయి. మ్యుచువల్ ఫండ్, యూలిప్, 80 సి తగ్గింపులు యథాతథంగా ఉంటాయి. ఈక్విటీ ఓరియెంటేడ్ మ్యూచువల్ ఫండ్స్ లేక యూలిప్‌పై 5 శాతం పన్ను అలానే కొనసాగుతుంది. ఇక ఫ్రింజ్ బెనిఫిట్ పన్నును యజామానికి కాక ఉద్యోగిపై విధిస్తారు. రాజకీయ విరాళాల కోసం చెల్లించే మొత్తం స్థూల ఆదాయంలో 5 శాతానికి పన్ను మినహాయింపు కొనసాగుతుంది.

### ప్రత్యక్ష పన్నులకు ఏకీకృత రూపాన్ని డీటీఎస్ కోరుతుంది:

అన్ని ప్రత్యక్ష పన్నులను కూడా ఒకే ఛత్రం కిందకు తీసుకొని వస్తూ, అన్ని సంక్లిష్ట విధానాలను ఏకీకృతం చేస్తూ అంతిమంగా ఒకే ఒక ఏకీకృత పన్ను చెల్లింపు వ్యవస్థ ఏర్పాటవుతుంది. డీటీఎస్‌లోని సరళ భాష కారణంగా పన్ను చెల్లింపుదారులు తేలిగా పన్ను చట్టాలను అర్థం చేసుకొని స్వచ్ఛందంగా చెల్లింపులకు ముందుకు వస్తారని భావిస్తున్నారు. ఎక్కడైతే సంక్లిష్టత ఉంటుందో అక్కడంతా సరళీకరించడానికి ప్రయత్ని స్తున్నారు. సందిగ్ధత తొలగించడం ద్వారా అసంబద్ధ నిర్వచనాలకు స్వస్తి పలకబో తున్నారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి అనుగుణంగా ప్రతిసారీ రాజ్యాంగ సవరణల ద్వారా పన్ను చట్టాల్లో మార్పులు తీసుకొని రానక్కర్లేకుండా ప్రత్యేక చట్టబద్ధ వ్యవస్థను అభివృద్ధి చేశారు.

ఇకపోతే అత్యధిక పన్ను చెల్లింపు దారులు పరిమిత ఆదాయాలున్నవారు కావడంతో పన్ను చట్టంలో దానికి తగిన దరఖాస్తులను రూపొందించారు. ఆ దరఖాస్తులోనే తార్కికంగా పన్ను చట్టాలను కూడా పొందుపరిచారు. ఏటా ఆర్థిక బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మొదటి నుంచి నాలుగవ షెడ్యూల్స్‌లో సమర్పించాల్సిన ప్రతిపాదనలకు సంబంధించిన అన్ని పన్ను రేట్లలో డీటీసీ స్థిరత్వాన్ని కోరుతుంది. రేట్లలో మార్పులు ఏవైనా ఉంటే, వాటిని సవరణ బిల్లు ద్వారా పార్లమెంటు ముందుకు పన్ను చట్టంలోని షెడ్యూల్ సవరణలు ప్రవేశపెట్టి ఆమోదం పొందాల్సి ఉంటుంది.

డీటీసీ రూపకల్పనలో ఎంతో కసరత్తు జరిగి ఉన్నందున అందులో మార్పులు చేర్పులు చేసినప్పటికీ, లేదంటే డీటీసీకి మరోపేరు పెట్టినప్పటికీ అందులోని పన్ను చెల్లింపు దారుకు ప్రయోజనం చేకూర్చే అంశాలు మాత్రం కొనసాగుతాయి.

దేశంలోని కార్పొరేట్ రంగం మరిన్ని పన్ను సంస్కరణలను కోరుతోంది. పరిమిత ప్రత్యామ్నాయ పన్నును రద్దు చేయాలని, రెట్రాస్పెక్టివ్ పన్ను భూస్థాపితం చేయాలని (పన్ను ఎరియర్లకు సంబంధించి వోడాఫోన్, ఐటీ శాఖకి మధ్య ఏర్పడ్డ సంక్షోభం), ట్యాక్స్ హాలిడేస్‌ను రద్దు చేయడంతో సెజ్‌ల్లో పెట్టుబడులు తగ్గుతున్నాయని, షేర్లను బైబ్యాక్ చేసినప్పుడు కేపిటల్ గెయిన్స్‌ని పునరుద్ధ రించాలని వాదిస్తోంది.

దేశ ఆర్థిక రథచక్రాలు శరవేగంగా పరుగులిడడానికి తయారీదారులు, మదుపరులలో విశ్వాసం ప్రోదిచేయడంలో పన్ను సంస్కరణలను అమలు చేస్తున్న జిఎస్‌టిని అతి పెద్ద ముందడుగుగా భావించాలి. 2016-17 బడ్జెట్‌లో మరిన్ని పన్ను సంస్కరణలను ప్రవేశపెట్టడం ద్వారా జీడీపీ అభివృద్ధికి దోహదమవుతుంది. డీటీసీపై ప్రభుత్వం మరింత సమయం తీసుకున్నా లేకపోతే దేశీయ కార్పొరేట్ రంగం కోర్కెల జాబితాను పరిశీలనలోకి తీసుకున్నా అంతిమ లక్ష్యమంతా పన్ను చట్టాలు సరళంగా ఉంటూ సామాన్యులతో పాటు వాణిజ్యవేత్తలకు కూడా తేలికగా ఉండడంతో పాటు బహుళ ప్రజానీకాన్ని పన్ను పరిధిలోకి తీసుకొని రావడమే. ప్రతి భారతీయుడు కూడా పన్ను చెల్లింపులను ఒక సామాజిక బాధ్యతగా భావించి సరైన రీతిలో, సరైన సమయంలో పన్ను చెల్లించి దేశాభివృద్ధికి దోహదం చేసేలా జీఎస్‌టీ ఒక ప్రేరణగా నిలుస్తుంది. ■

# వస్తుసేవల పన్ను.. దేశ ఆర్థిక వ్యవస్థకు దన్ను!



**దేశంలో అల్లిబిల్లిగా అల్లుకుపోయిన అనేకానేక పరోక్ష పన్నులు, సుంకాలు, అదనపు సుంకాలు, శిస్తులన్నిటినీ తనలో కలిపేసుకుని ఆవిర్భవించిన ఏకైక పన్ను స్వరూపమే జీఎస్టీ. దీనితో గందరగోళపు పన్నుల వ్యవస్థ నుంచి విముక్తి లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. ఇది పన్ను విధింపును, పన్ను లెక్కించడాన్ని, పన్ను చెల్లింపును, పన్నుకు కట్టుబాటును ప్రభావితం చేస్తుంది. అలాగే వినియోగానికి, నివేదనకు మద్దతునిస్తూ ప్రస్తుత పరోక్ష పన్నుల వ్యవస్థను పూర్తిగా మరమ్మతు చేస్తుంది.**

ముందుగా... వస్తుసేవల పన్ను (GST) విషయంలో భారత ప్రభుత్వ అద్భుత కృషిని అభినందించక తప్పదు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందడం, దాంతోపాటు వస్తుసేవల పన్ను నమూనా చట్టాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ చొరవనుబట్టి వీలైనంత త్వరగా జీఎస్టీని అమలు చేయాలన్న ప్రభుత్వ దృఢ నిశ్చయం వెల్లడవుతోంది. విధానపరమైన ఊపునిచ్చే ప్రభుత్వ చర్యలలో దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చేందుకు సంకల్పించిన మేక్ ఇన్ ఇండియా పథకం ఒకటి. ఉత్సాహంతో ఉరకలు వేసే దేశ యువతరానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ఇది సృష్టించగలదు. భారత్‌ను తయారీ కేంద్రంగా రూపుదిద్దాలంటే విదేశీ పెట్టుబడిదారులు/కంపెనీలకు ఇక్కడ వ్యాపార సౌలభ్య వాతావరణం ఉండటం తప్పనిసరి. వ్యాపారం... ప్రత్యేకించి తయారీ రంగం కార్యకలాపాలు సజావుగా సాగడానికిగల అవరోధాలలో అనిశ్చితి, అనూహ్య పరోక్ష పన్నుల విధానమే ప్రధానమైనవి.

ప్రస్తుత బహుళ దశ పన్నుల వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న వేర్వేరు పన్నులన్నీ ఒక్కటై తడిసి మోపెడవుతున్న పరిస్థితికి దారితీస్తోంది. వివిధ దశల్లో భిన్న పన్నుల శాతాలు అమలులో ఉన్నాయి. కేంద్ర స్థాయిలో ఆదాయపు పన్ను, సేవా పన్ను, కేంద్ర అమ్మకం పన్ను, ఎక్సైజ్ సుంకం, సురక్షిత లావాదేవీల పన్నువంటివి అమలవుతున్నాయి. ఇక రాష్ట్రాల స్థాయిలో విలువ ఆధారిత (VAT) లేదా అమ్మకం పన్ను, అక్ట్రాయ్, రాష్ట్ర ఎక్సైజ్ సుంకం, ఆస్తిపన్ను, ప్రవేశపన్ను, వ్యవసాయ పన్ను వంటివి విధిస్తున్నాయి. ఈ పన్నులన్నీ కలిసి పన్నుల భారం అధికం కావడానికి దారితీసి దేశీయ, అంతర్జాతీయ విపణులలో భారతీయ ఉత్పత్తుల ధరలు, అమ్మకాలపై దుష్ప్రభావం చూపుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికే వస్తుసేవల పన్నును ప్రవేశపెట్టేందుకు రాజ్యాంగ సవరణ బిల్లును రూపొందించారు. దీనికి పార్లమెంటు ఉభయసభలు (రాజ్యసభ 2016 ఆగస్టు 3న, లోక్‌సభలో ఆగస్టు 8న) ఆమోదం తెలిపిన తర్వాత భారత రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. తర్వాత 50 శాతానికిపైగా రాష్ట్రాల శాసనసభలు కూడా అంగీకారం తెలుపుతూ తీర్మానించాయి. ఈ నేపథ్యంలో 2017 ఏప్రిల్ నుంచీ జీఎస్టీ అమలు చేయాలన్న సంకల్పానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. తద్వారా వస్తువులు, సేవలపై కేంద్ర, రాష్ట్రాలు విధిస్తున్న పరోక్ష

**డాక్టర్ రంజిత్ మెహతా,** డైరెక్టర్, పంజాబ్ – హర్యానా – ఢిల్లీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ.
E-mail: ranjeetmehta@gmail.com

పన్నుల స్థానంలో ఏకరూప వస్తుసేవల పన్నును ప్రవేశపెట్టనుంది. ఇక భారత ఆర్థిక వ్యవస్థకు మెరుగులు దిద్దడంలో వస్తుసేవల పన్ను నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నది. ఈ చారిత్రక అవకాశాన్ని సమష్టిగా అందిపుచ్చుకునే పరిస్థితులూ పరిపక్వ మయ్యాయి.

ఆసియా ఖండంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అలరారుతున్న భారతదేశంలో స్వాతంత్ర్యం తర్వాత వస్తుసేవల పన్నును ప్రవేశపెట్టడమే అత్యంత గణనీయమైన పన్ను సంస్కరణ. దేశంలో అల్లిబిల్లిగా అల్లుకుపోయిన అనేకానేక పరోక్ష పన్నులు, సుంకాలు, అదనపు సుంకాలు, శిస్తులన్నిటినీ తనలో కలిపేసుకుని ఆవిర్భవించిన ఏకైక పన్ను స్వరూపమే జీఎస్టీ. దీనితో గందరగోళపు పన్నుల వ్యవస్థ నుంచి విముక్తి లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

రాష్ట్రాల సరిహద్దులు చెరిగి వస్తుసేవల కదలిక నిరంతరాయమై పన్ను ఎగవేతకు అడ్డుకట్ట పడుతుందని, చట్టానికి కట్టుబాటు మెరుగుపడుతుందని, వసూళ్లు పెరుగుతాయని, వృద్ధి ఊపందుకుంటుందని కూడా భావిస్తున్నారు. అలాగే జీఎస్టీతో పెట్టుబడులకు ఉత్తేజం లభించి, వ్యాపార సౌలభ్యం పెరుగుతుందన్న భావన ద్యోతకమవుతోంది. అంతేగాక కనీస మినహాయింపుతో దాదాపు అన్ని రకాల వస్తుసేవలపై పన్ను పడుతుందిగనుక పన్ను పునాది సమగ్రం కాగలదన్న అభిప్రాయం వెల్లడవుతోంది.

దేశంలోఉమ్మడి విపణి సృష్టితోపాటు వస్తుసేవలపై పన్ను భారం తడిసిమోపెడు కాకుండా జీఎస్టీ చేయగలుగుతుంది. తద్వారా దేశ ఆర్థికవ్యవస్థ భాగ్యవిధాత కాగల పన్ను సంస్కరణగా దీన్ని పరిగణించవచ్చు. ఇది పన్ను విధింపును, పన్ను లెక్కించడాన్ని, పన్ను చెల్లింపును, పన్నుకు కట్టుబాటును ప్రభావితం చేస్తుంది. అలాగే వినియోగానికి, నివేదనకు మద్దతునిస్తూ ప్రస్తుత పరోక్ష పన్నుల వ్యవస్థను పూర్తిగా మరమ్మతు చేస్తుంది. దేశంలో వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన ప్రతి అంశంపైనా చాలా ప్రభావం పడుతుంది. వస్తుసేవల ధరల నిర్ణయం, సరఫరా శృంఖలం గరిష్ఠ విస్తరణ, ఐటీ, అకౌంటింగ్-టాక్సు కట్టుబాటు వ్యవస్థలు ఇందుకు కొన్ని ఉదాహరణలు. జీఎస్టీని స్వతంత్ర భారతంలో అసమాన ప్రాముఖ్యంగల పన్ను సంస్కరణగా అభివర్ణిస్తుండటానికి కారణం ఇదే. ప్రస్తుతం రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య పన్ను శాతం మారిపోతూ ఉంటుంది. జీఎస్టీ ఇందులో ఏకరూపత తెస్తుంది. కొనుగోళ్లపై చెల్లించిన పన్ను మినహాయింపు (ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్) ద్వారా పన్నులు తడిసిమోపెడు కావడాన్ని తగ్గిస్తుంది. ఆ విధంగా కనీస మినహాయింపులతో సమగ్ర పన్నుల పునాది ఏర్పడుతుంది. ఇది పరిశ్రమలకు సహాయకారిగా మారి, ఉమ్మడి ప్రక్రియలవల్ల అవి లబ్ధి పొందడంతోపాటు చెల్లించిన పన్నుకు జమ కోరే వెసులుబాటు లభిస్తుంది. దీనితో కొనుగోలుదారులపై భారం తగ్గుతుందని అంచనా. అంతేగాక జీఎస్టీతో భారత దేశీయ స్థూలోత్పత్తి (GDP) 2 శాతం పెరుగుతుందని ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొంటోంది.

### జీఎస్టీతో ప్రధాన ప్రయోజనాలు

- భారత ఆర్థిక వ్యవస్థను జీఎస్టీ నిర్ణయాత్మకంగా మెరుగైన ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ప్రధానమంత్రి ఒక ఇంటర్వ్యూలో చెప్పిన మేరకు... పేదరిక నిర్మూలనకు, దేశాభివృద్ధికి నిధులు మరింతగా అందుబాటులోకి వస్తాయి. పన్నుల పునాది మరింత సరళమై, కేంద్ర-రాష్ట్రాల మొత్తం వనరులలో పెరుగుదల నమోదవడంద్వారా ఇదంతా పరోక్షంగా సంభవిస్తుంది. అయితే, పేద రాష్ట్రాల వనరులు పెరుగుతాయి కాబట్టి ఇది ప్రత్యక్షంగానూ సంభవిస్తుందనవచ్చు. ఉదాహరణకు అతిపెద్ద వినియోగ రాష్ట్రాలుగా పేరున్న ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్‌లలోనూ వనరులు గణనీయంగా వృద్ధి చెందుతాయి.
- దేశంలో మరింత స్వచ్ఛమైన విలువ ఆధారిత పన్ను (VAT)ను సృష్టిస్తుంది గనుక భారత జీఎస్టీ అతిపెద్ద ముందడుగు కాగలదు. పూర్తిగా స్వతంత్రమూ, కేంద్రీకృతమూ అయిన పన్నుల వ్యవస్థలోని లోపాలను ఇది కనిష్ఠ స్థాయికి తగ్గించడమే ఇందుకు కారణం. ఉమ్మడి పునాది, ఉమ్మడి పన్ను శాతం (వస్తుసేవలపై), ఒకే తరహా పన్నులు (రాష్ట్రాల మధ్య, కేంద్ర-రాష్ట్రాల మధ్య) పాలన సౌలభ్యాన్ని పెంచుతాయి. అలాగే పన్ను నిబద్ధతతోపాటు అంతర్రాష్ట్ర అమ్మకాలపై వసూళ్ల నిర్వహణ సులభతరం అవుతుంది. అదే సమయంలో ప్రత్యేక వస్తువులపై (కేంద్రానికి పెట్రోలు, పొగాకు; రాష్ట్రాలకు పెట్రోలు, ఆల్కహాల్‌పై) అనుమతించదగ్గ అదనపు ఎక్సైజ్ పన్నుల రూపేణా కొన్ని మినహాయింపులతో రాష్ట్రాలకు వాంఛిత ద్రవ్య స్వయంప్రతిపత్తి లభిస్తుంది. నిజానికి వీటిని జీఎస్టీ పరిధిలోకి తెచ్చినా ఆ వస్తువులపై అదనంగా పన్ను విధించుకునే స్వయంప్రతిపత్తి రాష్ట్రాలకుంటుంది.
- దేశాన్ని ఏక పన్ను వేదికపైకి తేవడంద్వారా 'మేక్ ఇన్ ఇండియా'కు జీఎస్టీ బాటలు పరుస్తుంది. ప్రస్తుత పన్నుల స్వరూపం రాష్ట్రాలవారీగా భారత విపణిని శకలాలు చేస్తోంది. ఈ వ్యవస్థలోని మూడు లక్షణాలు ఈ విరూపానికి కారణ మవుతున్నాయి:- ఒకటి... అంతర్రాష్ట్ర వస్తు అమ్మకాలపై కేంద్ర అమ్మకం పన్ను (CST); రెండు... రాష్ట్రాల మధ్య లెక్కలేనన్ని పన్నులు; మూడు... దేశీయ ఉత్పత్తికన్నా దిగుమతులకు అనుకూలమైన విస్తృత స్వభావ సమతూకపు పన్ను మినహాయింపులు. ఇలాంటి

విరూపాలన్నిటినీ జీఎస్టీ ఒక్కదెబ్బతో సరిచేస్తుంది. సీఎస్టీ పూర్తిగా రద్దవుతుంది; అనేక ఇతర పన్నులు జీఎస్టీలో విలీన మవుతాయి; అన్ని దిగుమతులపైనా జీఎస్టీని అమలు చేయడంవల్ల దేశీయ తయారీ రంగానికి ప్రతికూలం, దిగుమతులకు అనుకూలమైన రక్షణ అదృశ్యం అవుతుంది.

- మరో గణనీయ ప్రయోజనం ఏమిటంటే పన్ను పాలనను జీఎస్టీ రెండు విధాలుగా మెరుగుపరుస్తుంది. ఇందులో మొదటిది... స్వాభావికంగా విలువ ఆధారిత పన్నులాంటి స్వీయ ప్రోత్సాహకానికి సంబంధించినది. కొనుగోలు పన్ను మినహాయింపు (ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్) కోరడం కోసం విలువ ఆధారిత పన్ను శృంఖలంలో తన వెనుకనున్న డీలరు నుంచి ప్రోత్సాహక విజ్ఞాపన పత్రాన్ని ప్రతి డీలరు కోరవచ్చు. రెండోది... జీఎస్టీలోని కేంద్ర, రాష్ట్రాల ద్వంద్వ పర్యవేక్షణకు సంబంధించినది. కానీ, ఇది రెండు పన్ను విభాగాల నుంచి రెండురకాల వేధింపులకు దారితీస్తుందే మోనని పరిశీలకులు, పన్ను చెల్లింపుదారులు కొంత ఆందోళన వెలిబుచ్చారు. అయితే, ఈ విధానాన్ని కేంద్ర, రాష్ట్రాల అధికారుల మధ్య పన్నువసూళ్లలో పోటీతత్వం, సహకారం సృష్టించేదిగానూ చూడాలి. దీనివల్ల ఒక దశ అధికార పరిధిలో ఏదైనా పన్ను ఎగవేత వరిగణనలోకి రాకపోయినా, పసిగట్టడంలో విఫలమైనా రెండో అధికార పరిధిలో తప్పించుకునే అవకాశం ఉండదు.
- సామాన్యుడిపై బహుళ పన్నులు, వాటివల్ల పడే పెనుభారం సమస్యను జీఎస్టీ పరిష్కరిస్తుంది. ఈ ప్రతిపాదనలోగల ద్వంద్వ జీఎస్టీకి సమాఖ్య నిర్మాణం ఉంటుంది. జీఎస్టీలో ప్రాథమికంగా మూడు రకాల పన్నులుంటాయి. ఇవి కేంద్ర (CGST), రాష్ట్ర (SGST), అంతర్రాష్ట్ర లావాదేవీల నిర్వహణకు అనువైన సమగ్ర జీఎస్టీ (IGST) రూపంలో ఉంటాయి. ప్రస్తుత జీఎస్టీ పన్ను సంస్కరణ కింద అన్నిరకాలైన వస్తు సరఫరాసహా అమ్మకం, బదిలీ, మార్పిడి, అద్దెకివ్వడం వంటి సేవలన్నీ కేంద్ర జీఎస్టీ, రాష్ట్ర జీఎస్టీ పరిధిలోకి వస్తాయి.
- కేంద్ర, రాష్ట్రాల్లో అనేక రకాల పన్నులన్నీ సమ్మిళితమై ఒకే పన్నుగా రూపాంతరం చెంది రెండుసార్లు పన్ను విధింపు సమస్య తప్పడానికి, ఉమ్మడి జాతీయ విపణి ఏర్పడటానికి దోహదపడుతుంది. వినియోగదారుల దృష్టికోణంలో చూస్తే వస్తువులపై ఇప్పుడు 25 నుంచి 30 శాతంగా ఉన్న పన్నుల భారం తగ్గటం వారికి కలిగే ప్రయోజనం.
- ధరల తగ్గుదల: తయారీదారులు లేదా వ్యాపారులు తయారీ వ్యయాన్ని ధరలో కలపాల్సిన అవసరం ఉండదు. ఇది ధరల తగ్గుదలకు దారితీస్తుంది.
- పన్ను ప్రక్రియ, విధాన వ్యయం తగ్గుదల: పన్ను ప్రక్రియ, విధాన నిర్వహణ బరువు తగ్గుతుంది. సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ, ఐజీఎస్టీ రికార్డులను వేర్వేరుగా నిర్వహించ నక్కర్లేదు.
- జీఎస్టీని విజయవంతంగా అమలు చేయడంవల్ల భారత దేశంలో 'వ్యాపార సౌలభ్య' సామర్థ్యంపై విదేశీ పెట్టుబడిదారులకు బలమైన సంకేతాలు వెళతాయి.
- జీఎస్టీతో ఉత్పత్తిదారులపై పన్ను భారం తగ్గినందువల్ల ఉత్పాదన పెరిగి వృద్ధికి తోడ్పడుతుంది. ఉత్పత్తిదారులు తమ గరిష్ఠ ఉత్పాదక సామర్థ్యాన్ని వినియోగించుకోవడాన్ని ప్రస్తుత ద్వంద్వ పన్ను విధానం నిరోధిస్తూ వృద్ధిని కుంగదీస్తోంది. ఉత్పత్తిదారుకు కొనుగోలు పన్ను జమ (ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్) ద్వారా జీఎస్టీ ఈ సమస్యకు పరిష్కారం చూపుతుంది.
- చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలవల్ల రవాణాలో ఉన్న నశ్వర వస్తువులు పెద్దసంఖ్యలో పాడైపోతున్నాయి. ఆ నష్టం అక్కడితో ఆగక హెచ్చుస్థాయిలో నిల్వ, గిడ్డంగుల నిర్వహణ రూపంలో అదనపు వ్యయానికి కారణమవుతోంది. ఏకరూప పన్ను విధానంతో ఈ అవరోధం తొలగిపోతుంది.
- ఉత్పత్తిదారులపై ఏకరూప పన్నువల్ల వినియోగదారులకు చేరేసరికి అంతిమంగా అమ్మకపు ధర దిగివచ్చి సామాన్యులపై భారం తగ్గుతుంది. అంతేగాక ఏ ప్రాతిపదికన ఎంత పన్ను వసూలు చేస్తున్నదీ వినియోగదారులకు స్పష్టంగా తెలుస్తుంది కాబట్టి వ్యవస్థ మరింత పారదర్శకమవుతుంది.
- వస్తుసేవల శృంఖలంలో ఉత్పత్తిదారులు ముడిపదార్థాలపై చెల్లించిన (కొనుగోలు) పన్నును జీఎస్టీ అమలువల్ల అంతిమంగా చెల్లించే పన్ను నుంచి మినహాయించే వెసులుబాటు లభిస్తుంది. దీంతో ఉత్పత్తిదారులు వేర్వేరు నమోదిత డీలర్ల నుంచి ముడిపదార్థాలు కొనుగోలు చేసే వీలుంటుంది. తద్వారా మరింతమంది అమ్మకం, సరఫరాదారులు పన్ను పరిధిలోకి వస్తారు. ఎగుమతులపై కస్టమ్స్ సుంకాలను కూడా జీఎస్టీ తొలగిస్తుంది. దీంతో లావాదేవీల వ్యయం తగ్గి విదేశీ విపణులలో మన పోటీతత్వం పెరగడానికి తోడ్పడుతుంది.

### ఆర్థిక వ్యవస్థలోని కీలక రంగాలపై జీఎస్టీ ప్రభావం

### స్థిరాస్తి రంగం

స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) రంగానికి ముందు వెనుకల సంధానత కారణంగా

ఆర్థికంగా బలమైన ద్విగుణీకృత ప్రభావాలు ఉంటాయి. దేశంలో వ్యవసాయం తర్వాత రెండో అతిపెద్ద ఉపాధి సృష్టి సామర్థ్యంగలది నిర్మాణ రంగమే. దేశీయ స్థూలోత్పత్తి (GDP)లోనూ గణనీయ భాగం దీనిదే. ఆర్థిక అధ్యయనం 2015-16 ప్రకారం 2013-14 ఆర్థిక సంవత్సరపు GDPలో స్థిరాస్తి రంగం వాటా 7.4 శాతం. ప్రస్తుత పన్ను వ్యవస్థలోని నిబంధనలలో అస్పష్టత, బహుళ స్థాయి పన్నుల విధింపు వంటివాటితో స్థిరాస్తి రంగంలో వివాదాలు విపరీతంగా ఉన్నాయి. ఈ పన్ను చట్టాల ఫలితంగా నిర్మాణం నుంచి అంతిమంగా కొనుగోలుదారుకు ఆస్తి విక్రయించేదాకా వేర్వేరు రకాల పన్నులు ఇమిడి ఉంటున్నాయి:-

- సేవా పన్ను
- విలువ ఆధారిత పన్ను (VAT)
- స్టాంపు రుసుము
- భవన నిర్మాణంపై శిస్తు వగైరా...
- ఇవే కాకుండా కొనుగోళ్లపై (ఎక్సైజ్ సుంకం, కేంద్ర అమ్మకపు పన్ను-CST) వంటి అనేకరకాల పన్నుల భారం ఇమిడి ఉంటోంది.

అందువల్ల నిర్మాణంలో ఉన్న ఆస్తి అమ్మకానికి ప్రస్తుత విధానం కింద బహుళ పన్నులు/సుంకాలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ పన్నుల దొంతర చివరకు కొనుగోలుదారులపై అధిక పన్ను భారానికి దారితీస్తోంది. దేశంలో ఈ పరోక్ష పన్నుల వ్యవస్థను సరళీకరించి, సమరస స్థితికి తేవడమే ప్రతిపాదిత జీఎస్టీ పన్ను చట్టం లక్ష్యం. వస్తువులు, సేవలపైనా జీఎస్టీని విధిస్తున్నందువల్ల అత్యధిక శాతం పరోక్ష పన్నులు (స్టాంపు రుసుము వంటి కొన్ని మినహా) ఇందులో విలీనమైపోతాయి. కాబట్టే దీన్ని ఒక ప్రధాన పన్ను సంస్కరణగా అభివర్ణిస్తున్నారు. అయితే, జీఎస్టీ పరిధి నుంచి స్థిరాస్తి రంగాన్ని మినహాయిస్తే కొనుగోళ్లపై జీఎస్టీ మినహాయింపు లభించక నిర్మాణదారులకు రుణ పరపతి తగ్గడంతోపాటు వినియోగదారులపై గణనీయ భారం పడుతుంది.

## ఆరోగ్య సంరక్షణ రంగం

ఆరోగ్య సంరక్షణ రంగాన్ని వేధిస్తున్న ప్రస్తుత విలోమ (తలకిందులు లేదా ఎగుడుదిగుడు) పన్నుల వ్యవస్థే. దీనివల్ల దేశీయ ఉత్పత్తిదారులపై ముడిపదార్థాల వ్యయం ఉత్పాదక వ్యయంకన్నా అధికమై ప్రతికూల ప్రభావం పడుతోందన్న ప్రధాన ఆందోళన. పరిశ్రమలో పెట్టుబడులను ఇది నిరుత్సాహపరుస్తోంది. జీఎస్టీ వస్తేఈ తలకిందులు పద్ధతి రద్దుకావచ్చు లేదా పేరుకుపోయిన జమల వాపసుకు అనుమతించవచ్చు. పరిశ్రమకు ఇదో వరంగా పరిణమించి, వృద్ధికి ఉత్ప్రేరకం కావచ్చు. దిగుమతి సుంకానికి తోడు ప్రస్తుత పన్నులవల్ల యంత్రాల దిగుమతి అత్యంత ఆర్థిక భారంతో కూడుకున్నదిగా మారింది. జీఎస్టీతో ఈ వ్యయం దిగిరావడమేగాక ఔషధ రంగంపైనా జీఎస్టీ సానుకూల ప్రభావం చూపవచ్చునని భావిస్తున్నారు. ఇప్పుడున్న 8 రకాల పన్నుల వ్యవస్థ సరళమై పరిశ్రమకు దోహదకారి కాగలదని ఆశిస్తున్నారు. ఈ పన్నులన్నీ ఏకమై ఒకే పన్ను విధానం వస్తే ఒక ఉత్పత్తిపై బహుళ పన్నుల భారం తగ్గడంతోపాటు వ్యాపార సౌలభ్యం పెరుగుతుంది. కేంద్ర అమ్మకం పన్ను (CST)ను నిలిపివేయడం వల్ల లావాదేవీల వ్యయం తగ్గడం కంపెనీలకు ఓ పెద్ద సానుకూలాంశం. మరోవైపు ఆరోగ్య బీమా, ఆరోగ్య పరీక్షల కేంద్రాలు ప్రధానంగా సేవా ప్రధాన సంస్థలు కాబట్టి అధిక పన్నుల పరిధిలోకి రావడంవల్ల వినియోగదారులకు ఆ సేవలు ఇంకా ప్రియం కావచ్చు.

## బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగాలు

దేశంలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలలో అధికశాతం 14.5 శాతం సేవాపన్ను పరిధిలోకి వచ్చేవి కాగా, జీఎస్టీ 18 నుంచి 20 శాతం మధ్య ఖరారయ్యే అవకాశాలున్నాయి. దీనివల్ల సదరు సేవలు మరింత ప్రియం కానున్నాయి. మరోవైపు ప్రస్తుత విధానం కింద ఏదో ఒక రాష్ట్రంలో కేంద్రీకృత రిజిస్ట్రేషన్‌కు బదులు జీఎస్టీవల్లవివిధ రాష్ట్రాలలో ఆర్థిక సేవల సంస్థలు నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. దీంతో ఆయా సేవల్లో ప్రయాస అధికం కాగల ప్రమాదం ఉంది. అంతేగాక ఆర్థిక సేవలకు నిర్దేశిత గమ్యం లేనందువల్ల (ప్రస్తుతం ఈ సేవలు అందించే చోటనే సేవా పన్ను విధిస్తుండగా) గమ్యస్థానం ప్రాతిపదికగాగల జీఎస్టీని నిర్ణయించడం సవాలుగా పరిణమించగలదు. ఆ మేరకు బ్యాంకు నుంచి బ్యాంకు (B2B), బ్యాంకు నుంచి వినియోగదారు (B2C) లావాదేవీలపై రాష్ట్ర జీఎస్టీ, కేంద్ర జీఎస్టీ, అంతర్రాష్ట్ర జీఎస్టీలను నిర్ణయించడం కష్టసాధ్యమే. రుణాలపై వడ్డీ, సెక్యూరిటీల క్రయవిక్రయాలు, విదేశీ మారకం, చిల్లర సేవలు కూడా జీఎస్టీ పరిధిలోకి వచ్చే అవకాశాలున్నాయి. ఇటువంటి సేవలను జీఎస్టీ కిందకు చేర్చవద్దని బ్యాంకింగ్ పరిశ్రమ సిఫారసు చేస్తుండగా ప్రభుత్వం దీన్ని పట్టించుకుంటుందో లేదో వేచి చూడాల్సి ఉంది. మొత్తం మీద దేశంలో బ్యాంకింగ్, ఆర్థిక సంస్థల సేవలపై జీఎస్టీ విధింపు సవాలు కావచ్చు. ఒకవేళ ఇందులో విజయవంతమైతే కొత్త బాటలు పరిచినట్లు కావడమేగాక ప్రపంచానికి ఇదొక ఆదర్శం అవుతుంది.

## ప్రయాణ, పర్యాటక, ఆతిథ్య రంగాలు

దేశంలో ప్రయాణ, పర్యాటక, ఆతిథ్య రంగాలపై కేంద్ర, రాష్ట్రాలు విధించే బహుళపన్నులు అమలులో ఉన్నాయి. హోటళ్లు, రెస్టారెంట్ల సరఫరాలపై ఏకైక పన్ను విధించే అవకాశం ఉందని అంచనా. ప్రస్తుతం హోటళ్లు, రిసార్టుల నవీకరణ, నిర్మాణాలకు సంబంధించిన సేవలపై వాపసు పరపతి అందుబాటులో లేదు. జీఎస్టీ ప్రవేశంతో ఈ పరిస్థితి మారనుంది. హక్కుదారు ఫీజు, సాంకేతిక పరిజ్ఞానం తదితరాలపై పరిశోధన

అభివృద్ధి రుసుము జీఎస్టీలో విలీనం కావచ్చు. తద్వారా బహుళ పన్నుల భారం తగ్గడంతోపాటు విధాన ప్రక్రియ సరళతరం అవుతుంది. అయితే, విదేశీ వాణిజ్య విధానం కింద ఇప్పుడు అందుతున్న పలు ప్రయోజనాలు జీఎస్టీ తర్వాత కొనసాగేదీ లేనిదీ ఇంకా స్పష్టం కాలేదు. ఈ ప్రయోజనాలు కల్పిస్తే వాపసు పరపతి లభించే అవకాశం ఉండదుగనుక వ్యయాలు పెరగడానికి దారితీయవచ్చు. మొత్తంమీద జీఎస్టీతో బహుళ పన్ను బెడద తప్పవచ్చుగానీ, వాపసు పరపతి దక్కకపోవచ్చు. ఫలితంగా పన్ను శాతంలో పెరుగుదలకు దారితీయొచ్చు.

### విద్యారంగం

విద్యారంగానికి ప్రస్తుతం అనేక పన్ను మినహాయింపులు, ప్రయోజనాలు అందుతున్నాయి. దీంతోపాటు పాఠశాలలు, కళాశాలలు అందించే సేవలకు పన్ను లేకపోవడం లేదా పన్ను ప్రతికూల జాబితాలో ఉండటం వంటి పరిస్థితి ఉంది. జీఎస్టీ తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగవచ్చు. ఒకవేళ కొనసాగకపోతే ఈ రంగానికి ఉత్పాదక కొనుగోళ్లు, సేవలపై చెల్లింపుల వాపసు పరపతి లేదా కేంద్ర వ్యాట్ వాపసు పరపతి అందుబాటులోకి రావచ్చు. ఇవన్నీ విద్యారంగంలో తుది వ్యయాలను కిందికి దించుతాయి.

### సామాన్యులపై జీఎస్టీ ప్రభావం ఎలా ఉంటుంది?

జీఎస్టీ తుదిదశకు చేరనుండగా జాతీయ పన్ను వ్యవస్థను ఏకీకృతం చేయడంద్వారా దేశీయ స్థూలోత్పత్తిలో రెండు శాతం మేర పెరుగుదలకు ఈ చారిత్రక చట్టం పూచీపడనుంది. దీనివల్ల సేవలు కొంత ప్రియం కానుండగా వినియోగ వస్తువులపై కొనుగోలుదారులకు మిశ్రమ ప్రయోజనాలు లభించనున్నాయి. వస్తువులపై ఇప్పుడు సాధారణంగా విధిస్తున్న 12.5 శాతం (ఎక్సైజ్ సుంకం) తోపాటు 5 నుంచి 15 శాతం (VAT) స్థిరంగా అంతిమ వినియోగదారుకు చేరనుంది. ప్రమాణీకృత జీఎస్టీ 18 శాతంగా ఖరారైతే వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయి. వ్యాపారులకు కొనుగోలు వ్యయం తగ్గుతున్నందున ఆ లాభాంశంలో కొంత భాగాన్ని శృంఖలంలోని అంతిమ భాగస్వామికి బదిలీ చేసే వీలుంది. దీనికి సహజ పరిణామంగా వినియోగదారు ధరల సూచీ (CPI)లో 55 శాతం వస్తువులపై మినహాయింపు, 32 శాతం వస్తువులపై తక్కువ శాతం, కేవలం 12 శాతం వస్తువులపై మాత్రం నిర్దేశిత శాతం పన్ను పడుతుంది. అంటే మినహాయింపుల వల్ల కుటుంబానికి అవసరమైన కొన్ని నిత్యావసర వస్తువులు (దుస్తులు, పుస్తకాలు, వంట ఇంధనం వగైరా) వాస్తవంగా 5 నుంచి 8శాతం పన్ను పరిధిలో ఉంటాయి. జీఎస్టీ 18 శాతంగా ఖరారైతే ఈ వస్తువుల ధరలు పెరిగి, మొత్తం వ్యవస్థలో ఊగిసలాటకు దారితీస్తాయి. ఇక సేవా రంగంలో సాధారణ పన్ను 15 శాతం నుంచి 18 శాతానికి పెరుగుతుంది. బయటి ఆహారంపై ప్రస్తుతం సేవాపన్ను, వ్యాట్ రెండింటినీ చెల్లించాల్సి వస్తున్నందున జీఎస్టీ అమలులోకి వచ్చాక ఏకైక పన్ను మాత్రమే ఉంటుంది కనుక ఆ పరిస్థితి ఉండదు కాబట్టి ఆహారం కాస్త చౌకగా లభించవచ్చు. రాష్ట్రాలు సేవాపన్ను శాతాన్ని నిర్ణయించే అవకాశం ఉన్నందున మీ ఫోన్ బిల్లుపై పన్ను భారం కొంత పెరగవచ్చు. తదనుగుణంగా టెలికం, రైలు రవాణా, బ్యాంకింగ్, విమానయానం, వగైరా ప్రియం కావచ్చు. అయితే, చిన్నకార్లు, సత్వర చలన వినియోగ వస్తూత్పత్తులు (FMCG) చౌక కావచ్చు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ తగ్గినందువల్ల టెలివిజన్ కూడా చౌకగా లభించవచ్చు. ప్రస్తుతం రూ. 20వేలు పలికే ఎల్ఈడీ టీవీకి మీరు 24.5 శాతందాకాపన్ను చెల్లించాల్సి ఉంటుంది గనుక దానితో కలిపి అది రూ. 24,900కు చేరుతుంది. జీఎస్టీ అమలులోకి వస్తే... అది 18 శాతం వరకూ ఉంటే అదే టీవీ ధర పన్నులు కలిపి రూ. 23,600కు లభిస్తుంది.

బ్యాగులు, పాదరక్షలు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఆన్‌లైన్‌లో కొనాలంటే ప్రియం కావచ్చు. ఎలక్ట్రానిక్ వాణిజ్య (e-commerce) సంస్థలు పన్ను పరిధిలోకి వస్తాయిగనుక ఆ వేదికపై విక్రయదారులు మూలం నుంచే పన్ను మినహాయించి చెల్లించాల్సి ఉండటమే ఇందుకు కారణం. అందువల్ల ఆ సంస్థల లాభశాతం తగ్గి, పన్ను అమలులోకి వస్తాయి కాబట్టి అవి ప్రకటించే తగ్గింపులు, ఉచితాలకు కోతపడుతుంది. ఏతావాతా జీఎస్టీ విజయవంతం కావడమన్నది సామాన్య భారత పౌరుడిపై పడే ప్రభావంమీద ఆధారపడి ఉంటుంది. అన్నిరకాలవస్తుసేవలపై ఒకేరకమైన ఓ మోస్తరు పన్ను మాత్రమే వేయాలన్నది జీఎస్టీ మూలసూత్రం. "ఒకే దేశం-ఒకే పన్ను" అన్నది సానుకూల దృక్పథంలో భవితను మార్చేదిగా రుజువవుతుంది. అంతేగాక సామాన్యుడుసహా దేశం మొత్తానికీ అది ప్రయోజనకరం కాగలదు. ఏ కొత్త చట్టం వచ్చినా కచ్చితంగా... ప్రత్యేకించి సామాన్యుడిపైనే ప్రభావం చూపుతుంది. జీఎస్టీకీ ఇదే సూత్రం వర్తిస్తుంది. వస్తువు వినియోగదారు సామాన్యుడే కాబట్టి జీఎస్టీ అమలులోకి వచ్చాక నేరుగా ప్రభావం అతడిపై పడుతుంది. అయితే, అది సానుకూల ప్రభావంగా ఉండాలని, భారత ఆర్థిక వ్యవస్థకు ఉత్తేజమిచ్చి సరళీకృత పన్ను విధానంతో దేశాన్ని ఏకీకృత జాతీయ విపణిగా రూపుదిద్దాలని ఆశిద్దాం. ప్రగతిపథంలో పరుగులు తీసే భారత ఆర్థిక వ్యవస్థ అంతిమంగా సామాన్యుడి ఆర్థిక వృద్ధికే దోహదపడుతుంది! ■

# జి.ఎస్.టి. - రాజ్యాంగ మీమాంస




**జి.ఎస్.టి. సవరణ చట్టం ద్వారా ఏర్పాటైన జి.ఎస్.టి. కౌన్సిల్‌కు పన్ను రేట్లను నిర్ణయించే అధికారం కల్పించడం సరైన చర్యగా భావించాలి. ఈ కౌన్సిల్ నిర్ణయించిన రేట్లనే దేశవ్యాప్తంగా అమలు చేయవలసి వుంటుంది. ఆర్థికపరమైన బాధ్యత, బడ్జెట్ నిర్వహణ చట్టం రాష్ట్రాలు బాండ్లు లేదా మార్కెట్ రుణాల ద్వారా పెంచుకునే ఆదాయంపై కూడా పరిమితిని విధిస్తుంది. రాష్ట్రాలు గ్రీసు మాదిరిగా అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఈ చర్య అవసరం.**

కెనడా, యూరోపియన్ యూనియన్‌లను ఒకే మార్కెట్‌గా రూపొందించిన విధంగా భారత్‌ను కూడా ఒకే మార్కెట్‌గా మలచేందుకు ఉద్దేశించిన వస్తు – సేవా పన్ను (జి.ఎస్.టి.) వల్ల అనుద్దేశ పరిణామం కూడా ఒకటి ఉండవచ్చు. "ఏకీకృత ఆధారిత ఫెడరల్‌గా అభివర్ధిస్తున్న భారత రాజ్యాంగం ఫెడరల్ ఆధారిత యూనియన్ కోసం ఉద్దేశించిన రాజ్యాంగం"గా రూపాంతరం చెందడమే ఈ అనుద్దేశిత పరిణామం కావచ్చు.

జి.ఎస్.టి. ఆమోదానికి ముందు వివిధ రాష్ట్రాలలో వివిధ దశలలో విధించే బహుళ పన్నుల విధానం పట్ల నిరసనలు వ్యక్తమయ్యాయి. కొందరు విజ్ఞులైన వ్యాపార వేత్తలు "ఒక దేశం – ఒకే పన్ను" నినాదంతో ముందుకు వచ్చారు. దేశంలోని మార్కెట్‌ను సంఘటితపరిచే ప్రక్రియ ఈ శతాబ్దం ఆరంభంలో వ్యాట్‌తో ప్రారంభమైంది. అయితే.. రాష్ట్రాలు తమ పన్నుల విధానాలకు సంబంధించి స్వతంత్రంగా వ్యవహరించడానికి కట్టుబడ్డాయి. కొన్ని రాష్ట్రాలు అయితే, తమ స్వంత ఆర్థిక విధానాలను అవలంభించడంతో వ్యాట్‌కు బదులు వివిధ రకాల పన్నులు విధించే పరిస్థితి చోటు చేసుకుంది. ఫలితంగా – భారత్ అధిక పన్నులు వసూలు చేసే దేశాల జాబితాలో చేరింది. వాస్తవానికి ఈ నినాదం వ్యాపారం సాఫీగా సాగడానికి సరైన పన్నుల విధింపు కొరవడిన పరిస్థితికి స్పందనే తప్ప రాజ్యాంగ ప్రక్రియకు సంబంధించినది ఎంత మాత్రం కాదు. దేశ విభజన నాటి అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సంఘటిత దృక్పథం కలిగిన సమాఖ్య కోణంలోనే భారత్ నిర్ణయం తీసుకుంది.

రాజ్యాంగ పరిషత్ కార్యకాలపాలతో ప్రమేయం కలిగిన చాలా మందితో పాటు స్వతంత్ర పరిశీలకులు కూడా నూతన దేశ సమైక్యత, సమగ్రతలపై రాజ్యాంగ పరిషత్ ప్రధానంగా దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు. ఒక సుదీర్ఘ చర్చలో బీహార్‌కు చెందిన పార్లమెంటు సభ్యుడు శ్యామనందన్ సహాయ్. కేంద్రం – రాష్ట్రాల మధ్య ఆర్థిక సర్దుబాట్ల విషయంలో పన్నుల విధింపు, ఆదాయానికి సంబంధించి కేంద్రం కంటే రాష్ట్రాలకే ఎక్కువ పరిధి ఉండాలని సూచించారు.

అయితే.. మితిమీరిన ఫెడరలిజం ఒకే భారత్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని, శాసన సంబంధమైన, పన్నుల సంబంధమైన అధికారాలు రాష్ట్రాల కంటే కేంద్రానికే తప్పనిసరి అనే వాదన బలపడింది. ఈ విషయంలో ఉత్తరప్రదేశ్ పార్లమెంట్ సభ్యుడు పండిట్ హృదయ్ నాథ్ కుంజ్రు ఇదే చర్చలో పాల్గొంటూ. రాష్ట్రాల ఆర్థిక, పాలనాపరమైన సుస్థిరత కేంద్రంపై ఆధార పడేంత చిన్న విషయం కాదని వాదించారు.

**జయంతరాయ్ చౌదరి,** సీనియర్ బిజినెస్ ఎడిటర్, టెలిగ్రాఫ్ దినపత్రిక, లండన్.
E-mail:jrchowdhury@yahoo.com

ప్రారంభ సంవత్సరాలలో కాంగ్రెస్ పాలిత చాలా రాష్ట్రాలు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో కలిసి పని చేశాయి. ఆర్థిక, పన్నుల విధాన సర్దుబాట్లపై ఎప్పుడూ ప్రశ్నించలేదు. అయితే.. 1960 దశకం నుంచి రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు రావడం ప్రారంభించాక ఫెడరల్ యూనిట్ లకు ఎక్కువ అధికారాల కోసం సవాళ్ళు ప్రారంభమయ్యాయి. సి.పి.ఎం. నేతృత్వంలో పశ్చిమ బెంగాల్, ఎన్.టి. రామారావు నాయకత్వంలో ఆంధ్ర ఇందుకు కొన్ని ఉదాహరణలు.

రాష్ట్రాలు ప్రస్తుతం వివిధ రకాల పన్నులు, లెవీలు, ఛార్జీల ద్వారా అనేకమైన వస్తువులు, వృత్తులపై పన్నులు విధించే హక్కును కలిగి ఉన్నాయి. కొన్ని రాష్ట్రాలు చట్టంలోని లొసుగులను అవకాశంగా తీసుకుని పన్నుల విధింపు పరిమితిని మరింత పెంచుకున్నాయి. ఉదాహరణకు బెంగాల్ తన సరిహద్దుల అవతల విక్రయించే బొగ్గుపై ఛార్జీని విధించింది. ఇతర రాష్ట్రాలు తమ సరిహద్దుల నుంచి వచ్చే వస్తువులపై ప్రవేశ పన్నును అమలు చేస్తున్నాయి. ఏ వినియోగదారునికైనా, ఏ వ్యాపారానికైనా ఇది తప్పడం లేదు. అయితే.. ఇలా పన్నులు పెంచుకునే సామర్థ్యం కలిగిన రాష్ట్రాలు ఈ అదనపు వనరులతో తమకే పరిమితమైన ఆర్థిక సమస్యలను అధిగమించ గలుగుతున్నాయి. జి.ఎస్.టి.లో అనేక క్లాజులకు అభ్యంతరం చెప్పిన తమిళనాడు “పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతోనే అనేక సామాజిక రంగ సేవా కార్యక్రమాలను అమలు చేయగలుగు తున్నామని'' చెప్పడాన్ని తప్పుబట్టలేము. తమిళనాడుతో పాటు మరో దక్షిణాది రాష్ట్రం కేరళ కూడా అభివృద్ధి సూచికల్లో ముందు ఉండడానికి వాటి పన్నుల విధానమే కారణం.

ఇక రాష్ట్రాల కంటే మరీ ఎక్కువగా మున్సిపల్ సంస్థలు కూడా స్వతంత్రంగా అనేక పన్నులు వసూలు చేస్తూ ఆదాయాన్ని పెంచుకుంటున్నాయి. ఉదాహరణకు ముంబయి కార్పొరేషన్‌కు ఆక్ట్రాయ్ ద్వారా వస్తున్న ఆదాయం అపారం. జి.ఎస్.టి. అమలులోకి వస్తే పన్ను విధించే వారి అధికారం దాదాపు అంతరించినట్టే. ఇది గుర్తించిన పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్త వస్తు సేవా పన్నులో రాష్ట్రాల వాటాలో 25 నుంచి 30 శాతం పట్టణ స్థానిక సంస్థలు సమకూర్చాలని ఆదేశించింది.

జి.ఎస్.టి. సవరణ చట్టం ద్వారా ఏర్పాటైన జి.ఎస్.టి. కౌన్సిల్‌కు పన్ను రేట్లను నిర్ణయించే అధికారం కల్పించడం సరైన చర్యగా భావించాలి. ఈ కౌన్సిల్ నిర్ణయించిన రేట్లనే దేశవ్యాప్తంగా అమలు చేయవలసి వుంటుంది. జి.ఎస్.టి. కౌన్సిల్‌లో ఓటింగ్ అధికారాల ప్రాధాన్యత జోలికి పోకుండా వాస్తవంగా కౌన్సిల్ మాత్రమే అన్ని వస్తువుల సేవల పన్ను రేట్లను నిర్ధారించడంలో తిరుగులేని చట్టబద్ధమైన సంస్థగా ఉంటుంది. ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గాని పార్లమెంటు, శాసనసభల ఎన్నికైన సభ్యుల ప్రమేయం ఎంత మాత్రం ఉండదు. మొత్తంగా ఇది ఓటర్లు ఎన్నుకున్న విద్యావంతమైన అత్యున్నత వ్యవస్థగా వ్యవహరిస్తుంది.

ఆర్థికపరమైన బాధ్యత, బడ్జెట్ నిర్వహణ చట్టం రాష్ట్రాలు బాండ్లు లేదా మార్కెట్ రుణాల ద్వారా పెంచుకునే ఆదాయంపై కూడా పరిమితిని విధిస్తుంది. రాష్ట్రాలు గ్రీసు మాదిరిగా అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఈ చర్య అవసరం.

జి.ఎస్.టి. రాజ్యాంగ సవరణ చట్టం, ఎఫ్.ఆర్.బి.ఎం. చట్టం కలయిక వల్ల రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రివర్గాలు, రాజకీయ కార్యనిర్వాహక వర్గాలుగా రూపు దాలుస్తాయి. ఆయా కార్యక్రమాలకు ఎలా నిధులు సమీకరించాలనే అంశంపై దృష్టి పెట్టకుండా కేవలం వాటి అమలుకే ప్రాధాన్యం ఇవ్వగల్గుతారు. అలాగే... కేంద్రం అనుమతి లేకుండా తమ కార్యక్రమాలను విస్తరించే వీలు కూడా ఉండదు. ఇది తమ సార్వభౌమాధికారాన్ని దాసోహం చేయడమేనన్న అభిప్రాయం సరికాదు. “వాస్తవానికి ఇది రాష్ట్రాల సార్వభౌమాధికారం కేంద్రంలో కలిసి పదిలంగా ఉండటం” అన్న ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వ్యాఖ్య గమనార్హం.

అయితే... ప్రపంచం ఇప్పటికీ జి.ఎస్.టి.ని తన ఆర్థిక రుగ్మతలకు సర్వరోగనివారిణిగా భావించడం లేదు. అగ్ర రాజ్యం అమెరికా ఏ రూపంలోను, జి.ఎస్.టి.ని అనువర్తింప చేసుకోవడానికి అంగీకరించడం లేదు. తన రాజ్యాంగ ఫెడరల్ స్వరూపం బహుశా ఇందుకు కారణం కావచ్చు. వాస్తవానికి అమెరికా ఫెడరల్ అధికారులు, రాష్ట్రాలు, ఇతర మున్సిపల్ ప్రభుత్వాలు విధించే అదనపు పన్నులు కొత్త వారిని చికాకు పరుస్తుంటాయి. ఆ దేశంలోని రాష్ట్రాల పరిధిలో ప్రత్యక్ష పన్నుల పతనం తర్వాత ఇది సహజమై పోయింది. అదే ఇండియాలో ఒక నిర్దిష్ట ఫార్ములా ప్రకారం ఈపన్నులను కేంద్రం విధిస్తుంది. తర్వాత రాష్ట్రాలతో పంచుకుంటుంది.

రాష్ట్రం, స్థానిక పన్ను – ఈ రెండు రాష్ట్ర చట్టం ప్రకారం నిర్ధారణ అవుతాయి. ఫెడరల్ పన్ను విధించదగిన ఆదాయ అంచనాలను బట్టి తరచుగా వీటిని నిర్ధారిస్తారు. కొన్ని సందర్భాల్లో రాష్ట్రాలు పన్ను విధించే ఆదాయాన్ని అంచనా వేయడంలో ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరిస్తాయి. లేదా.. ప్రత్యామ్నాయ పన్నులు విధిస్తాయి. గందరగోళంగా ఉన్నా, వ్యక్తులపై పన్ను విధింపులో ఇది సంపూర్ణ చర్య కాగా, భారత్‌లోని 16.6 శాతంతో పోలిస్తే జి.డి.పి.లో 24.8 శాతాన్ని పన్నుగా విధించడంపై ఇంకా కసరత్తు జరుగుతోంది. చాలా సంవత్సరాల తర్వాత రూపుదిద్దుకున్న కొత్త ఏక పన్నుల విధానం – జి.ఎస్.టి.– భారత్ ఫెడరల్ సంబంధాలను మరింత మెరుగ్గా నిర్వచించ గలదని ఆశిద్దాం. ■

# భారతీయ పన్నుల విధానం గురించి సంక్షిప్తంగా...




**మన దేశంలో గత కొన్నేళ్లుగా పన్నుల సంస్కరణలను చేపట్టారు. ప్రత్యేకించి పరోక్ష పన్నుల విధానంలో సంస్కరణలతో పన్ను చెల్లింపుదారులకు సానుకూల పన్నుల విధానాన్ని, అతి తక్కువ సమస్యాత్మకంగా వుండేలా చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అతి ముఖ్యమైన సంస్కరణ – వస్తు సేవల పన్ను (జి.ఎస్.టి). సంక్లిష్టమైన వివిధ పరోక్ష పన్నుల విధానాన్ని తొలగించడానికే కేంద్రం జి.ఎస్.టి ని ప్రవేశపెడుతోంది. ఇక పరోక్ష పన్నుల విధానంలో కేవలం జి ఎస్ టి ఒక్కటే వుంటుంది.**

మనం నిత్య జీవితంలో ఏదో ఒక రూపంలో ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తుంటాం. మనం చెల్లించే పన్నులు ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సజావుగా సాగడానికి ఎంతో కీలకమైనవి. దేశంలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజలకు వస్తు సేవలు అందించడానికీ, మౌలిక సదుపాయాల కల్పనకు, విద్యావ్యాప్తి, పేదరిక నిర్మూలన తదితర సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రభుత్వం ఈ నిధులను వినియోగిస్తాంటుంది. అప్పులకు దారి తీయకుండా లేదా వున్న ఆస్తులను తగ్గించకుండా మనవద్ద వున్న ఆర్థిక వనరులను ఆదాయ వసూళ్ల (revenue receipts)గా పేర్కొంటాం. మనకు అప్పులను మిగిల్చి లేదా వున్న ఆస్తులను తగ్గించే (పెట్టుబడుల ఉపసంహరణను ఉదాహరణగా చెప్పుకోవచ్చు) రుణాల సేకరణను పెట్టుబడుల స్వీకరణ (capital receipts) గా పేర్కొంటారు.

**పన్నుల రాబడి, పన్నేతర ఆదాయం :**

ప్రభుత్వ ఆదాయాన్ని పన్నుల ఆదాయం, పన్నేతర ఆదాయం అనే రెండు భాగాలుగా విభజించవచ్చు.

**పన్నుల ఆదాయం :**

పన్నులంటే ప్రభుత్వం న్యాయబద్ధంగా విధించిన చెల్లింపుల ద్వారా నిధులను వసూలు చేయడం ద్వారా వచ్చే ఆదాయం.

**పన్నేతర ఆదాయం:**

పన్నేతర ఆదాయం అంటే, పన్నులు మినహా ఇతర రుసుములు, వినియోగ చార్జీలు, డివిడెండ్లు, ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్జించిన లాభాలు, వడ్డీల ద్వారా వచ్చిన ఆదాయం, జరిమానాలు/ ఫైన్ విధించడం ద్వారా వచ్చిన సొమ్ము.

**ప్రత్యక్ష, పరోక్ష పన్నులు :**

పన్నులను ప్రధానంగా రెండు రకాలుగా పేర్కొనవచ్చు. అవి – ప్రత్యక్ష పన్నులు, పరోక్ష పన్నులు. వివిధ సంస్థల పై నేరుగా విధించే పన్నులను ప్రత్యక్ష పన్నులంటారు. ఇందులో పన్ను చెల్లించే సంస్థ పన్ను భారాన్ని ఇతరులపై మోపకుండా మొత్తం పన్నును తానే ప్రభుత్వానికి చెల్లిస్తుంది. ఆదాయం, ఆస్తులు, సంపదలపై ప్రత్యక్ష పన్నులు విధిస్తారు. పరోక్ష పన్నులు:– వ్యాపార లావాదేవీల కింద వస్తు/సేవల పై విధించిన పన్నుల భారాన్ని ఏజెంట్లు, డిస్ట్రిబ్యూటర్లు తరువాత ఇతరులపై బదిలీ చేసే పన్నులను పరోక్ష పన్నులంటారు. కస్టమ్స్ సుంకాలు, ఎక్సైజ్ సుంకాలు, సేవా పన్ను,వాణిజ్య పన్నులు, విలువ ఆధారిత పన్నులు (వ్యాట్) పరోక్ష పన్నులకిందకు వస్తాయి.

**మాలినీ చక్రవర్తి,** సెంటర్ ఫర్ బడ్జెట్ & గవర్నెన్స్ అకౌంటబిలిటి
E-mail: malini@cbgaindia.org

**భారత్‌లో అమలులో వున్న వివిధ ప్రత్యక్ష, పరోక్ష పన్నులు:**

వివిధ రకాల ఆదాయాల పైప్రభుత్వం పలు రకాల ప్రత్యక్ష, పరోక్ష పన్నులను విధిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థ లో ఉత్పత్తి చేసి అమ్మే వివిధ వస్తువులు, సేవలపైన రాష్ట్రాల మధ్య రవాణా జరిగే సరుకులపై పన్నులు విధిస్తారు. ఉదాహరణకు భారత్‌లో అమలవుతున్న వివిధ రకాల పన్నులు ఈ కింది విధంగా వున్నాయి.

## ప్రత్యక్ష పన్నులు

**కార్పొరేషన్ పన్ను:**

దేశంలోని రిజిస్టర్డ్ కంపెనీలు/సంస్థల (జాతీయ, బహుళజాతి / విదేశీ సంస్థలు) ఆదాయంపై ఈ పన్నును విధిస్తారు. దేశంలోని జాతీయ సంస్థలకు వచ్చే సగటు ఆదాయంపై ప్రత్యక్ష పన్నును విధిస్తున్నారు.అదే, భారత్‌లోని విదేశీ కంపెనీలు ఇక్కడ నిర్వహిస్తున్న కార్యకలాపాల ద్వారా వారికి వచ్చే ఆదాయం పై మాత్రమే పన్ను విధిస్తున్నారు.

**వ్యక్తిగత ఆదాయంపై పన్ను:**

ఆదాయ పన్ను చట్టం 1961 కింద కంపెనీలు కాకుండా వ్యక్తులు, సంస్థలు ఆర్జించిన ఆదాయంపై ఈ పన్నును విధిస్తారు. స్టాక్ ఎక్చేంజీలలో జరిపే లావా దేవీలు, మ్యూచువల్ ఫండ్ యూనిట్ల క్రయ విక్రయాల పై విధించే "సెక్యూరిటీల బదిలీ పన్ను"కూడా ప్రత్యక్ష పన్నుల జాబితాలోకి వస్తుంది.

**మూల ధన లాభాలపై పన్ను:**

అమూల్యమైన పెయింటింగులు, నగలు,వ్యాపార భాగస్వామ్య వాటాలు మ్యూచ్యువల్ ఫండ్స్ తదితరమూలధన ఆస్తుల (భౌతిక,ఆర్థిక) విక్రయం ద్వారా వచ్చేలాభాలపై మూల ధన లాభాలపై స్వల్ప కాలిక లేదా దీర్ఘకాలిక పన్ను విధిస్తారు. మూల ధన ఆస్తి కొనుగోలు చేసినప్పటి ధర-విక్రయించినప్పటి ధరల మధ్య వున్న వ్యత్యాస సొమ్ముపై పన్ను విధిస్తారు.

**సంపద పన్ను:**

సంపద పన్ను చట్టం 1957 కింద కొందరు వ్యక్తులు, సంస్థలకు చెందిన కొన్ని ప్రత్యేక ఆస్తులపై సంపద పన్ను చెల్లించాల్సి వుంటుంది. ఉత్పాదక ఆస్తులపై సంపద పన్ను విధించరు. షేర్లు, డిబెంచర్లు,యుటిఐ మ్యూచ్యువల్ ఫండ్లపై సంపద పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.కాగా, 2015-16 లో సంపద పన్నును రద్దు చేసి దాని స్థానం లో అత్యంత సంపన్నుల పై అదనపు సర్ చార్జి వసూలు చేస్తున్నారు.

**ఆస్తి పన్ను:**

ఆదాయ పన్ను చట్టం కింద భవనాలు, దుకాణాలు, ఫ్లాట్లు, భూములపై వచ్చే ఆదాయం పై ఆస్తి పన్ను వసూలు చేస్తారు.

## పరోక్ష పన్నులు

**ఎక్సైజ్ డ్యూటీ:**

దేశంలో ఉత్పత్తి జరిగి దేశంలోనే కంపెనీలు/సంస్థలు వినియోగించే సరకులపై ఎక్సైజ్ డ్యూటీ విధిస్తారు.

**అమ్మకంపన్ను:**

సాధారణంగా పన్ను విధించడానికి వీలైన సరకులను కొనుగోలు చేసే సందర్భంలో లేదా సరకుల మార్పిడి చేసే సమయంలో అమ్మకం పన్ను విధిస్తారు. సరుకు మొత్తం విలువలో కొంత శాతాన్ని అమ్మకం పన్ను గా వసూలు చేస్తారు.

**విలువ ఆధారిత పన్ను (VAT) :**

విలువ ఆధారిత పన్ను బహుళ దశల పన్ను. సరుకు మొత్తం అమ్మకాల విలువ పై కాకుండా దాని పై వివిధ దశల్లో అప్పటికే చెల్లించిన పన్ను నుంచి పన్ను చెల్లింపు దారుడు లబ్ది పొందుతాడు.

**సేవా పన్ను:**

ఏదైనా సంస్థ అందిస్తున్న సేవలపై ఈ పన్నును వసూలు చేస్తారు. సేవా పన్ను చెల్లించాల్సిన బాధ్యత సేవలను అందిస్తున్న ఆయా సంస్థలపై వుంటుంది.

**కస్టమ్స్ సుంకం:**

దేశంలోకి దిగుమతి చేసుకునే సరుకు పై కస్టమ్స్ సుంకాన్ని విధిస్తారు. అలాగే, మన దేశం నుంచి ఎగుమతి జరిగే సరుకుపై కూడా కస్టమ్స్ సుంకం వసూలు చేస్తారు.

**కేంద్ర, రాష్ట్రాల మధ్య పన్ను విధించే అధికారాల విభజన :**

పరిపాలనలో వివిధ స్థాయిలలో పన్నులు విధించే అధికారాలపై భారత రాజ్యాంగం స్పష్టమైన నిబంధనలను పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థల మధ్య మూడు స్థాయిలలో పన్నులు, సుంకాలను విధించే అధికారాల పై విభజన జరిగింది.

సంస్థలు, కార్పొరేషన్లు వ్యక్తుల ఆదాయం (వ్యవసాయం పై వచ్చే ఆదాయం పై పన్ను వసూలు చేసే అధికారం రాష్ట్రాలకు వున్నది) పై పన్నులు వసూలు చేసే అధికారం కేంద్రానికి వుంది.

పరోక్ష పన్నుల కింద దేశంలో తయారయ్యే /ఉత్పత్తి జరిగే సరుకులపై ఎక్సైజ్ సుంకాన్ని విధించే అధికారం కేంద్రానికి వుంది. వివిధ సంస్థలు అందిస్తున్న సేవలపై సేవా పన్నును విధించే అధికారం కేంద్రానికి వుంది. కాగా, సరుకుల అమ్మకాలపై పన్నులు వేసే అధికారం రాష్ట్రాలకు వుంటుంది. కస్టమ్స్ సుంకం, సెంట్రల్ ఎక్సైజు, అమ్మకం పన్ను, సేవా పన్నుల వంటి పరోక్ష పన్నులను కేంద్రం వసూలు చేస్తుంది.

**రాష్ట్రాల పరిధిలోని పన్నులు :**

అమ్మకం పన్ను, స్టాంప్ డ్యూటీ (స్థిరాస్తి బదిలీ పై విధించే సుంకం) రాష్ట్రాల అబ్కారి పన్ను (మద్యం ఉత్పత్తులపై విధించే సుంకం) భూమి శిస్తు (వ్యవసాయ, వ్యవసాయేతర భూముల ద్వారా వచ్చే ఆదాయం పై వసూలు చేసే పన్ను) వినోదపు పన్ను, వృత్తి పన్ను. రాష్ట్రాలు వసూలు చేస్తున్న అమ్మకం పన్ను

బదులు 2005 నుంచి విలువ ఆధారిత పన్ను (VAT) వసూలు చేస్తున్నారు. స్థానిక సంస్థలు వసూలు చేసే పన్నులు: భవనాలు తదితర స్థిరాస్తులపై పన్నులను స్థానిక సంస్థలు వసూలు చేస్తాయి. ఆక్ట్రాయి (స్థానిక సంస్థల పరిధి లో సరుకుల ప్రవేశం వాటి అమ్మకాల పై విధించే పన్ను) మార్కెట్లపై పన్ను వసూళ్లు, నీటి సరఫరా, డ్రైనేజి వ్యవస్థ తదితర సౌకర్యాల వినియోగంపై వినియోగ చార్జీలను వసూలు చేసే అధికారం స్థానిక సంస్థలకు వుంది. గత కొన్నేళ్లుగా అనేక స్థానిక సంస్థలు ఆక్ట్రాయ్‌ని రద్దు చేశాయి.

**కేంద్ర పన్నుల విధానంలో వచ్చిన ఆదాయం విభజన :**

అనేక కారణాల వల్ల కేంద్రం-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పన్నులను వసూలు చేసే అధికారాలు, ఖర్చు చేసే బాధ్యతలపై సమస్యలు తలెత్తుతుంటాయి .ఇటువంటి సమస్యలను పరిష్కరించడానికీ, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీకి వారి వారి వాటాలను సిఫార్సు చేయడానికి ప్రతి అయిదేళ్ళ కొక సారి ఆర్థిక సంఘాన్ని నియమిస్తారు. కేంద్ర ప్రభుత్వానికి పన్నుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని (సెస్సులు, సర్ ఛార్జీలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో పన్నులు మినహా) వివిధ రాష్ట్రాల మధ్య పంపిణీకి అనుమతిస్తారు. కేంద్ర పన్నుల ఆదాయం నుంచి ప్రతి సంవత్సరం 42 శాతం నిధులను రాష్ట్రాల వాటా కింద పంపిణీ చేయాలని 14 వ ఆర్థిక సంఘం (ఏప్రిల్ 1, 2015 న ప్రారంభమైంది) సిఫార్సు చేసింది. మిగిలిన నిధులను కేంద్ర బడ్జెట్ అవసరాల కోసం ప్రభుత్వం వినియోగిస్తుంది.

**పన్నులు-స్థూల జాతీయోత్పత్తి నిష్పత్తి, భారత్‌లో పన్నుల ప్రగతిశీలత:**

ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశం లోనైనా పన్నులు-జాతీయ స్థూల ఉత్పత్తి (GDP) ల మధ్య వున్న నిష్పత్తి ద్వారా దేశ ఆర్థిక పరిమాణం తో పోల్చి చూస్తే, , ప్రభుత్వం ఎంత ఆదాయాన్ని పన్నుల ద్వారా వసూలు చేస్తుందో అర్థంచేసుకోవచ్చు. పన్నులు-జిడిపి ల మధ్య నిష్పత్తి అధికంగా వుంటే, ప్రభుత్వం రుణాలకు పోకుండా ఎక్కువ నిధులను బడ్జెట్ కేటాయింపులకు ఖర్చు చేయగలదు.కాగా, భారత్‌లో ఎన్నో సంవత్సరాలుగా ఎక్కువ అభివృద్ధి జరిగినప్పటికీ, పన్నులు-జిడిపిల మధ్య నిష్పత్తి కూడ తక్కువగానే వుంది.

భారత పన్నుల విధానంలో ప్రగతి శీలత కొరవడింది. ఎక్కువ ఆదాయం కలిగిన వర్గాల వారితో పోల్చి చూసినప్పుడు తక్కువ ఆదాయం కలిగిన వారి పై (వారి ఆదాయం, వినియోగం, సంబంధించి) పన్నుల భారం ఎక్కువైతే, అటువంటి పన్నులను తిరోగమన పన్నులంటారు. అంటే, ధనికులు, పేదవర్గాల వారు వినియోగించే ఒకే రకమైన వస్తువులు, సరుకులపై పన్ను రేటు ఒకేలా వుంటే, అటువంటి పరోక్ష పన్నులను సాధారణంగా తిరోగమన పన్నులంటారు. కాగా, ప్రత్యక్ష పన్నులను అభివృద్ధిదాయక పన్నులంటారు. ఎందుకంటే, పన్ను చెల్లింపుదారుల స్తోమతును బట్టి ప్రత్యక్ష పన్నుల రేటును నిర్ణయిస్తారు కాబట్టి. భారత్‌లో 60 శాతం పన్ను వసూళ్లు (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల) పరోక్ష పన్నుల ద్వారా వస్తుంది. దీన్ని బట్టి మన పన్నుల విధానం తిరోగమనంగా వున్నదని తెలుస్తోంది.

**పన్నుల సంస్కరణలు:**

మన దేశంలో గత కొన్నేళ్లుగా పన్నుల సంస్కరణలను చేపట్టారు. ప్రత్యేకించి పరోక్ష పన్నుల విధానంలో సంస్కరణలతో పన్ను చెల్లింపుదారులకు సానుకూల పన్నుల విధానాన్ని, అతి తక్కువ సమస్యాత్మకంగా వుండేలా చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అతి ముఖ్యమైన సంస్కరణ - వస్తు సేవల పన్ను (జి.ఎస్.టి). సంక్లిష్టమైన వివిధ పరోక్ష పన్నుల విధానాన్ని తొలగించడానికే కేంద్రం జి.ఎస్.టి ని ప్రవేశపెడుతోంది. ఇక పరోక్ష పన్నుల విధానం లో కేవలం జి ఎస్ టి ఒక్కటే వుంటుంది.

జి.ఎస్.టి.ఒక్కటే పన్ను అయినప్పటికీ, ఇందులో రెండు భాగాలున్నాయి. ఒకటి కేంద్ర జి ఎస్ టి, రెండవది రాష్ట్రాల జి.ఎస్.టి. A.సుబ్రమణ్యం కమిటీ సిఫార్సుల మేరకు పన్ను రేట్ల సంఖ్యను పరిమితం చేశారు. 1) ఎక్కువభాగం వస్తువులు, సేవలపై ప్రామాణికమైన పన్ను రేటు విధించడం 2) నిత్యావసర సరుకులపై తక్కువ పన్ను వేయడం 3) విలాస వస్తువులపై ఎక్కువ పన్ను రేటు విధించడం ఈ సిఫార్సుల్లో వున్నాయి. పన్నుల విధానాన్ని సరళీకృతం చేసి, పన్నుల హేతుబద్ధీకరణకు జి.ఎస్.టి. తోడ్పడుతుందని ఆశిద్దాం. అలాగే, ప్రత్యక్ష పన్నులను పెంచడానికి ప్రభుత్వం మరి కొన్ని చర్యలు చేపడితే, మన దేశ పన్నుల విధానంలో ప్రగతిశీలత వేగవంతమవుతుంది. ■

**భారత్‌లో పన్నులు-జిడిపి నిష్పత్తి (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం కలిపి) (శాతంలో)**

| ఆర్థిక సంవత్సరం | మొత్తం పన్ను జిడిపి నిష్పత్తి | ప్రత్యక్ష పన్ను జిడిపి నిష్పత్తి | పరోక్ష పన్ను జిడిపి నిష్పత్తి |
|---|---|---|---|
| 2009-10 | 15.5 | 5.8 | 9.6 |
| 2010-11 | 16.3 | 5.8 | 10.50 |
| 2011-12 | 16.3 | 5.6 | 10.7 |
| 2012-13 | 16.9 | 5.6 | 11.3 |
| 2013-14 (RE) | 17.1 | 5.7 | 11.4 |
| 2014-15 (BE) | 17.4 | 5.8 | 11.6 |

గమనిక: RE - సవరించిన అంచనాలు, BE - బడ్జెట్ అంచనాలు

ఆధారం: భారత ప్రభుత్వ ఆర్థిక గణాంకాలు 2014-15, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ.

ప్రత్యేక వ్యాసం

# జి.యస్.టి : అంతర్జాతీయ అనుభవాలు




**భారత్‌లో పారిశ్రామిక వేత్తలకు, మదుపరులకు అతికష్టమైన సవాలు ఏదన్నా ఉందంటే అది వివిధ దశల్లో, వివిధ రూపాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న సంక్లిష్టమైన పన్నుల విధానమేనని చెప్పాలి. దీంతో దశాబ్ద కాలంగా పరిశ్రమ వర్గాలు ఏకీకృత పన్ను వ్యవస్థ ఏర్పాటు కోసం డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. జీఎస్‌టీ అన్నది వినియోగ ప్రాంతంలో అమలు కానుండడంతో పన్ను భారం వస్తు తయారీ రాష్ట్రం నుంచి వస్తు వినియోగ రాష్ట్రానికి మారనుండడంతో అభివృద్ధి చెందిన, తయారీ రంగం ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు తక్కువ ఆదాయం లభిస్తుంది.**

భారతదేశంలో ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న సరళీకరించిన, ఏకీకృత పన్ను రేటు రూపంలో అతి పెద్ద ఆర్థిక సంస్కరణలు ఆగస్టు 3, 2016న పార్లమెంటులో ఆమోదముద్ర పొందాయి. స్వతంత్ర్య భారతావనిలో అతి పెద్ద పన్ను సంస్కరణలే కాకుండా, 1991 నాటి నుంచి వస్తున్న ఆర్థిక సంస్కరణల్లోనే కీలక మలుపుగా భావిస్తున్న ఆర్థిక సంస్కరణలకు పదకొండేళ్ల పాటు పార్లమెంటులో నెలకొన్న ప్రతిష్టంభన, చర్చ, వాదోపవాదాల మధ్య మోక్షం లభించింది.

**వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) :**

వస్తు, సేవలకు సంబంధించిన 15 రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులను తనలో ఇముడ్చుకొని వివిధ రాష్ట్రాల మధ్య ఒకే ఒక పరోక్ష పన్నుల వ్యవస్థగా ఆవిర్భవిస్తూ, భారత్‌ను ఒక నిజమైన ఏకీకృత మార్కెట్‌గా సృష్టించనుంది. ఇక ఏప్రిల్, 2017 వచ్చిందంటే పన్నుల పరంగా రాష్ట్రాల మధ్య అన్ని హద్దులు, సరిహద్దులు చెరిగిపోనున్నాయి. రాబోయే సంవత్సరాల్లో ఆర్థిక సంస్కరణల పరంగా నరేంద్రమోదీ ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయంగా నిలబడడమే కాకుండా ఆర్థిక వ్యవస్థకి చోదక శక్తిగా పనిచేయనున్న జీఎస్‌టీకి సంబంధించి పన్ను రేటుని నిర్ణయించడంతో పాటు, అమలుకి సంబంధించిన విధివిధానాలను రూపొందించాల్సి ఉంది.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న విలువ ఆధారిత పన్ను (సీఈఎన్‌వీఏటీ), రాష్ట్ర ప్రభుత్వాలు విధించే విలువ ఆధారిత పన్నులు పరస్పర విరుద్ధమైన ప్రభావంతో సతమతమవుతున్నాయి. ఈ రెండు పన్నులు అనుసంధానం కాకపోవడంతో వినియోగ దారులపై పెను భారాన్ని మోపుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే వివిధ రకాల ఇన్‌పుట్ పన్నులు, వివిధ రాష్ట్రాలపై విలువ ఆధారిత పన్నులు వినియోగదారులపై పెనుభారమయ్యాయి. భారత్‌లో పారిశ్రామిక వేత్తలకు, మదుపరులకు అతి కష్టమైన సవాలు ఏదన్నా ఉందంటే అది వివిధ దశల్లో, వివిధ రూపాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న సంక్లిష్టమైన పన్నుల విధానమేనని చెప్పాలి. ఈ సంక్లిష్టమైన పన్నుల వ్యవస్థలో అత్యధికంగా ధనం, సమయం వృథా అవుతున్నాయి. దీంతో దశాబ్ద కాలంగా పరిశ్రమ వర్గాలు ఏకీకృత పన్ను వ్యవస్థ ఏర్పాటు కోసం డిమాండ్ చేస్తూ వస్తున్నాయి.

ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో ఉన్న వ్యాట్ పద్ధతికి కొన్ని పరిమితులున్నాయి. కేంద్ర స్థాయిలో కేవలం ముడి పదార్థాలపైనే పన్నులు వేస్తూ ఇన్‌పుట్ క్రెడిట్ ఇస్తుంటే, వస్తు

**ప్రవాకర్ సాహూ,** అసోసియేట్ ప్రొఫెసర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్ గ్రోత్, న్యూ ఢిల్లీ E-mail: pravakarfirst@gmail.com
**అశ్వని బిష్ణోయ్,** అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్.ఐ.టి. కురుక్షేత్ర, హర్యానా. E-mail: ashwani.mbe@gmail.com

తయారీ తరువాతి వ్యయంపై పన్నులు ఉండడం లేదు. సేవా పన్నును కేవలం కొన్ని పరిమిత రంగాలపైనే విధిస్తున్నారు. దీంతో ఆయా ఉత్పత్తుల తయారీ క్రమంలో వర్తించే సేవా పన్నును గుణించడం కష్టతరంగా మారుతోంది. సమగ్రమైన జీఎస్‌టీ సరుకులు, సేవలపై పన్నులు విధించడం వలన వినియోగదారుల నెత్తిన వరసగా పడే భారం తగ్గుతుంది.

రాష్ట్రాలు విధిస్తున్న వ్యాట్‌కి ఉన్న పరిమితుల్లో కేంద్రానికి అదివరకే చెల్లించిన ఎక్సైజ్ పన్నును వ్యాట్‌గా మరోసారి విధించడం, విలాస పన్ను, వినోద పన్ను వంటి పరోక్ష పన్నులపై మరోసారి భారం మోపడంతో పాటు కేంద్ర విక్రయ పన్నులకు ఇన్‌పుట్ క్రెడిట్ ఇచ్చే సౌలభ్యం లేకపోవడం ముఖ్యమైనవి. అందుచేత జీఎస్‌టీ వంటి వ్యవస్థ అన్ని నిబంధనలను ఒకేతాటిపైకి తీసుకొనస్తూ ఎస్‌జీఎస్‌టీ, సీజీఎస్‌టీలకు హేతుబద్ధత కల్పిస్తుంది. మొత్తంగా చూస్తే, సరళీకృత పన్ను వ్యవస్థ కారణంగా కేంద్ర ప్రభుత్వం అంచనాలు మెరుగుపడడంతో పాటు ఆదాయం పెరుగుతుంది.

ఇక ఈ వ్యవస్థను ప్రతిపాదిత ద్వంద్వ జీఎస్‌టీ అంటే కేంద్ర, రాష్ట్రాల జీఎస్‌టీ ఆక్రమిస్తుంది. సీఎస్‌టీని సమగ్రమైన సరుకులు, సేవల పన్ను (ఐజీఎస్‌టీ) ఆక్రమిస్తుంది. కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్నులు, దేశంలోని అంతరాష్ట్రాల మధ్య సరుకులు, సేవల పన్నుల స్థానంలో జీఎస్‌టీ, ఐజీఎస్‌టీ అమల్లోకి రానున్నాయి. దిగుమతి చేసుకొనే సరుకులు, సేవలపైనా, అంతరాష్ట్ర సరుకులు, సేవల మార్పిడులపైనా ఐజీఎస్‌టీ విధిస్తారు. జీఎస్‌టీ అన్నది వినియోగ ప్రాంతంలో అమలు కానుండడంతో పన్ను భారం వస్తూ తయారీ రాష్ట్రం నుంచి వస్తు వినియోగ రాష్ట్రానికి మారనుండడంతో అభివృద్ధి చెందిన, తయారీ రంగం ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు తక్కువ ఆదాయం లభిస్తుంది. అయితే మొదటి అయిదు సంవత్సరాల పాటు రాష్ట్రాలు కోల్పోయే ఆదాయాన్ని భర్తీ చేయనున్నప్పటికీ అభివృద్ధి కోసం, పెట్టుబడులను ఆకర్షించడానికి మౌలిక రంగంపై పెట్టుబడులు పెట్టిన రాష్ట్రాలకు జీఎస్‌టీ శుభవార్త కాదు. అందువలన, వినియోగించే లేదా వస్తువులు, సేవలు చేరుకొనే రాష్ట్రాలు (ఒడిశా, ఉత్తరప్రదేశ్, బీహార్, కేరళ వంటివి) లబ్ది పొందనుండగా, వస్తు, సేవల తయారీ రాష్ట్రాలు (తమిళనాడు, గుజరాత్, మహరాష్ట్ర వంటివి) నష్టాలను చవిచూడనున్నాయి. మొత్తంగా చూస్తే, దేశవ్యాప్తంగా ఒకే ఒక పరోక్ష పన్ను ఏకీకృత మార్కెట్ సృష్టికి దారితీస్తూ అంతిమంగా వినియోగదారులపై తక్కువ భారం మోపడానికి దారి తీస్తుంది.

దేశవ్యాప్తంగా ఏకీకృత జీఎస్‌టీ నిరంతరాయంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కి బాటలు వేస్తూ, పరస్పర ప్రభావిత పన్ను వ్యవస్థను తొలగినస్తూ, అంతరాష్ట్రాల్లో సరుకులు, సేవల సరఫరాకి అన్ని ఆటంకాలను తొలగిస్తుంది. సరైన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో ఎలాంటి అదనపు భారం లేకుండా తయారీరంగం సంస్థలు తమ ఉత్పాదనలను విక్రయించుకుంటూ, ముడి పదార్థాలను ఒకే ధరలో కొనుగోలు చేస్తూ ఆర్థిక లక్ష్యాలను సాధిస్తాయి. దీంతో ఉత్పత్తిలో ఆర్థిక పరిమాణం గణనీయంగా పెరుగుతుంది. అంతిమంగా, మార్పిడి ధర తక్కువగా ఉండడంతో వినియోగదారులు లబ్ధి పొందుతారు.

### అంతర్జాతీయ అనుభం

అంతర్జాతీయ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటే, జీఎస్‌టీ విజవంతం కావడానికి ఏ విధానంలో, ఎంత ప్రభావవంతంగా అమలు చేస్తున్నామన్నది కీలకాంశం కానుంది. కాలక్రమంలో అనేక దేశాలు జీఎస్‌టీ ద్వారా అభివృద్ధి, ఆదాయం, ధరల స్థిరత్వం సాధించడానికి, సత్ఫలితాలు పొందడానికి అవి చక్కగా రూపొందించుకున్న వ్యవస్థలే కీలకమయ్యాయి. ఇంతవరకు, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజీలాండ్ వంటి దేశాలు స్వల్పకాలిక, మధ్య కాలికంగా ధరల స్థిరత్వంలో, ఆర్థికాభివృద్ధిలో చక్కటి ఫలితాలు సాధించాయి. అయితే జీఎస్‌టీ రేటు అధికంగా ఉంటే జీఎస్‌టీని అమలు చేసిన కొంత కాలంపాటు, దాని ప్రభావం వెంటనే ధరల పెరుగుదలపై కనిపిస్తుంది.

అనేక సేవలు (విద్య, ఆరోగ్యం, వాణిజ్య, వ్యాపార సేవలు వంటివి) పన్ను పరిధిలో తక్షణమే రాకపోవడం లేదా తక్కువ పరిమాణంలో పన్ను విధింపు ఉండదు. అమల్లోకి రానున్న జీఎస్‌టీ ప్రకారం పన్ను రేటు 18–22 శాతం మధ్య ఉంటే జీఎస్‌టీ అమలుతో స్వల్పకాలికంగా ద్రవ్యోల్బణం పెరుగుతుంది. అంతర్జాతీయ అనుభవం చూస్తే గతంలో పన్ను పరిధిలోకి రాని అనేక నూతన సేవలు, సరుకులపై జీఎస్‌టీ విధించడంతో స్వల్ప కాలికంగా ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ఒకవైపు పరస్పర ప్రభావితమై పెరిగే పన్ను భారాన్ని తగ్గించే మార్గాలను అన్వేషిస్తూ, మరోవైపు ప్రభుత్వానికి రావాల్సిన పన్ను ఆదాయాన్ని పెంచడానికి దాని పరిధిని విస్తరించడానికి చేసే క్రమంలో స్వల్ప కాలికంగా ధరల పెరుగుదల ఉండే అవకాశముంది.

వ్యాట్ లేదా జీఎస్‌టీని ప్రపంచ వ్యాప్తంగా 160 దేశాలు అమలు చేస్తున్నాయి. స్పష్టంగా చెప్పాలంటే యూరోప్‌లోని అత్యధిక దేశాలు వ్యాట్ లేదా జీఎస్‌టీని అమలు చేస్తున్నాయి. ఇక 1954లో యూరోప్‌లో వ్యాట్ లేదా జీఎస్‌టీని అమలు చేసిన దేశంగా ఫ్రాన్స్ చరిత్ర సృష్టించింది. తరువాత 1964లో జర్మనీ, 1973లో ఇంగ్లాండ్ అమలు చేశాయి. అయితే ఈ దేశాల్లో జీఎస్‌టీ ఏకీకృత వ్యవస్థగా ఉండగా భారత్‌లోలాగే కెనడా, బ్రెజిల్ దేశాల్లో ద్వంద్వ జీఎస్‌టీ ఉంది. ఇక ఈ దేశాల్లో ప్రామాణిక వ్యాట్ లేదా జీఎస్‌టీ పన్ను రేటు

16 నుంచి 20 శాతం మధ్యలో ఉంటే భారత్‌లో స్వల్ప తేడాతో అది 18 నుంచి 22 శాతం మధ్య ఉంది.

ఆస్ట్రేలియా, కెనడా, న్యూజీలాండ్, సింగపూర్, జపాన్, కొరియా, ఇంగ్లాండ్ వంటి దేశాలను చూస్తే, వీటిలో సూక్ష్మ ఆర్థిక సూచికల పనితీరు మెరుగ్గా ఉన్నట్లు తెలుస్తుంది. ఉదాహరణకి, ఆస్ట్రేలియా అతి తక్కువ తటస్థ వైఖరి తీసుకుంటే, న్యూజీలాండ్ ఎక్కువగా తటస్థంగా వ్యవహరిస్తుంటే, కెనడా జీఎస్‌టీ మాత్రం మధ్యే మార్గంగా ఉంటుంది. అనేక దేశాల్లో జీఎస్‌టీని అమలు చేసిన వెంటనే స్వల్పకాలికంగా తక్షణమే ధరల పెరుగుదల నమోదైంది. అయితే, తరువాతి కాలంలో ధరల స్థిరీకరణ సాధించి తరువాతి సంవత్సరాల్లో తగ్గుదల నమోదైంది. ఈ దేశాల్లో జీఎస్‌టీ లేదా వ్యాట్ అమలు అయిన తరువాత ద్రవ్యోల్బణం అతి తక్కువ స్థాయిలో స్థిరపడింది. జీడీపీ వృద్ధి రేటు, ఫిస్కల్ బ్యాలెన్స్, కరెంట్ అకౌంట్ బ్యాలెన్స్, పన్ను, జీడీపీ నిష్పత్తి వంటి సూక్ష్మ సూచికలు కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, కొరియా, సింగపూర్, ఇంగ్లాండ్ వంటి అనేక దేశాల్లో మెరుగుపడ్డాయి. అందువలన సరళమైన, ఏకీకృత జీఎస్‌టీ ఈ దేశాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేసి, ఎగుమతులు పెరగడానికి, దేశ ఆదాయాలు వృద్ధి చెందడానికి, ధరల స్థిరత్వానికి దోహద పడిందని గుర్తించాలి. అయితే ఆర్థిక వ్యవస్థల పనితీరు స్థూలంగా, ఆయా దేశాల అభివృద్ధితో పాటు ఎంత ప్రభావవంతంగా జీఎస్‌టీని అమలు చేస్తున్నారన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

భారతీయ నేపథ్యంలానే కేవలం ఒక్క కెనడా మాత్రమే ద్వంద్వ జీఎస్‌టీని అమలు చేస్తోంది. అయితే కెనడాలో జీఎస్‌టీ అమలుపై మొదట్లో వివిధ రాజకీయపార్టీలు బలంగా వ్యతిరేకించినా, అన్ని ప్రతికూలతల నడుమ ఆ దేశం జీఎస్‌టీని అమలు చేసింది. నిజానికి, కెనడా ప్రభుత్వం ఆచరణాత్మకంగా, నిరంతరంగా పట్టుదలతో జీఎస్‌టీ అమలు పర్యావసనంగా పెరిగిన ధరలను తగ్గించడానికి కృషి చేసింది. కెనడాలో అదివరకే ఉన్న తయారీదారు విక్రయ పన్ను స్థానంలో 1991లో జీఎస్‌టీ అమలులోకి వచ్చింది. ఇక ఆర్థిక సేవలు వంటి సేవలు, వైద్య సేవలు, ఇంటి అద్దెలు, కిరాణా సరుకులు వంటి వాటిపై జీఎస్‌టీని విధించలేదు. జీఎస్‌టీ అమలు తరువాత కెనడాలో ధరల స్థిరత్వం ఏర్పడింది, పన్ను ఆదాయం పెరిగింది, ప్రభుత్వ ఆదాయం మెరుగుపడింది, మొత్తంగా మౌలిక ఆర్థికవృద్ధి రేటు బాగుపడింది. అదే విధంగా ఆస్ట్రేలియా 2000 సంవత్సరంలో జీఎస్‌టీని అమలు చేసిన తరువాత పన్ను ఆదాయం, కరెంటు అకౌంట్ బ్యాలెన్స్ వంటివాటి విషయంలో సానుకూల ఆర్థిక వృద్ధి రేటు సాధించింది. ఏదిఏమైనా అనేక దేశాలు ఈ జీఎస్‌టీని అమలు చేసిన తరువాత వెంటనే పన్ను రేటును పెంచాయి. అయితే రెవెన్యూ న్యూట్రల్ రేటు 27 శాతం వద్ద ఉండడంతో భారతదేశాన్ని ఆందోళనకి గురి చేసేదిగా ఉండేది. కాని ప్రస్తుతం మనం వాస్తవికంగా 16–18 శాతం పన్ను రేటు గురించి మాట్లాడుకోగలుగుతున్నాం. జీఎస్‌టీని విజయవంతంగా అమలు చేయాలంటే సహేతుకమైన పన్ను రేటు వ్యవస్థను రూపొందించుకోవడం అత్యావశ్యకం.

**అంతర్జాతీయ అనుభం నుంచి నేర్చుకొనే పాఠాలు:**

ప్రపంచవ్యాప్తంగా జీఎస్‌టీని అమలు చేసిన దేశాల అనుభవాలను పరిశీలిస్తే అర్థమయ్యే ఒకే ఒక అంశమేంటంటే, గతంలో కన్నా అత్యధికంగా పన్నులున్నాయి. ఉదాహరణకి సింగపూర్‌లో 1994లో జీఎస్‌టీని అమలు చేసినప్పుడు ద్రవ్యోల్బణం ఒక్కసారిగా ఎగిసిపడింది. దీంతో జీఎస్‌టీని అమలు చేసినప్పుడు ఏయే ధరల సూచీలు పెరుగుతాయో అధికార యంత్రాంగం కనిపెట్టుకొని ఉండాలి. ఇక్కడే మలేసియా ఒక ముందడుగు వేసింది. జీఎస్‌టీ అమలు తరువాత పెరిగే ధరలను ఆ దేశ దేశీయ వాణిజ్య, వినియోగదారుల మంత్రిత్వశాఖ సమర్థవంతంగా నియంత్రించగలిగింది.

మలేసియా నుంచి మనం నేర్చుకోవాల్సిన కీలక పాఠం ఏంటంటే, జీఎస్‌టీ అమలు ప్రారంభానికి చాలా ముందే ధరల నియంత్రణపై కసరత్తు మొదలు పెట్టాలి. అయితే జీఎస్‌టీ అమలుకి ఒకటిన్నర సంవత్సరాల సంసిద్ధతను అందించినా మలేసియా ప్రభుత్వం ప్రతిపక్షాలు, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత చవిచూసింది. ఇక మన దేశంలోని సంక్లిష్టమైన జీఎస్‌టీ విధానం అమలు చేయలంటే దానికి అనుగుణమైన ఆర్థిక వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి మరింత సమయం కావాల్సి ఉండగా ప్రస్తుతం ఏప్రిల్, 2017 నుంచే నూతన పన్నుల వ్యవస్థ ఛలామణిలోకి రానుండడం అధికారిక యంత్రాంగానికి పెను సవాలుగా మారనుంది.

దీంతోపాటు, అంతర్జాతీయ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటే, దీర్ఘకాలంలో జీఎస్‌టీ తప్పనిసరిగా కేంద్ర పన్నుల విధానంగానే ఉంటూ రెండు ప్రభుత్వ స్థాయిల్లోనే పన్ను విధింపు అంత సులభ సాధ్యం కాకపోవచ్చుని, పన్ను వసూలు వ్యయం అధికంగా ఉంటుందని, పన్ను వసూలులో సామరస్యత లోపించడంతో వచ్చే సమస్యల కారణంగానూ, స్థూల ఆర్థిక, పున:పంపిణీ విధానాలను చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వానికి ఉన్న పరిమితులను అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

ఇక వివిధ దేశాల అనుభవాలను చూస్తే, న్యూజీలాండ్‌లో మాత్రం అతి తక్కువ మినహాయింపులు ఉంటూ అత్యంత సమగ్రమైన జీఎస్‌టీ అమల్లో ఉంది. అయితే అలాంటి పరిస్థితులు భారత్‌లో సాధ్యం కాకపోవచ్చు. అదే సమయంలో, చిన్న తరహా పరిశ్రమల వృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం, ప్రాంతీయ అభివృద్ధి,

పరిపాలన సౌలభ్యం, సమాన అవకాశాల సృష్టి జరగాలంటే ఇలాంటి రాజకీయపరమైన ఒత్తిడిల కారణంగా పెరిగే మినహాయింపులను మాత్రం తగ్గించుకోవడం మాత్రం ఎంతో ముఖ్యమైన అంశంగా గుర్తించాలి.

ఇప్పటి వరకు నేర్చుకున్న పాఠాల నుంచి జీఎస్‌టీ అమలు అన్నది రాజకీయ పార్టీల, వ్యాపార, వాణిజ్య సమూహాలా, సాధారణ ప్రజానీకానికి అత్యంత ఆమోదయోగ్యంగా ఉండడం అంత సులభం కాదని అర్థమవుతోంది. అయితే ముందస్తు ప్రణాళిక, పారిశ్రామికవేత్తలకు తగినంత సమయం ఇవ్వడం, వ్యాపార, అధికార యంత్రాంగాల మధ్య నిరంతర చర్చలు, జీఎస్‌టీ అమలుపై పారిశ్రామిక రంగంతో నిరంతర సంప్రదింపులు, హేతుబద్ధమైన పన్ను రేటు, సకాలంలో చట్టపరమైన దస్త్రాల విడుదల వంటి చర్యల కారణంగా చాలా దేశాల్లో జీఎస్‌టీ అమలు తేలికగా జరిగింది. ఇక చెప్పాలంటే, ప్రారంభం దశలో బాలారిష్టాలను పక్కన పెడితే పన్ను వసూలు చేయడంలో జీఎస్‌టీ ఒక చక్కటి సాధనంగా ప్రపంచవ్యాప్తంగా రుజువైంది.

**నిర్వహణా సమస్యలు:**

ఇప్పుడు రాజ్యాంగ సవరణ వంటి అతి పెద్ద అడ్డంకిని దాటడడంతో ఏప్రిల్ 1, 2017 నుంచి జీఎస్‌టీని అమలు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించడంతో నూతన పన్ను వ్యవస్థను సజావుగా అమలు చేయడంలో ఎదురయ్యే నిర్వహణ సమస్యలే ఇప్పుడు సవాలుగా నిలుస్తున్నాయి. దీనికి సంబంధించి పరిష్కరించాల్సిన అంశాలు అనేకం ఉన్నాయి. జీఎస్‌టీ అన్నది ఒక చారిత్రాత్మక చట్టమని నిస్సందేహంగా చెప్పుకోవాలి. అయితే ప్రస్తుతం దేశంలో ఉన్న సంక్లిష్ట పన్ను వ్యవస్థ నేపథ్యంలో జీఎస్‌టీని అమలు చేయడం అన్నది అనేకమైన పెను సవాళ్లతో కూడుకున్నది. రెండు ప్రధాన సవాళ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సి ఉంది. రెవెన్యూ–న్యూట్రల్ రేట్ (ఆర్ఎన్ఆర్), జీఎస్‌టీ విధింపు పరిమితిని నిర్ణయించాలి. ఆర్ఎన్ఆర్ ద్వారా పన్ను మినహాయింపులు ఇచ్చినా ప్రభుత్వ పన్ను ఆదాయం ఏ మాత్రం తగ్గకుండా ఉంటుంది. అదే విధంగా తగిన రీతిలో పరిమితులను విధించడం కూడా ముఖ్యమైందే. ఎందుకంటే దేశంలోని చిరు వ్యాపారులపై పన్ను భారం పడకుండా చూడడం చాలా ముఖ్యమైంది.

ఏప్రిల్ 1, 2017 నుంచి అమల్లోకి రానున్న జీఎస్‌టీ విషయంలో మరికొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. జీఎస్‌టీని అమలు చేయడానికి ఇప్పుడున్న ఆదాయ పన్ను వేదికలను మార్చాల్సి ఉంటుంది. సమగ్ర జీఎస్‌టీగా, కేంద్ర జీఎస్‌టీగా, రాష్ట్రాల జీఎస్‌టీగా మూడు స్థాయిలో అమలు కానున్న సంక్లిష్ట జీఎస్‌టీ వ్యవస్థ కోసం ప్రత్యేక అధికార యంత్రాంగాన్ని రూపొందించుకోవాలి. పన్ను తకరారు విధానాలు, పద్ధతులను సరళీకృతం చేయాల్సి ఉంటుంది. జాతీయ స్థాయిలో జీఎస్‌టీ అమలుకి ఏకీకృత పన్ను వివాదాల పరిష్కృత వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఇక జీఎస్‌టీ అమలుకి శరవేగంగా పనిచేసే ఆదాయ పన్ను వసూలు యంత్రాంగం సృష్టి కూడా అతి పెద్ద సమస్యగానే చెప్పుకోవాలి. ప్రభుత్వం ఇప్పటికే సరుకులు, సేవల పన్ను నెట్‌వర్క్ (జీఎస్‌టీఎన్)ని ఏర్పాటు చేసుకుంది. రిటర్న్ ఫైలింగ్, పన్ను చెల్లింపులు, ఐజీఎస్‌టీ పరిష్కార వ్యవస్థలను ఏర్పాటు చేశారు. అయితే మెరుపు వేగంత పని చేసే ఐటీ వ్యవస్థ జీఎస్‌టీకి వెన్నుముకలా పనిచేస్తుంది. బ్యాంకింగ్ వ్యవస్థను మెరుగు పర్చడం, ఆదాయ పన్ను రంగంలో పనిచేసే నిపుణులకు విస్తృతమైన శిక్షణ ఇవ్వడం, జీఎస్‌టీ రేటును నిర్ణయించడం, తక్కువ ఆదాయం ఉన్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడే యంత్రాంగం రూపొందించడం, కేంద్ర, రాష్ట్రాల వర్తమాన, భవిష్యత్ పన్ను ఆదాయాల మధ్య సమతుల్యత సాధించడం వంటి సవాళ్లను పరిష్కరించాల్సి ఉంది.

మొట్టమొదటిసారిగా, జీఎస్‌టీ బిల్లును రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒకే తాటిపైకి వచ్చి ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఇది కేవలం ఒక పరిక్వత చర్యగానే కాకుండా ప్రభుత్వం సాధించిన విజయంగా చూడాలి. జీఎస్‌టీని ప్రపంచంలోనే అత్యంత సంక్లిష్టమైన పన్ను విధానంగా అభివర్ణిస్తే, అందులో 75 లక్షల వ్యాపారాలు నమోదవుతాయి, చెల్లింపులు జరుగుతాయి, జీఎస్‌టీ పోర్టల్‌లో రిటర్న్ ఫైలింగ్ జరుగుతుంది. నేటి కూడా వాణిజ్యానికి జీఎస్‌టీ ఒక పెద్ద ఉపశమనంగానే చెప్పాలి. దేశంలో పన్ను చెల్లింపులు, మినహాయింపులు, పన్ను వసూలు చేసే వ్యయం, వ్యవస్థలోని అనేక పొరల కారణంగా జీఎస్‌టీ మొత్తంగా పన్ను వ్యవస్థనే సరళీకృతం చేయనుంది. స్థూలంగా ఒక్క మాటలో చెప్పాలంటే, ఇది అత్యంత అవసరమైన చారిత్రాత్మక సంస్కరణ! ■


# యోజన

**యోజన** డిసెంబర్, 2016 సంచిక **"అభివృద్ధికే విజ్ఞానశాస్త్రం"** అంశంపై వెలువడుతుంది. **యోజన** (తెలుగు) మాసపత్రిక చందా వివరాలకు, www.Bharatkosh.gov.in చూడవచ్చు. చిరునామా మార్పు, పత్రిక అందకపోవడం వంటి అంశాలకు 040–27546312 / 13 / 14 నెంబర్లను సంప్రదించవచ్చు.

**– సీనియర్ ఎడిటర్**

అప్రకటిత సంపద

విశిష్ట వ్యాసం

# నల్లధనంపై యుద్ధం ప్రకటించిన కేంద్రం




**ఐడీఎస్ పథకం ద్వారా కేంద్రం సుమారు రూ.30 వేల కోట్ల మేర పన్నుల రూపేణా ఆదాయాన్ని కూడగట్టింది. అంతేకాదు దేశవ్యాప్తంగా సుమారు రూ.65250 కోట్లను ఐడీఎస్ పథకం ద్వారా ప్రకటించారు. ఈ ప్రకటించిన మొత్తంలో 45 శాతం ప్రభుత్వానికి పన్నుగా స్వీకరించనుంది. అయితే ప్రస్తుతం దేశంలో ఉన్న అప్రకటిత ఆస్తుల్లో ఐడీఎస్ ద్వారా బయటపడ్డది చాలా స్వల్పమనే చెప్పవచ్చు. వాస్తవానికి నూట ఇరవై కోట్ల దేశ జనాభాలో కేవలం 5 శాతం మంది లేదా 5.43 కోట్ల మంది మాత్రమే వ్యక్తిగత పన్నుచెల్లింపు దారులుగా ఉన్నారు.**

సెప్టెంబర్ 30, 2016 అర్ధరాత్రి వరకూ ఆదాయపన్ను శాఖ కార్యాలయాలు దేశవ్యాప్తంగా పనిచేశాయి. ఆఫీసర్లు సాయంకాలం దాటి అర్ధరాత్రి అయినప్పటికీ ఇళ్లకు వెళ్లకుండా ఆఫీసుల్లోనే ఉన్నారు. అందుకు కారణం లేకపోలేదు. లెక్కల్లోకి రాని సంపదను ప్రకటించుకునే స్వచ్ఛంద ఆదాయ వెల్లడి పథకం (ఐడీఎస్) చివరి రోజు కావడంతో దేశవ్యాప్తంగా సుమారు 64,275 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. గడువు ముగిసేందుకు చివరి రెండు గంటల ముందు కూడా నల్లధనం డిక్లేర్ చేసుకునేందుకు ఆదాయపన్ను కార్యాలయాల ముందు క్యూ కట్టారు. అంతేకాదు ఆన్ లైన్‌లో సైతం డిక్లేర్ చేసుకునే అవకాశం కల్పించడంతో చివరి నిమిషం వరకూ ఐడీఎస్ పథకం ద్వారా ఖాతాల్లో లేని డబ్బును ప్రకటించేందుకు ప్రజలు ఆసక్తి చూపించారు. కేంద్రప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉన్న అప్రకటిత సంపదను ఆర్థిక వ్యవస్థలోకి తెచ్చేందుకు చేపట్టిన బృహత్తర కార్యక్రమమే స్వచ్ఛంద ఆదాయ వెల్లడి పథకం (ఐడీఎస్) ఈ నెల జూన్ ఒకటి నుంచి నాలుగు నెలల పాటు ఈ పథకం అమల్లోకి వచ్చింది. ఈ పథకం ద్వారా అప్రకటిత సంపదను ప్రభుత్వానికి వెల్లడి చేయడం ద్వారా వారంతా భవిష్యత్తులో మరే ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని కేంద్రం భరోసా ఇచ్చింది. దీంతో పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఆస్తులు వెల్లడించేందుకు పౌరులు ఆసక్తి చూపించారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని అప్రకటిత ఆస్తులపై యుద్ధప్రాతిపదికన చర్యలు మొదలు పెట్టింది. అందుకోసం ఆదాయ పన్నుచట్టంతో పాటు ఆస్తి చట్టం, బినామీ చట్టాలను అమల్లోకి తెచ్చింది. ఐడీఎస్ పథకం ద్వారా కేంద్రం సుమారు రూ.30 వేల కోట్ల మేర పన్నుల రూపేణా ఆదాయాన్ని కూడగట్టింది. అంతేకాదు దేశవ్యాప్తంగా సుమారు రూ.65250 కోట్లను ఐడీఎస్ పథకం ద్వారా ప్రకటించారు. ఈ ప్రకటించిన మొత్తంలో 45 శాతం ప్రభుత్వానికి పన్నుగా స్వీకరించనుంది. అయితే ప్రస్తుతం దేశంలో ఉన్న అప్రకటిత ఆస్తుల్లో ఐడీఎస్ ద్వారా బయటపడ్డది చాలా స్వల్పమనే చెప్పవచ్చు. సెప్టెంబర్ 30 తర్వాత నల్ల ధన కుబేరులపై కఠిన చర్యలుంటాయని ప్రధాని మోదీ కఠినమైన హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఐడీఎస్ పథకం కొంతమేర విజయవంతం అయ్యిందనే చెప్పవచ్చు.

వాస్తవానికి నూట ఇరవై కోట్ల దేశ జనాభాలో కేవలం 5 శాతం మంది లేదా 5.43 కోట్ల మంది మాత్రమే వ్యక్తిగత పన్నుచెల్లింపు దారులుగా ఉన్నారు. పన్ను ఎగవేతదారుల వల్ల నిజాయితీగా పన్ను చెల్లించేవారు ఇబ్బందులకు గురి అవుతున్నారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ

**దిలాషా సేథ్,** స్పెషల్ కరస్పాండెంట్, బిజినెస్ స్టాండర్డ్
E-mail: dilashaseth@gmail.com

రెండు ట్రిలియన్ డాలర్లు కాగా అందులో సుమారు 20 శాతం నుంచి 70 శాతం వరకూ అనధీకృతంగా ఉందని వివిధ అధ్యయనాల ద్వారా అంచనాలు వెలువడ్డాయి. అలాగే స్విస్ ప్రభుత్వం 2010 చివరి నాటికి భారతీయులకు చెందిన సుమారు రూ. 9500 కోట్ల రూపాయలు తమ ఖాతాల్లో ఉన్నాయని బట్టబయలు చేసింది. ప్రత్యక్ష పన్నుల ద్వారా 8 లక్షల కోట్ల ఆదాయం వస్తుండగా అందులో చాలా వరకూ కార్పోరేట్ టాక్స్ వసూళ్ల నుంచే ఎక్కువ శాతం వెలువడుతోంది. ఇందులో 60 శాతం పన్ను ఆదాయం కార్పోరేట్ టాక్స్ భాగం కాగా, మిగతా 40 శాతం ఆదాయ పన్ను నుంచి వసూలు అవుతోంది. ఇదిలా ఉంటే మొత్తం దేశంలో సుమారు 25 కోట్ల మందికి పాన్ కార్డులు ఉండగా వారిలో కేవలం 5.43 కోట్ల మంది మాత్రమే ఆదాయపన్ను చెల్లిస్తున్నారు. మరోవైపు ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు దేశంలోనూ, విదేశాల్లోనూ ఉన్న నల్లధనాన్ని వెలికి తీసేందుకు కఠినచర్యలు అవలంబిస్తామని ముందుగానే చెప్పింది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నల్లధనాన్ని వెలికితీసేందుకు ఒక ప్రణాళిక ప్రకారం దశల వారీగా ముందుకు వెళుతోంది. అలాగే రూ.2 లక్షలకు మించిన ఏ లావాదేవీ అయినా సరే పాన్ నెంబర్‌ను జత చేయడం కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. అలాగే పలు దేశాలతో నల్లధనం వెలికితీతలో భాగంగా ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకునేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం మొగ్గు చూపింది. అలాగే పన్ను చెల్లింపు విధానంలోనూ సంస్కరణలు తేవడంలో భాగంగా ఏకీకృత పన్ను విధానమైన జీఎస్‌టీ (వస్తు సేవల పన్ను) ని కేంద్ర ప్రభుత్వం త్వరలోనే అమల్లోకి తేనుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ విధానం ద్వారా పన్ను చెల్లింపులో ఉన్న సంక్లిష్టతలు దూరం కానున్నాయి.

### పన్ను ఎగవేతదారులపై కఠిన చర్యలు

కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం సుమారు రూ.16 వేల కోట్ల మేర సొమ్మును పలు కఠినమైన చర్యల ద్వారా రాబట్టింది. ముఖ్యంగా అందులో మూడో పార్టీ ద్వారా అందిన సమాచారం మేరకు, అలాగే పాన్ నెంబర్ ఆధారిత లావాదేవీల ద్వారా కేంద్రం ఈ సొమ్మును రాబట్టింది. ఇక పన్నుల ద్వారా లభించే ఆదాయంలో సుమారు 92 శాతం టీడీఎస్; ముందస్తు పన్ను చెల్లింపులు, ఇతరత్రా పన్ను చెల్లింపుల ద్వారా లభిస్తుంది. ఇక మిగిలిన ఎనిమిది శాతం మాత్రం కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఆదాయం లభిస్తోంది. ముఖ్యంగా ఐటీ పరిజ్ఞానం ఉపయోగించడం ద్వారా ఆన్‌లైన్ ద్వారా పన్ను ఎగవేత దారులను గుర్తించడం సులభమవుతోంది. ఇటీవలే ఎల్అండ్ టీ ఇన్ఫోటెక్ సహకారంతో 'ప్రాజెక్ట్ ఇన్‌సైట్' అనే కార్యక్రమం ద్వారా పాన్ నెంబర్ ఆధారంగా సమాచారాన్ని ఏకీకృతం చేసే అవకాశం కలిగింది. పాన్ నెంబర్ ఆధారంగా వ్యక్తులు చేసే లావాదేవీలపై ఆదాయపన్ను శాఖ పర్యవేక్షణ చేసే అవకాశం కలిగింది. అలాగే, పాన్ నెంబర్ ఆధారంగా ఏర్పాటు చేసిన డేటాబేస్ ద్వారా పన్ను ఎగవేత దారులపై కఠినచర్యలు తీసుకునే అవకాశం కలిగింది. ఈ ప్రాజెక్టును సఫలీకృతం చేసేందుకు పలు కేంద్ర ప్రభుత్వ విభాగాలు పనిచేస్తున్నాయి. అందులో ముఖ్యంగా కేంద్ర ప్రత్యక్ష పన్నుల విభాగం (సీబీడీటీ) సహా కేంద్ర నిఘావిభాగం (ఐబీ) ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నాయి.

వార్షిక చెల్లింపుల సమాచారం (యాన్యువల్ ఇన్ఫర్మేషన్ రిటర్న్)లో రూ. 10 లక్షలు అంత కన్నా ఎక్కువగా బ్యాంకులో డిపాజిట్‌లను తెలపడం, బ్యాంకులు జారీ చేసిన క్రెడిట్ కార్డుల వివరాలను పొందుపరచడం, రూ.2 లక్షలకు పైబడిన మ్యూచువల్ ఫండ్స్ వివరాలు తెలపడం, రూ.5 లక్షలు అంతకు పైబడిన షేర్లు, బాండ్లు లావాదేవీలు, 30 లక్షలు దాటిన ఆస్తుల కొనుగోలు లావాదేవీలను తప్పనిసరిగా పొందుపరచాల్సి ఉంది.

### ఆదాయపన్ను శాఖ విస్తరణ :

గడిచిన రెండున్నర ఏళ్లలో ఐటీ శాఖ జరిపి సోదాలు, జప్తుల ద్వారా సుమారు రూ. 1,986 కోట్ల ఆదాయం లభించగా, సుమారు రూ. 56,378.కోట్ల లెక్కల్లోకి రాని సొమ్మును గుర్తించారు. అయితే ఈ సోదాల్లో ఎక్కువగా వైద్య, విద్యారంగంలోనే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఐడీఎస్ పథకం మొదలైనప్పుడు పన్ను ఎగవేతదారులపై నిఘా ఉంచిన సీబీడీటీ సుమారు ఏడు లక్షల మందికి ముందుగానే లేఖల ద్వారా ఆస్తులను వెల్లడి చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని హెచ్చరించింది. సుమారు 90 లక్షల మందికి పైగా పాన్ నెంబర్ రహిత ఆర్థిక లావాదేవీలను గుర్తించిన సీబీడీటీ ఎంపిక చేసిన వారికి లేఖల ద్వారా హెచ్చరికలు జారీ చేసింది. ప్రధాని నరేంద్రమోడీ సీబీడీటీ అధికారులను ఉద్దేశించిన ప్రసంగిస్తూ 42,000 మంది పన్ను అధికారులు ప్రత్యక్ష పన్నుల వసూలును వేగవంతం చేస్తే, మరింత సంపద అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

### నల్లధనం నియంత్రణకు సిట్ ఏర్పాటు

కేంద్రప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు ద్వారా నల్లధనం నియంత్రణకు పలు చర్యలు చేపట్టింది. జస్టిస్ ఎంబీ షా అధ్యక్షతన ఏర్పడిన ఈ కమిటీ పలు సిఫార్సులు చేసింది. అందులో ప్రధానంగా రూ. 3 లక్షలకు పైబడిన లావాదేవీలన్నింటిపై నిషేధం విధించాలని సిఫార్సు చేసింది. అలాగే ఒక వ్యక్తి చేసుకోవాల్సిన నగదు నిల్వలపై పరిమితి రూ. 15 లక్షలు మాత్రమే ఉండాలని సిఫార్సు చేసింది. నగదు పరిమితి కలిగి ఉండటం ద్వారా విపణిలో నగదు చెలామణి పెరిగి ఆర్థిక వ్యవస్థ సుసంపన్నం అవుతుందని సిట్ అభిప్రాయపడింది. అలాగే పరిమితికి మించిన నగదు కలిగి ఉండాలంటే మాత్రం

ఖచ్చితంగా సీబీడీటీ అనుమతి తీసుకోవాల్సిందేనని సూచనల్లో పేర్కొంది. అలాగే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవడంతో పాటు, రెవెన్యూ శాఖతో సంప్రదింపులు చేసుకొని, దేశంలోని ఎగుమతులు, దిగుమతుల ద్వారా వచ్చే విదేశీ మారక లావాదేవీలపై సమాచారాన్ని దర్యాప్తు సంస్థలతో పంచుకోవాలని సూచన చేసింది. తద్వారా దేశంలో చట్టవ్యతిరేకంగా కొనసాగుతున్న ధన ప్రవాహానికి అడ్డుకట్ట వేయవచ్చని తెలిపింది. అలాగే ఆర్బీఐ పలు దర్యాప్తు సంస్థలైన రెవెన్యూ ఇంటెలిజెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) వంటి వాటితో కలిసి సమాచారాన్ని పంచుకునేలా ఒక డేటాబేస్ ఏర్పాటు చేసుకోవాలని సైతం సిట్ సూచించింది.

## విదేశీ ఖాతాలపై చర్యలు

విదేశాల్లో కొనసాగుతున్న నల్లధనం ఖాతాలపై సైతం కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ప్రధానంగా ఇండో యూఎస్ ఫారిన్ అకౌంట్ టాక్స్ కాంప్లియన్స్ యాక్ట్ (ఫట్కా) ఒప్పందం ద్వారా అమెరికాలోని బ్యాంకు ఖాతాల్లో మూలుగుతున్న నల్లధనానికి సంబంధించిన సమాచారాన్ని పంచుకునేలా వీలుకలిగింది. అలాగే ఆటోమేటిక్ ఎక్స్‌చేంజి ఆఫ్ ఇన్ఫర్మేషన్ (ఏఈఓఐ) ద్వారా పలు దేశాల్లోకి కొనసాగుతున్న నల్లధనం ఖాతాల సమాచారాన్ని పంచుకునే వీలు కలిగింది. 2017 నుంచి అమల్లోకి రానున్న ఏఈఓఐ వ్యవస్థ ద్వారా నల్లధనం ప్రవాహంపై నిఘా ఏర్పాటు చేసే అవకాశం దక్కింది. గతంలో హెచ్ఎస్‌బీసీ బ్యాంకులో గుర్తించిన రూ.8000 కోట్ల నల్లధనంపై దర్యాప్తు జరిపి 175 కేసులు గుర్తించి 164 మందిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. అలాగే ఇటీవలే బయట పడిన పనామా పేపర్స్‌లీక్ ద్వారా విదేశీ ఖాతాల్లోని రూ.5వేల కోట్లకు సంబంధించి 55 మందికి కేసులు నమోదు చేశారు. అలాగే పనామా పేపర్స్‌లో లభించిన సుమారు 250 ఆధారాలపై దర్యాప్తు కొనసాగుతోంది. దీంతో పాటు కేంద్రం అవలంబించిన పలు చర్యల ద్వారా 2015నాటికి రూ.4147 కోట్ల నల్లధనాన్ని గుర్తించారు. ఈ మొత్తంపై 60శాతం పన్ను వసూలు చేయడం ద్వారా రూ. 2448 కోట్ల ఆదాయం లభించింది. అలాగే సిట్ సైతం నల్లధనం నియంత్రణ చట్టంలో పలు మార్పులు చేయాలని సూచించింది. ముఖ్యంగా విదేశాల్లో ఆస్తుల కొనుగోళ్లకు సంబంధించి ఆదాయపన్ను శాఖలోని న్యాయ విభాగం అనుమతి తప్పనిసరి చేయాలని సూచనలు చేసింది. విదేశాల్లో ఖాతాలు, ఆస్తుల కొనుగోళ్లకు సంబంధించి ఆర్‌బీఐ అనుమతి ఉన్నప్పటికీ ఆదాయపన్ను శాఖ అనుమతి సైతం తీసుకోవాల్సిందేనని తప్పనిసరి చేసింది.

## డీటీఏఏ ఒప్పందాల పునః పరిశీలన

పలు దేశాల్లోని ఖాతాల్లో డబ్బు దాచుకున్నప్పుడు ఆయా దేశాల్లో పన్ను తక్కువ ఉండటం, లేదా అసలు పన్ను విధించకపోవడం వంటి సౌలభ్యాలు కల్పిస్తుంటాయి. ఈ వెసులుబాటును ఉపయోగించుకొని మన దేశంలోని పలువురు విదేశాల్లో ఖాతాల్లో నల్లధనాన్ని దాచుకుంటున్నారు. ఈ వెసులుబాటును దూరం చేసేలా పలు దేశాలతో భారత్ డీటీఏఏ ఒప్పందాలు చేసుకోంది. డబుల్ టాక్సేషన్ అవాయిడెన్స్ అగ్రిమెంట్ల ద్వారా ఆయాదేశాలు మనదేశం నుంచి వచ్చే నగదు ఖాతాలపై రెండింతల టాక్స్ విధించే అవకాశం ఉంది. ఇటీవలే మనదేశం మారిషస్, సైప్రస్, సింగపూర్ దేశాలతో డీటీఏఏ ఒప్పందాలను చేసుకొంది.

గత ఏప్రిల్ నుంచి మారిషస్‌తో మన దేశం డీటీఏఏ ఒప్పందాల్లో పలు మార్పులు చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మారిషస్ నుంచి వచ్చే నిధుల ప్రవాహానికి అడ్డుకట్ట వేసేందుకు ఈ చర్యలు తోడ్పడనున్నాయి. అలాగే సింగపూర్‌తో ఒప్పందం ద్వారా రెండు దేశాలు నల్లధనం నిరోధంపై దృష్టి సారించాయి. డీటీఏఏ ఒప్పందాల్లో భాగంగా భారత్ సుమారు 94 దేశాలతో ఒప్పందాలు చేసుకుంది. ముఖ్యంగా పన్ను రహిత దేశాలతో సైతం భారత్ ఒప్పందాలు కుదుర్చుకుంది. సుమారు 30 దేశాలు రెండు పన్నుల విధానాన్ని అమలు చేయడానికి ఒప్పుకున్నాయి.

## బినామీ లావాదేవీల చట్టం..

దేశంలోని బినామీ లావాదేవీలపై గత ఆగస్టులో పార్లమెంటులో చట్టం చేశారు. ఈ చట్టం ప్రకారం ఇతరుల పేర్లపై ఆస్తులు కలిగి ఉండటాన్ని నిరోధించేలా చర్యలను కఠినతరం చేసింది. ముఖ్యంగా బినామీల పేరిట ఆస్తులను కలిగి ఉండడాన్ని నేరంగా పరిగణించేందుకు ఈ చట్టం వెసులుబాటు కలిగించింది. బినామీ అనే అర్థాన్ని సైతం స్పష్టంగా చట్టం పేర్కొంది. ముఖ్యంగా బినామీల పేరిట ఆస్తులు కలిగి ఉండటం, అలాగే నగదు కలిగి ఉండటం కూడా చట్ట వ్యతిరేకమైన చర్యగా పేర్కొన్నారు. ఈ బినామీ నిరోధక చట్టం ఉల్లంఘిస్తే భారీఎత్తున జరిమానా, అలాగే ఏడు సంవత్సరాల ఖైదు విధించనున్నారు. అలాగే బినామీ ఆస్తులకు 25 శాతానికి పైగా జరిమానా విధించే అవకాశం కలిగింది. అలాగే ఆస్తుల గురించి తప్పుడు సమాచారం అందిస్తే ఆరు నెలల ఖైదు, అలాగే ఆస్తిలో పదిశాతం జరిమానాగా విధించే అవకాశం ఉంది.

## నల్లధనం నిరోధం దిశగా..

ప్రపంచంలోని అన్ని దేశాలు నల్లధనం నిరోధానికై చర్యలు తీసుకుంటున్నాయి. సమాచార మార్పిడి ద్వారా పన్ను చట్టాలను కఠిన తరం చేయడం ద్వారా నల్లధనం నిరోధానికై చర్యలు తీసుకునే వెసులుబాటు ఏర్పడింది. అలాగే దేశంలో నగదు రహిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడం ద్వారా సైతం నల్లధనాన్ని అరికట్టవచ్చు. ముఖ్యంగా ప్లాస్టిక్, డిజిటల్ మనీ వినియోగం ద్వారా సైతం ఆర్థిక వ్యవస్థ గాడిలో పెట్టే అవకాశం ఉంది. ఈ చర్యల ద్వారా ఆర్థిక వ్యవస్థలో నల్లధనాన్ని నియంత్రించవచ్చు. ■



# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్య శర్మ

1. 17వ నాన్ ఎలైనేడ్ సమ్మిట్ (అలీనోద్యమ సమావేశం) ఎక్కడ నిర్వహించారు?
   ఎ) బ్రిజౌని  బి) మార్గరీటా, వెనెజులా
   సి) బాండుంగ్  సి) బెల్‌గ్రేడ్
2. GST కౌన్సిల్ ఛైర్మెన్ ఎవరు?
   ఎ) అరుణ్ జైట్లీ, కేంద్ర ఆర్థిక మంత్రి.
   బి) అభిషేక్ మిశ్ర
   సి) U.K. సిన్హా  డి) R. గాంధి
3. USA అధ్యక్షుడి ఎన్నికలో పాల్గొనే 538 ఎలక్టోరల్ కాలేజ్ ఓట్లలో, అధ్యక్షుడిగా గెలవాలంటే ఎన్ని ఓట్లు రావాలి?
   ఎ) 146  బి) 270  సి) 98  డి) 400
4. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ & రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (EPTRI) ఎక్కడుంది?
   ఎ) హైదరాబాద్  బి) న్యూఢిల్లీ
   సి) ముంబాయ్  డి) నాగపూర్
5. తెలంగాణలోని అసిఫాబాద్ ప్రాచీన వైభవం ఏమిటి?
   ఎ) 1905లో జిల్లా కేంద్రంగా ఉండేది.
   బి) 1913లోనూ, 1941లోనూ జిల్లా కేంద్రంగా పనిచేసేది.
   సి) హైదరాబాద్ నిజాం పాలనాకాలంలో దీని పరిధి మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా, 'రాజురా' వరకు ఉండేది.
   డి) పైవన్నీ (అసిఫాబాద్‌ను, కుమరంభీం జిల్లా అంటున్నారు).
6. GSAT-19E, ఉపగ్రహాన్ని, ఇస్రో ఎక్కడ నుండి ప్రయోగించదల్చింది?
   ఎ) కౌరు, ఫ్రెంచ్‌గయానా  బి) శ్రీహరికోట
   సి) బైకనూర్  డి) కేప్ కానరవాల్
7. 'కూండుక్కు వెలియెమ్' (అవుట్‌సైడ్ ది కేజ్) అనే పుస్తక రచయిత ఎవరు?
   ఎ) అరుంధతీరాయ్  బి) N.పన్నీర్ సెల్వం
   సి) J. K. రౌలింగ్  డి) అనిబీసెంట్
8. కొత్త UN సెక్రటరీ జనరల్‌గా ఎవరు ఎంపికయ్యారు?
   ఎ) యు. థాంట్
   బి) ఆంటోనియో గట రెస్ (పొర్చుగల్)
   సి) కోఫీ అన్నన్  డి) లవ్ దయాజ్
9. UN సెక్యూరిటీ కౌన్సిల్ అధ్యక్షుడు ఎవరు?
   ఎ) విటలీ ఛర్కిన్  బి) ఆస్కార్ మార్టినెజ్
   బి) ఎమ్మాస్టోన్  సి) మార్గరెట్ ఛాన్
10. UTI మ్యూచ్యువల్ ఫండ్ (MF)ను ఎవరు ప్రమోట్ చేశారు?
    ఎ) SBI, LIC  బి) బ్యాంక్ ఆఫ్ బరోడా
    సి) పంజాబ్ నేషనల్ బ్యాంక్
    డి) పై నాలుగు సంస్థలు
11. 2016 నోబుల్ శాంతి బహుమతి ఎవరికిచ్చారు?
    ఎ) కొలంబియా అధ్యక్షుడు జువాన్ మాన్యుయేల్ శాంటోస్.
    బి) మలాలా యూసుఫ్‌జాయ్
    సి) ఆంగ్‌సాన్ సుయ్‌కీ
    డి) నెల్సన్ మండేలా
12. 2016 భౌతికశాస్త్ర నోబుల్ బహుమతి ఎవరికి ఇచ్చారు?
    ఎ) డేవిడ్ జె. థౌలెస్
    బి) ఎఫ్. డంకన్, యం. హల్డానే
    సి) జె. మైకేల్ కోస్టర్‌లిజ్
    డి) పై ముగ్గురూ (బ్రిటన్ దేశంలో జన్మించిన వారే)
13. 2016 జాన్ ఎఫ్. రిఛార్డ్స్ ప్రైజ్ ఎవరికిచ్చారు?
    ఎ) ఆంద్రీ కోన్‌ఛలోవ్‌స్కీ
    బి) నయన్ జోత్ లాహిరి (అశోక ఇన్ ఏన్షియంట్ ఇండియా అనే పుస్తకం రాసింది)
    సి) అబ్దుల్ ఫత్తా అల్ సి సి
    డి) ఒలాఫ్‌కారో (Olaf Caroe)
14. 2016 రసాయన శాస్త్ర నోబుల్ బహుమతి ఎవరికిచ్చారు?
    ఎ) జీన్‌పియరీ సావేజ్
    బి) జె. ఫ్రేజర్ స్టొడ్డార్ట్
    సి) బెర్నార్డ్ ఫెరింగా  డి) పై ముగ్గురికి
15. 'ఛాబా' టైఫూన్ (తుఫాన్ వంటిది) ఏ దేశంలో వచ్చింది?
    ఎ) దక్షిణ కొరియా  బి) జర్మనీ
    సి) ఫ్రాన్స్  డి) బ్రెజిల్
16. 2016 సంవత్సరపు వైద్య శాస్త్ర నోబుల్ బహుమతి ఎవరికిచ్చారు?
    ఎ) రొనాల్డ్‌రాస్
    బి) యోషినోరిఒహ్‌సూమి
    సి) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
    డి) ఎస్. చంద్రశేఖర్
17. "ఆటో ఫేజీ" అంటే ఏమిటి? వివరాలేవి?
    ఎ) దెబ్బతిన్న జీవకణాలను, తామే తినెయ్యటం
    బి) గ్రీకు భాషలో 'ఆటో ఫేజి' అంటే "సెల్ఫ్ ఈటింగ్".
    సి) 'డి డ్యూవ్' (De Duve) అనే శాస్త్ర వేత్త 'ఆటో ఫేజి' అనే పదాన్ని సృష్టించాడు.
    డి) పైవన్నీ.
18. కావేరి బేసిన్ ఏరియా 80,000 చ.కి.మీటర్లు దీనికి సంబంధిచిన రిజర్వాయర్లు ఏవి?
    ఎ) హేమావతి, హరాంగి, కృష్ణరాజ్‌సాగర్, కాబని (ఇవి కర్ణాటకలో ఉన్నాయి.)
    బి) మెట్టూర్ డ్యాం (తమిళనాడు)
    సి) లోయర్ భవాని డ్యాం & అమరావతి (తమిళనాడు)
    డి) పైవన్నీ
19. ఇటీవల వార్తల్లో ఉన్న FARC కొలంబియా అధినేత ఎవరు? వివరాలేవి?
    ఎ) రోడ్రిగోలండనో (ఎలియాస్) టిమెలియన్, టిమోఛంకో, జిమనెజ్.
    బి) రివల్యూషనరీ ఆర్మ్‌డ ఫోర్సెస్ ఆఫ్ కొలంబియా.
    సి) 52 సం॥ల సివిల్‌వార్‌కి చరమగీతం పాడింది.
    డి) పైవన్నీ.
20. ఇండియా–పాకిస్తాన్ 3,323 కి.మీ. మధ్యగల లైన్ ఆఫ్ కంట్రోల్‌ను పూర్తిగా 'సీల్' ఎప్పటికి చేస్తారు?
    ఎ) 2016  బి) డిసెంబర్, 2018
    సి) 2020  డి) 2022
21. 'ఆవాల' పంట వివరాలేవి?
    ఎ) భారతదేశ ప్రధాన శీతాకాల పంట (అక్టోబర్–నవంబర్ మాసాలలో వేస్తారు).
    బి) హెర్బిసైడ్ టాలరెంట్ (HT) ఆవాల విత్తనాలు ఇటీవల అభివృద్ధి చేశారు.
    సి) ఆవాల నుండి, వంటనూనె తీస్తారు.
    డి) పైవన్నీ.
22. హరికేన్ మాథ్యూ (Mathew) ఇటీవల ఏ దేశంలో వినాశనం సృష్టించింది?
    ఎ) హైతీ  బి) ఫిలిప్పైన్స్
    సి) జపాన్  డి) ఇండోనేషియా
23. OPEC(ఆర్గనైజేషన్ ఆఫ్ పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్) రోజుకి ఎన్ని మిలియన్ బారెళ్ళ క్రూడాయిల్ ఉత్పత్తి తగ్గించదల్చుకుంది?
    ఎ) 10  బి) 32.5 నుండి 33

సి) 40　　డి) 50

24. ఇండియా–పాకిస్తాన్ సరిహద్దులో (LOC) 'ఆపరేషన్ జింజర్' ఎప్పుడు నిర్వహించారు?
ఎ) 1999　　బి) 2011
సి) 1965　　డి) 1948

25. ఏ రాష్ట్రంలో కోపరేటివ్ సంఘాల ఎన్నికలలో పోటీచేయడానికి, 8వ తరగతి కనీస విద్యార్హత ఉండాలని నిబంధన పెట్టారు?
ఎ) చత్తీస్‌గఢ్　　బి) రాజస్థాన్
సి) జార్ఖండ్　　డి) ఉత్తరాఖండ్

26. ఇస్రో సెప్టెంబర్ 26, 2016న రాకెట్ ద్వారా పంపిన 8 ఉపగ్రహాలను, రెండు కక్ష్యలలో ప్రవేశ పెట్టింది. ఆ ఉపగ్రహాలు ఏవి?
ఎ) SCATSAT-1; PRATHAM & PISAT
బి) ALSATIN; 1B & 2B.
సి) NLS-19 & పాథ్ ఫైండర్–1
డి) పైవన్నీ

27. SCATSAT-1 వివరాలేవి?
ఎ) బరువు : 371 కిలోగ్రాములు
బి) ఇది పోలార్ సన్ సింక్రనస్ కక్ష్యలో 725 కిలోమీటర్ల ఎత్తులో ఉంటుంది.
సి) మ్యాపుల తయారీలో పనికొస్తుంది.
డి) పైవన్నీ.

28. ఇండస్ జల ఒప్పందం, 1960 వివరాలేవి?
ఎ) దీనిపై సెప్టెంబర్ 19, 1960 నాడు, పాకిస్తాన్, భారత్ సంతకాలు చేశాయి.
బి) ఈస్టర్న్ రివర్స్ : సట్లేజ్, బియాస్, రావి నదులు.
సి) వెస్టర్న్ రివర్స్ : ఇండస్, ఛీనాబ్, జీలం నదులు.
డి) పైవన్నీ (పైన తెలిపిన ఆయా దేశాలు, ఆయా నదుల నీటి వినియోగంపై అనియత హక్కు ఉంది).

29. WHO అధ్యయనం ప్రకారం 2012లో భారతదేశంలో ఆంబియంట్ ఎయిర్ పొల్యూషన్ (AAP) వలన 6,00,000 మంది మరణించారు. వాయు కాలుష్యానికి సంబంధించి ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
ఎ) PM: పార్టిక్యులేట్ మాటర్.
బి) CUPD: క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పిల్మనరీ డిసీజ్.
సి) NOX: నైట్రోజన్ ఆక్సైడ్స్.
డి) పైవన్నీ (ఈ విషయంలో తజికిస్తాన్ ప్రథమ స్థానంలో ఉంటే, భారత్ 8వ స్థానంలో ఉంది)

30. GSLV రాకెట్‌లో ఉండే సెమిక్రయోజెనిక్ ఇంజిన్ (Semi-Crayogenic Engine)లో ఇంధనంగా దేన్ని వాడతారు?
ఎ) ద్రవరూప హైడ్రోజన్
బి) స్పేస్ గ్రేడ్ కిరోసిన్
సి) సల్ఫర్　　డి) నైట్రోజన్

31. 'గుడ్‌గావ్' కొత్త పేరేది?
ఎ) గురుగ్రామ్　　బి) ద్రోణాచార్య గ్రామం
సి) అర్జున గ్రామం　డి) గువహతి

32. కోక్ బొరోక్ (Kok Borok) అనే భాష మాట్లాడేవారు ఎవరు ఎక్కడ నివశిస్తున్నారు? (వీరి లిపి (Script) కొలోమా)
ఎ) బోరోక్ ట్రైబ్, త్రిపుర　　బి) మైథిలి
సి) మగహి, భోజ్‌పురి　　డి) వజ్జిక & అంగిక

33. కేంద్ర ద్రవ్య విధాన మండలిలో (మానిటరీ పాలసీ కమిటీ) (MPC)లో ఎవరెవరున్నారు?
ఎ) ఊర్జిత్ పటేల్, RBI గవర్నర్, దీనికి ఛైర్మెన్‌గా వున్నారు.
బి) RBI నుండి, R. గాంధి & M.D. పాత్ర
సి) పామిదువా, ఛేతన్ ఘాటే, R. ఢోలికియా
డి) పై అందరూ.

34. బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు సమర్పించ దల్చింది?
ఎ) ఫిబ్రవరి 1, 2017.　　బి) ఫిబ్రవరి 28
సి) ఏప్రిల్ 1.　　డి)జూలై 1.

35. ఆర్టికల్ VIII, ఇండస్ వాటర్ ట్రియటి ప్రకారం పర్మనెంట్ ఇండస్ కమీషన్ ఎప్పుడు సమావేశం కావాలి?
ఎ) రెండేళ్ళకోసారి　బి) సంవత్సరానికోసారి
సి) మూడేళ్ళకోసారి　డి) ఇవేవికావు

36. భారతదేశ 500వ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ ఏక్కడ, ఏ స్టేడియంలో ఆడారు?
ఎ) కోల్‌కత్త – ఈడెన్ గార్డెన్
బి) బెంగూళూరు – చిన్నస్వామి స్టేడియం
సి) కాన్పూర్ – గ్రీన్ పార్క్
డి) చెన్నై – చేపాక్ స్టేడియం

37. భవానీ ద్వీపం ఎక్కడుంది?
ఎ) పుదుచ్చేరి.
బి) ప్రకాశం బారేజ్ దగ్గర, క్రిష్ణానదిలో విజయవాడ దగ్గర.
సి) కాకినాడ దగ్గర.
డి) అండమాన్ & నికోబార్

38. ఇండియా–పాకిస్తాన్ మధ్య బైలేటరల్ ట్రేడ్ (ద్వైపాక్షిక వాణిజ్యం) 2015–16లో ఎంత? (బిలియన్ డాలర్లలో)
ఎ) 2.61　　బి) 0.345
సి) 75　　డి) 28.3

39. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
ఎ) MFN : మోస్ట్ ఫేవర్డ్ నేషన్
బి) GATT : జనరల్ ఎగ్రిమెంట్ ఆన్ టారిఫ్స్ & ట్రేడ్
సి) DSB : డిస్‌ప్యూట్ సెటిల్‌మెంట్ బాడీ
డి) పైవన్నీ.

40. ఆంట్‌వెర్ప్ ఎక్కడుంది? వివరాలేవి?
ఎ) బెల్జియం
బి) 500 సంవత్సరాల క్రితం ఇక్కడ రివర్ పోర్ట్ ఏర్పాటు చేశారు.
సి) ఫ్రాన్స్‌లో ఉద్భవించిన షెల్డ్ నది, 350 కి.మీ. ప్రయాణించి 'నార్త్‌సీ'లో కలుస్తుంది.
డి) పైవన్నీ (ఆంట్‌వెర్ప్‌ని ప్రపంచ డైమండ్ సిటి అంటారు)

41. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
ఎ) నేషనల్ వాటర్ వే1 (NW1) : గంగానది
బి) నేషనల్ వాటర్ వే2(NW2) :బ్రహ్మపుత్రనది
సి) నేషనల్ వాటర్ వే3 (NW3) : బ్రాహ్మణినది (ఒడిశా).
డి) పైవన్నీ (జాతీయ జలమార్గాలు : నదులు)

42. 'హిమాంష్' ఎక్కడుంది? వివరాలేవి?
ఎ) హిమాలయాలలో, 13,500 అడుగుల ఎత్తులో ఉంది.
బి) గ్లేషియల్ రిసెర్చ్ ఫెసిలిటి 'స్పితి' లోయలో ఏర్పాటు చేశారు. స్పితిలోయ హిమాచల్ ప్రదేశ్‌లో ఉంది.
సి) నేషనల్ సెంటర్ ఫర్ అంటార్కిటిక్ & ఓషన్ రిసెర్చ్ (NCAOR) దీన్ని ఏర్పాటు చేసింది.
డి) పైవన్నీ.

43. రాజస్థాన్ రాష్ట్రం, పాకిస్తాన్‌తో 1,040 కి.మీ. పొడవున్న సరిహద్దు కలిగి ఉంది. ఈ సరిహద్దులో ఉన్న జిల్లాలు ఏవి?
ఎ) బార్మేడ్　　బి) జైసల్మేర్
సి) బికనీర్ & శ్రీ గంగానగర్
డి) పైవన్నీ

44. భారత రాజ్యాంగం 44వ సవరణతో వేటిని మార్పు చేశారు?
ఎ) ఆర్టికల్ 19 (1) (f).
బి) ఆర్టికల్ 31
సి) ఆస్థి హక్కును, నాన్–ఫండ్‌మెంటల్ హక్కుగా (ప్రాథమిక హక్కుకాదని) సవరించారు　　డి) పైవన్నీ.

45. HIV & AIDS (ప్రివెన్షన్ & కంట్రోల్) బిల్, 2014 వివరాలేవి?
ఎ) కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.
బి) దేశవ్యాప్తంగా ఉచితంగా 9,65,000 మంది ఎయిడ్స్‌కు చికిత్స పొందుతున్నారు. వీరిలో 53,400 పిల్లలున్నారు.
సి) గత సంవత్సరం అంచనా ప్రకారం దేశంలో 2.1 మిలియన్ ఎయిడ్స్ బాధితులున్నారు. వీరిలో 7,90,000 మహిళలున్నారు.
డి) పైవన్నీ (ఎయిడ్స్ రోగులు విద్య, ఉద్యోగం, గృహవసతి, వైద్య సదుపాయంలో వివక్ష ఉండరాదని తెల్పుతుంది.

46. DMH-II ఏమిటి? వివరాలేవి?
ఎ) ధారా మస్టర్డ్ హైబ్రిడ్– II (జెనెటికల్లీ మాడిఫైడ్ ఆవాల హైబ్రిడ్ విత్తనం)
బి) దీనిలోని ఒక జీన్ 'బార్' అనేదాన్ని ఢిల్లీ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసింది.

సి) బార్ అనే జన్యువుకి, హెర్బిసైడ్‌టాలరెంట్ లక్షణం ఉంది.
డి) పైవన్నీ.

47. హోల్కర్ స్టేడియం ఎక్కడుంది?
ఎ) నాగపూర్. బి) ఇండోర్, మధ్యప్రదేశ్
సి) ముంబాయి డి) ధర్మశాల, H.P.

48. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
ఎ) PL HIV : పీపుల్ లివింగ్ విత్ HIV
బి) ART : యాంటి రెట్రో వైరల్ థెరపీ
సి) GBD : గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజెస్
డి) పైవన్నీ.

49. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
ఎ) జయశంకర్ జిల్లా : భూపాల్‌పల్లి
బి) జోగులాంబ జిల్లా : గద్వాల
సి) యాదాద్రి జిల్లా : యాదగిరి గుట్ట
డి) పైవన్నీ (తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాలు)

50. భారతదేశంలో 18 కోట్ల LPG వినియోగదారు లున్నారు. వీరిలో 16.5 కోట్ల మంది సబ్సిడిని వినియోగించుకున్నారు. ఎంత మంది ఆధార్ కార్డుతో సీడింగ్ చేసుకున్నారు? (కోట్లల్లో)
ఎ) 11 బి) 14.5 సి) 21 డి) 12

51. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్? (తెలంగాణ రాష్ట్రం : కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించినవి)
ఎ) మొత్తం జిల్లాలు : 31
బి) మొత్తం మండలాలు : 584
సి) తెలంగాణ సగటు జిల్లా విస్తీర్ణం : 3,704 చదరపు కిలో మీటర్లు.
డి) పైవన్నీ.

52. 2016లో ఆర్థికశాస్త్ర నోబుల్ బహుమతి ఎవరికిచ్చారు?
ఎ) ప్రొఫెసర్ బెంగ్ట్ హోంస్టోర్మ్ & ప్రొఫెసర్ ఓలివరి హార్ట్.
బి) అమర్త్యసేన్ బి) ఆడంస్మిత్
సి) వీరెవరుకారు.

53. బ్రహ్మపుత్రనది జన్మస్థలం ఏది?
ఎ) పశ్చిమ టిబెట్‌లో ఉన్న ఆంగ్సిగ్లేషియర్, మౌంట్ కైలాష్‌కి ఆగ్నేయంలో, మానస సరోవరం సరస్సు.
బి) గంగోత్రి సి) యమునోత్రి
డి) అమరకంటక్

54. పారిస్ క్లైమేట్ ఎగ్రిమెంట్ వివరాలేవి?
ఎ) భారతదేశం దీన్ని మహాత్మాగాంధీ 147 జన్మదినం సందర్భంగా ఆమోదించి UNO కి సమర్పించింది.
బి) దీన్ని ఆమోదించిన దేశాలలో, భారత్ 62వ దేశం.
సి) భారతదేశపు “ఎమిషన్స్” మొత్తం ఎమిషన్స్‌లో 4.1% ఉంటాయి. వీటిని 3%గా ఉంచడం మంచిది.
డి) పైవన్నీ.

55. 26-01-2017 (రిపబ్లిక్ డే) రోజున ముఖ్య అతిథి ఎవరు?
ఎ) బారాక్ ఒబామా
బి) మొహమ్మద్ బిన్ జయేద్ అల్ నహ్యాన్ (Nahyan) (క్రౌన్‌ప్రిన్స్ అబుధాబి)
సి) ఫ్రాంకాయిస్ హోలాండ్
డి) వ్లాడియర్ పుతిన్.

56. స్వచ్ఛభారత్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ చిత్రంగా దేన్ని ఎంపిక చేశారు?
ఎ) “సహ్యాదూత్”
బి) “ముర్గ” (కాత్యాయన్ శివ్‌పురి సినిమా ఇది)
సి) “చెంబుకు మూడింది”
డి) “సర్కర్శి రాతివాథో”

57. UN క్లైమేట్ సమ్మిట్, నవంబర్, 2016లో ఎక్కడ నిర్వహిస్తారు?
ఎ) క్యోటో బి) మారకేష్, మొరాకో
సి) బాలి డి) డబ్లిన్

58. ప్రతిపాదిత క్రొత్త పార్లమెంటరీ క్యాలెండర్ ఏది?
ఎ) వింటర్ సెషన్ : నవంబర్ 12 న ప్రారంభమవుతుంది.
బి) బడ్జెట్ సెషన్ : జనవరి 12, 2017న ప్రారంభమౌతుంది.
సి) ఒక నెల సాంప్రదాయ రీసెస్ (విరామం): ఫిబ్రవరి 12 నుండి మార్చ్ 12, 2017 వరకు.
డి) పైవన్నీ

59. “ప్రాజెక్ట్ సక్షం” వివరాలేవి?
ఎ) దీని అవుట్‌లే రూ. 2,256 కోట్లు.
బి) సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ & కస్టమ్స్ ఆధ్వర్యంలో ఇది ప్రారంభించారు.
సి) కొత్త GST : రెజీంకి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ నెట్‌వర్క్‌కి అనుసంధానం, ఇది చేస్తుంది.
డి) పైవన్నీ.

60. 2016 సార్క్ సమ్మిట్‌కు ఏఏ దేశాలు హాజరు కాము అని తెలిపాయి?
ఎ) బంగ్లాదేశ్ బి) భూటాన్
సి) ఆఫ్ఘనిస్తాన్ & ఇండియా డి) పైవన్నీ

61. “స్పైస్ రూట్ ప్రాజెక్ట్”తో సంబంధం ఉన్న కేరళ ఓడ రేవు ఏది?
ఎ) ముజురిస్ పోర్ట్ (కొడుంగల్లూర్ దగ్గర ఉంది).
బి) ట్యూటికోరిన్ సి) మాంగళూర్
డి) పనాజి

62. గుజరాత్ నుండి జమ్ము వరకు గల ఇండియా, పాకిస్తాన్ 2,308 కి.మీ. పొడవుగల సరిహద్దుని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కాపలాకాస్తుంది?
ఎ) జమ్ములో గల 192 కి.మీ.ని BSF కాపలాకాస్తుంది.
బి) జమ్ము జిల్లాలో ఇంటర్నేషనల్ బోర్డర్‌ఉంది.
సి) DGMO : లెఫినెంట్ జనరల్ రణ్‌బీర్‌సింగ్
డి) పైవన్నీ.

63. యూరో 7.87 బిలియన్ల విలువగల 36 రాఫాలే విమానాలు, ఏ దేశం నుండి ఇండియా కొంటుంది?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్
సి) ఇజ్రాయిల్ డి) U.K.

64. క్రీస్తు శకం 1897లో కోల్‌కతాలో ఫింగర్ ప్రింట్ బ్యూరో నెలకొల్పింది ఎవరు?
ఎ) జేమ్స్‌వాట్సన్ బి) ఎడ్వార్డ్ రిఛార్డ్ హెన్రీ
సి) ఛార్లెస్ డార్విన్ డి) గ్రెగార్ మెండల్

65. సింగిల్ బడ్జెట్ వల్ల, భారతీయ రైల్వేలు ఎంత సొమ్ము ఆదా చేస్తుంది? (రూ. కోట్లలో)
ఎ) 5,000 బి) 10,000
సి) 2,000 డి) 1,000

66. INS చక్ర, అణు చోదిత జలాంతర్గామిని, భారతదేశం ఎక్కడ నుండి కొన్నది?
ఎ) ఫ్రాన్స్ బి) రష్యా
సి) UK డి) జర్మనీ

67. 21వ లా కమీషన్ ఛైర్మన్ ఎవరు?
ఎ) ముకుల్ రోహత్‌గి
బి) జస్టిస్ బల్బీర్ సింగ్ చౌహాన్
సి) రంజిత్‌కుమార్ డి) అశోక్ అగర్వాల్

68. పారాలింపిక్స్ 2016లో ఎవరెవరు ఏ ఏ మెడల్స్ గెల్చుకున్నారు?
ఎ) దీపామాలిక్ : సిల్వర్
బి) దేవేందర్ ఝ ఝూరియా : గోల్డ్
సి) మరియప్పన్ తంగవేలు : గోల్డ్
డి) పై అందరూ.

## జవాబులు (నవంబర్ - 2016)

| | | | |
|---|---|---|---|
| 1-బి | 18-డి | 35-బి | 52-ఎ |
| 2-ఎ | 19-డి | 36-సి | 53-ఎ |
| 3-బి | 20-బి | 37-బి | 54-డి |
| 4-ఎ | 21-డి | 38-ఎ | 55-బి |
| 5-డి | 22-ఎ | 39-డి | 56-బి |
| 6-ఎ | 23-బి | 40-డి | 57-బి |
| 7-బి | 24-బి | 41-డి | 58-డి |
| 8-బి | 25-బి | 42-డి | 59-డి |
| 9-ఎ | 26-డి | 43-డి | 60-డి |
| 10-డి | 27-డి | 44-డి | 61-ఎ |
| 11-ఎ | 28-డి | 45-డి | 62-డి |
| 12-డి | 29-డి | 46-డి | 63-బి |
| 13-బి | 30-బి | 47-బి | 64-బి |
| 14-డి | 31-ఎ | 48-డి | 65-బి |
| 15-ఎ | 32-ఎ | 49-డి | 66-బి |
| 16-బి | 33-డి | 50-బి | 67-బి |
| 17-డి | 34-ఎ | 51-డి | 68-డి |

### నల్లధనంపై స్వచ్ఛంద ప్రకటన:




ఇటీవల ముగిసిన స్వచ్ఛంద ఆదాయ ప్రకటన, 2016 పథకం ముగిసేనాటికి మొత్తం 64,275 మంది తమ ఆదాయ వివరాలను ప్రకటించారనీ, వీటి ద్వారా మొత్తం రూ. 65,250 కోట్లు, అంటే దాదాపు ప్రతి ప్రకటనకూ కోటి రూపాయల చొప్పున కేంద్రానికి జమ అయిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియచేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి గత ఫిబ్రవరిలో చేసిన తన బడ్జెట్ ప్రసంగంలో ఈ అవకాశాన్ని గురించి ప్రకటించారు. పన్ను చెల్లింపు దార్లకూ, చెల్లించని వారికీ కూడా ఇది ఒక అవకాశమనీ, మొత్తం 45 శాతం పన్నుతో (30 శాతం పన్ను, 7.5 శాతం సర్ చార్జి, 7.5 శాతం జరిమానా)తో శిక్ష తప్పించు కోవచ్చనీ, ఆర్థికమంత్రి ప్రకటించారు. దీనిలోని సర్ చార్జ్ మొత్తాన్ని కృషి కల్యాణ్ పథకం క్రింద గ్రామీణాభివృద్ధికి వినియోగిస్తారు. సెప్టెంబర్ 30తో ముగిసిన ఈ పథకం చెల్లింపులకు రెండు నెలల గడువునిచ్చారు. ఇలా ప్రకటించిన వారిపై ఆర్థిక నేరాల చట్టాన్ని కూడా ప్రయోగించరు.

### స్వచ్ఛభారత్ సెస్సు:





పారిశ్రామిక, వర్తక, వాణిజ్య వర్గాలకు కేవలం వ్యాపార దృష్టే కాక, సామాజిక బాధ్యత కూడ ఉంటుందని అందరికీ తెలిసిందే! ఇటువంటి బాధ్యతకు చట్టబద్ధమైన గుర్తింపుకూడ ఉన్నది. అందుకే, దీనిపై చేసే వ్యయానికి సెక్షన్ 80జి, సెక్షన్ 35ఏ.సి, సెక్షన్ 35 సి.సి.డి. వంటి కొన్ని పన్ను మినహాయింపులు కూడ ఉన్నాయి. స్వచ్ఛ భారత్ సెస్సు కూడ ఈ కోవకే చెందుతుంది. నవంబర్ 15, 2015 నుండి అన్ని వస్తు సేవలపై ఈ స్వచ్ఛభారత్ సెస్సు 0.5శాతంగా అమలులోకి వచ్చింది. జూన్ 01, 2016 నుండి విధించిన కృషి కళ్యాణ్ సెస్సు 0.05 శాతంతో కలిపి, సేవలపై మొత్తం పన్ను 15 శాతం అయింది. దేశంలోని పన్ను విధింప దగిన ఏ సేవలపైనైనా, ఈ పన్ను వర్తిస్తుంది. దీనితోపాటు కేంద్రం ఆర్థిక చట్టం 2010, సెక్షన్ 83 క్రింద, "క్లీన్ ఎనర్జీ" సెస్ ను కూడ అమలు చేస్తోంది. దేశంలో ఉత్పత్తి అయ్యే వస్తు సేవలపై ఈ క్లీన్ ఎనర్జీ సెస్సును చెల్లించాల్సి ఉంటుంది. పర్యావరణ హానికారకాలను నియంత్రించడానికీ, నిరోధించడానికీ ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.

### నూతన జి.ఎస్.టి. చట్టంలో తిరిగి చెల్లింపులు:




వచ్చే ఏప్రియల్ ఒకటవ తేదీ నుండి అమలులోకి రానున్న జి.ఎస్.టి. చట్టం ప్రకారం కొన్ని రాష్ట్రాలకు వారు నష్టపోయిన పన్ను రాబడిని కేంద్రం కొంతమేర భర్తీ చేస్తుంది. ఈ తిరిగి చెల్లింపుల (రిఫండ్) లో అంటే, నూతన చట్టం క్రింద నిర్ణయించిన ఐదు శ్లాబులు (4%, 6%, 12%, 18%, 26%) ప్రకారం వసూలు చేసే పన్నులలో రాష్ట్రాలకు చెల్లించవలసిన మొత్తానికి ఆయా రాష్ట్రాలు లావాదేవీలు జరిగిన సంవత్సరం నుండి గరిష్టంగా రెండు సంవత్సరాలలోగా దరఖాస్తు చేసుకోవాలి. అటువంటి రిఫండులు 90 రోజులలోగా పూర్తవుతాయి. ఒకవేళ అలా జరగక పోతే వడ్డీతో సహా చెల్లిస్తారు. వెయ్యి రూపాయలలోపు అయితే రిఫండు ఏమీ ఉండదు. చెల్లింపు మొత్తంపై విబేధాలుంటే పరిష్కారానికి ఒక బోర్డు ఉంటుంది. ఈ మొత్తం ఐదు లక్షలరూపాయలకన్నా తక్కువ ఉంటే, ఎటువంటి సపోర్టింగ్ పత్రాలు అవసరం లేదు. ఇన్ పుట్ పన్నును ఇంకా నిర్ధారించలేదు కనుక, 80 శాతం రిఫండు మాత్రమే వస్తుంది.

### హెచ్చరిక:




పాన్ కార్డుకు సంబంధించిన వివిధ సేవలకు, సేవ రుసుము పేరుతో కొంతమంది డబ్బు వసూలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అంతేకాదు, ఈ వంకతో వ్యక్తుల డెబిట్/క్రెడిట్ కార్డుల వివరాలను కూడ ఫోన్ /ఈ-మైల్ ద్వారా అడుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. నిజానికి పాన్ కార్డు దరఖాస్తులనుWWW.TIN-NSDL.COM వెబ్‌సైట్ ద్వారా, అవసరమైన ఫీజును ఆన్

లైన్ చెల్లింపులద్వారా చేయవచ్చు. దీనికి సంబంధించి ఏవైనా సమస్యలుంటే, WWW.TIN-NSDL.COM వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చు. ఇలాంటి అక్రమ వసూళ్లపై ఫిర్యాదులను 020 – 27218080 నెంబరుపై గానీ, లేదా పైనచెప్పిన వెబ్ సైట్ లో గానీ చేయవచ్చు.

### ఉద్యోగుల పన్ను చెల్లింపులపై పొట్టి సమాచారసేవ:



ఉద్యోగులు చెల్లించే పన్నును ఆయా విభాగాలు అదాయపు పన్ను విభాగానికి చెల్లిస్తున్న వివరాలను ఇకపై ఉద్యోగుల చరవాణిలకు సంక్షిప్త సమాచార రూపంలో తెలియచేస్తారు. మూడు నెలలకొకసారి ఈ సమాచారాన్ని అందచేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని రెండున్నర కోట్లమంది ఉద్యోగులకు ఈ సేవ అందుతుంది. వీటిలో ఏవైనా తేడాలుంటే ఉద్యోగులు తమ యజమానులను నిలదీయవచ్చు. వేతనాలు పొందని ఇతర 4.4 కోట్లమంది పన్ను చెల్లింపుదారులకు కూడ ఈ సౌకర్యాన్ని త్వరలో విస్తరిస్తామన ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ తెలియచేశారు.

### జి.ఎస్.టి. అమలుతో లెక్కచూపని అమ్మకాలు బంద్!:




సాధారణంగా, రశీదు ఇవ్వని అమ్మకాలు దొంగఖాతాలలోకి వెళ్తుంటాయి. అంతేకాదు, అదనపు పన్నులపేరుతో అధికమొత్తాలను కూడ వసూలు చేస్తుంటారు. మామూలుగా ప్రకటించే చిల్లరధరలోనే స్థానిక పన్నులు కూడ కలిసి ఉంటాయని చాలా కొద్ది మందికే తెలుసు. ఇప్పుడు జి.ఎస్.టి.లో చిన్న, చితక పన్నులగురించిన ప్రశ్న ఉండదు కనుక, అధికధర వసూలుకు అవకాశం ఉండదు. దీనితో, ప్రభుత్వానికి రావల్సిన పన్నుల వాటా కూడ తగ్గుతుంటుంది. మరో మాటలో చెప్పాలంటే, నల్లధనానికి ప్రోదిచేసినట్ల వుతుంది. ఈ సమస్యకు పరిష్కారంగా అర్థక్రాంతి అని, ఒకే బ్యాంకు లావాదేవి పన్నును సూచించింది. అన్ని పరోక్ష పన్నులనూ తోసిరాజని, ఈ జి.ఎస్.టి. అమలవు తున్నది కనుక, టర్నోవరుతో సంబంధం లేకుండా కావలం తయారీ తుది దశలోనే పన్ను విధింపు ఉంటుంది కనుక, నల్లధనం పోగు పడే అవకాశం బాగా తగ్గుతుంది.

### నవంబర్ 8న చారిత్రాత్మక మార్పు:

GOODS AND SERVICES TAX NETWORK

ఈ నవంబర్ 8వ తేదీన దేశంలో ఎక్సైజు, కస్టమ్స్ సుంకాలు చెల్లిస్తున్న 80 లక్షల మంది, జివిఎస్‌టిఎన్ చెల్లింపు దారులుగా మారతారు. ఇకపై అమ్మకం పన్ను చెల్లింపు కూడ ఆన్‌లైన్‌లో జరుగుతుంది కనుక, వీరందరినీ, ఈ నెట్ వర్క్‌లోకి మారుస్తారు. వచ్చే డిసెంబరు నాటికి, 19 రాష్ట్రాలలో దీనికి అవసరమైన ఏర్పాట్లు పూర్తవుతాయి. ప్రతి అమ్మకందారు, ఆన్‌లైన్‌లో తమ వివరాలను సరిచూసుకుని, అవసరమైతే అధికారులను సంప్రదించవచ్చు. ఈ కంప్యూటరీకరణ ఖర్చు రూ. 1380 కోట్లు. ఇన్ఫోసిస్ సంస్థ, దీనికి తగిన ఏర్పాట్లను చూస్తుంది.

### అరిహంతక అణుచరం:




అక్టోబర్ 17న మన రక్షణ శాఖ అణుశక్తి చోదక జలాంతర్గామి ఐ.ఎన్.ఎస్. అరిహంత్‌ను లాంఛనప్రాయంగా సాగర జలాలలోకి ప్రవేశపెట్టింది. 83 మెగావాట్ల ఇంధన సామర్ధ్యంతో నడిచే ఈ జలాంతర్గామి 750 కిలోమీటర్లు, 3,500 కిలోమీటర్ల దూరం ప్రయోగించగల ఖండాంతర క్షిపణులను మోసుకుపోతుంది. ఈ క్షిపణులను నేలమీదకు, సముద్ర జలాలలోనూ మరియు ఆకాశంలోకి కూడా ప్రయోగించగలదు. ఇప్పటివరకూ ఇలాంటి జలాంతర్గాములు కేవలం అమెరికా, రష్యా, చైనాల వద్ద మాత్రమే ఉన్నాయి. ఈ క్రమంలో మనదేశం నాలుగవది. ఇటువంటి వ్యవస్థ మనదేశానికి ప్రస్తుతం అత్యావశ్యక మైనప్పటికీ, ముందుగా ప్రయోగించరాదు అన్న మన కట్టుబాటు కారణంగా ఇప్పటివరకు జాగుచేశారు. ఆరువేల టన్నుల బరువుండే ఈ జలాంతర్గామి పనితనం గురించి, నౌకాదళం కేవలం ఇది ప్రధానమంత్రి కార్యాలయం అధీనంలో పనిచేస్తుందని మాత్రమే చెప్పింది.

■

# పన్నులు, పన్నుల సంస్కరణలు - ఓ దృష్టి కోణం




**పరోక్ష పన్నులకు జిఎస్‌టి చట్టం తెచ్చినట్లుగానే ప్రస్తుతం ఉన్న ప్రత్యక్ష పన్నుల చట్టాన్ని హేతుబద్ధీకరించి, సత్వరమే ప్రత్యక్ష పన్నుల నియమావళి (డైరెక్ట్ ట్యాక్స్ కోడ్) తీసుకు రావల్సిన అవసరం ఉంది. భారత్‌లో వ్యాపారం చేసుకునే స్వేచ్ఛలో భాగంగా పన్ను చెల్లింపు దారులకు సహకరించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. విదేశీ బహుళజాతి సంస్థల సౌకర్యార్థం సిబిడిటి స్పష్టీకరణలు సర్క్యులర్ల ద్వారా ముందస్తు నిబంధనలను వెల్లడించడం, ఆదాయపన్ను అధికారుల వైఖరిలో మార్పు రావడం హర్షించదగిన పరిణామాలు.**

రాజనీతి, న్యాయ, ఆర్థిక, వాణిజ్య, గణాంక శాస్త్రాల కలయికయే పన్నుల న్యాయశాస్త్రం. పరిపాలనకు జరిగే ఖర్చును దేశ పౌరులు పన్నుల ద్వారా భరిస్తుంటారు. ఆ విధంగా ప్రజావసరాలకు నిధుల కోసం ప్రభుత్వం ప్రజల నుంచి పన్నుల రూపంలో తప్పనిసరిగా వసూలు చేస్తుంది. అమెరికాకు చెందిన ప్రఖ్యాత న్యాయమూర్తి ఆలివర్ వెండెల్ హోమ్స్ చెప్పినట్లు నాగరిక సమాజం కోసం మనం చెల్లించే సొమ్మే పన్నులు. దీని ఫలితంగా పౌరులు– ప్రభుత్వం మధ్య ఆర్థిక బాంధవ్యం ఏర్పడుతుంది. తేనెటీగలు, పువ్వుల నుంచి తేనె సేకరించినట్లుగానే ప్రజల నుంచి పన్నుల వసూళ్లు జరగాలని చాణుక్యుడు అర్థశాస్త్రంలో పేర్కొన్నారు.

న్యాయ అధికారానికిలోబడి మాత్రమే పన్నుల వసూళ్లు జరగాలని మన రాజ్యాంగంలోని 265 నిబంధన తెలుపుతోంది. కొనసాగుతున్న న్యాయవ్యవస్థను ఇది సమర్థిస్తోంది. రాజ్యాంగంలోని మూడవ అధ్యాయంలోని ప్రాథమిక హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా శాసనవ్యవస్థకు లోబడి పని చేసే పన్ను వ్యవస్థ ఇది. మన రాజ్యాంగం 7వ షెడ్యూలులోని 1వ జాబితా 82వ అంశం కింద వ్యవసాయేతర ఆదాయంపై పన్నులను విధించడానికి అనుమతిస్తూ దీన్ని కేంద్ర జాబితాలో పెట్టారు. అదేవిధంగా, 86వ అంశం కింద వ్యవసాయేతర భూములు మినహా మిగిలిన ఆస్తులలో పెట్టుబడి విలువపై పన్నుల వసూళ్ళు కూడా కేంద్ర ప్రభుత్వ ఆదాయంలోకే వస్తాయి. వ్యవసాయ భూములు, భవనాలపై వచ్చే ఆదాయంపై పన్నులు విధింపు రాష్ట్రాల జాబితాలో వుంది. కేంద్రం వసూలు చేసిన పన్నుల ఆదాయాన్ని వివిధ రాష్ట్రాలు, స్థానిక సంస్థలు తదితరులకు వాటాల పంపిణీని ఆర్థిక సంఘం నిర్ణయిస్తుంది.

పన్నులను ప్రత్యక్ష, పరోక్ష పన్నులు అనే రెండు విభాగాలుగా వర్గీకరించారు. ప్రత్యక్ష పన్నులను వ్యక్తులు / సంస్థల నుండి వసూళ్లు చేస్తారు. వస్తు సేవలపై పరోక్ష పన్ను విధింపు జరుగుతుంది. ఆదాయపన్ను ప్రత్యక్ష పన్ను కిందికి వస్తుంది. ఎక్సైజ్ సుంకం, కస్టమ్స్, సేవా పన్నులను పరోక్ష పన్నులుగా పేర్కొంటారు. ప్రత్యక్ష పన్నులను ప్రతి ఏటా వార్షిక ఆర్థిక చట్టం ద్వారా తిరిగి విధిస్తుంటారు. కాగా, పరోక్ష పన్నులను ఒక ప్రాథమిక సూత్రాన్ని అనుసరించి కొనసాగిస్తారు. ప్రత్యక్ష పన్నుల పాలనా వ్యవహారాలను చూడడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (సెంట్రల్ బోర్డ్

**బొమ్మరాజు రామకోటయ్య,** ఐఆర్ఎస్, మెంబర్ అక్కౌంట్స్, ఆదాయపన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్, హైదరాబాద్.
E-mail: rkbommaraju@hotmail.com

ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్). పరోక్ష పన్నులపై కేంద్ర ఎక్సైజ్, కస్టమ్స్ మండలి (సిబిఈసి)ని నియమించారు.

1857లో మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామం (సిపాయిల తిరుగుబాటు) అనంతరం ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవడానికి 1860లో మొదటిసారి మనదేశంలో ఆదాయంపై పన్ను విధింపును, న్యాయసూత్రాలను బ్రిటీషు పాలకులు అమల్లోకి తెచ్చారు. దీన్ని ప్రయోగాత్మకంగా అమలు చేసిన తరువాత 1886 నుంచి ఆదాయపన్ను చట్టాన్ని మన దేశంలో స్థిరపర్చారు. దీని స్థానంలో మొదటి ప్రపంచ యుద్ధం తరువాత 1918లో 53 సెక్షన్‌లతో ఓ చట్టాన్ని చేశారు. 1922లో ప్రత్యేక ఆదాయపన్ను, సూపర్ టాక్స్ చట్టాల బదులు ఒక సమగ్ర చట్టాన్ని చేశారు. దేశ స్వాతంత్ర్య అనంతరం 1956లో లా కమిషన్ సిఫార్సులు, 1958లో త్యాగి కమిటీ (ప్రత్యక్ష పన్నులు, పరిశీలన, విచారణ కమిటీ) సిఫార్సులకు అనుగుణంగా 1961 ఆదాయపన్ను చట్టాన్ని చేశారు. ప్రస్తుతం ఈ చట్టమే పూర్తి స్థాయిలో అమల్లో వుంది. ఆర్థిక సరళీకరణ, విస్తృత ప్రపంచీకరణ నేపథ్యంలో ఆర్థిక చట్టాలకు సవరణల దృష్ట్యా 1961 చట్టానికి అనేక మార్పులు జరిగాయి. ఎస్టేట్ డ్యూటీ చట్టం, బహుమతి పన్ను చట్టం, సంపద పన్ను చట్టం, వడ్డీపై పన్ను చట్టం తదితర కొత్త ప్రత్యక్ష పన్ను చట్టాలను ప్రవేశపెట్టారు. ప్రత్యక్ష పన్నులకు ప్రస్తుతం ఆదాయపన్ను చట్టం 1961 మాత్రమే అమల్లో ఉంది.

పరోక్ష పన్నుల విషయంలో కొత్తగా రూపొందించిన వస్తుసేవల పన్ను (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) చట్టం అతి పెద్ద సంస్కరణ. పరోక్ష పన్నుల విధానంలో ఇప్పటివరకు వున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని చట్టాల స్థానంలో ఇది ఒక సమగ్ర మార్గసూచికగా పేర్కొనవచ్చు. వాణిజ్య విస్తరణకు, స్వేచ్ఛాయుత వస్తు సేవల రవాణాకు ఇది దోహదపడుతుంది. భారత్‌లో జిఎస్‌టి అమలుతో ఇప్పటివరకు వున్న ఎన్నో రకాల పన్నులన్నీ ఒకే సమగ్ర పన్నుల చట్టం కిందకు వస్తాయి. పన్నుల అదనపు ప్రభావాన్ని ఇది తగ్గిస్తుంది. కేంద్ర ప్రభుత్వ అమ్మకపు పన్ను, (జి.ఎస్.టి) రాష్ట్ర ప్రభుత్వ అమ్మకం పన్ను (ఎస్‌జిఎస్‌టి) ల వల్ల రెండు పన్నులు రాష్ట్రాల పరిధిలో జరిగే వస్తు సేవల లావాదేవీలకు వర్తిస్తుంది. అంతర్ రాష్ట్ర వస్తు, సేవల లావాదేవీలపై పన్నును సమగ్ర వస్తు సేవ పన్ను (ఐజిఎస్‌టి) విధానంలో అమలు చేస్తారు.

దేశ ఆర్థిక అవసరాలు, రాజకీయ హామీలకు అనుగుణంగా ప్రాథమికంగా పన్నుల చట్టాలను ప్రభుత్వం చేస్తోంది. సమసమాజ ఆర్థిక వ్యవస్థను ఎంపిక చేసుకున్న ప్రభుత్వం పన్నుల చట్టాల్లో తగిన మార్పులు చేయడం ద్వారా ఆర్థిక, సామాజిక అవసరాలకు అనుగుణంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసింది. ఆ విధంగా పన్నుల చట్టాలు, ఆర్థిక చట్టాల కన్నా సామాజిక చట్టాలుగా మార్పు చెందాయన్ని చెప్పవచ్చు. దేశ పరిధిలో నివసిస్తున్న వ్యక్తుల నివాసం, ఆదాయ వనరు ఆధారంగా పన్ను చట్టం వర్తిస్తుంది. అంతర్జాతీయ పన్నుల విధానం అంటే ఒక దేశానికి చెందిన పన్ను చట్టాల అంతర్జాతీయ దృక్పథం మాత్రమే. వర్తక, వాణిజ్యాల ప్రపంచీకరణ నేపథ్యంలో పెట్టుబడులు, సేవలు దేశాల ఎల్లలు దాటుతుండటంతో సరిహద్దులు దాటి సమర్థవంతమైన కార్యకలాపాలకు పన్నుల చట్టాల ఆవశ్యకత ఎంతో అవసరం. అంతర్జాతీయ పన్నుల విధానంలో ద్వంద్వ పన్నులు (డబుల్ టాక్సేషన్) కీలక సమస్యగా మారాయి. వివిధ రాష్ట్రాలు/దేశాల వివాదాస్పద పన్నుల చట్టాలు, పన్నుల పరిధి పునారావృతం కావడం వల్ల ఒకే ఆస్తి లేదా ఆర్థికలావాదేవీలు లేదా ఆదాయానికి ద్వంద్వ పన్ను చెల్లించాల్సి వస్తోంది. ఏదైనా దేశం తన పరిధిలో నివసిస్తున్న ప్రజలకు చెందిన ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఆదాయంపై పన్ను విధించాలనుకుంటుంది. కాగా, మన దేశం తన పరిధిలో ఉత్పన్నమవుతున్న/వస్తున్న ఆదాయంపై పన్ను విధించాలని భావిస్తుంది. దీని అధిగమించడానికి ఆయా దేశాలు పరస్పరం ప్రాథమికంగా చర్చలు జరిపి, ద్వంద్వ పన్నుల నివారణ ఒప్పందాలు (డిటిఏఏ) చేసుకోవడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించు కుంటున్నాయి. ఈ ఒప్పందాలు సాధారణంగా రెండు దేశాల మధ్య ద్వైపాక్షికమైనవి. భారత్ 94 దేశాలతో డిటిఏఏ విస్తృత ఒప్పందాలు చేసుకుంది. మరో 16 దేశాలతో పరిమిత ఒప్పందాలు కుదిరాయి. తమ పరిధిలో ద్వంద్వ పన్నులను నివారించడంలో (i) మినహాయింపు విధానం (స్థానిక ఆదాయంపై మాత్రమే పన్నుల విధింపు) (ii) పన్నుల (విదేశాల్లో చెల్లించిన పన్నులకు క్రెడిట్ మినహాయింపు) (iii) తగ్గింపు విధానం (పన్ను విధించదగిన ఆదాయంపై లెక్కింపులో అప్పటికే చెల్లించిన పన్నులను పూర్తిగా తగ్గించడం).

ఆదాయపన్ను చట్టం సెక్షన్ 90 కింద కేంద్ర ప్రభుత్వానికి ఇతర దేశాలతో ద్వంద్వ పన్ను మినహాయింపు ఒప్పందం (డిటిఏఏ) చేసుకునే అధికారం వుంది. కొన్ని డిటిఏఏలపై ఇటీవల తిరిగి చర్చలు జరిగిన సందర్భంగా పన్నుల వెసులుబాట్లను ఆసరాగా తీసుకొని దుర్వినియోగం అవుతున్న వాటిని సరిదిద్దారు. ఈ ఒప్పందాలలో సమాచార మార్పిడిలో చెప్పుకోదగ్గ వృద్ధి కనిపిస్తోంది. ఇరువర్గాల పరస్పర ఒప్పంద విధానం (ఎమ్ఏపి)లో కూడా వృద్ధి కనిపిస్తోంది. స్థిరమైన సంస్థలు, ఏజెన్సీ సంబంధాలు, వ్యాపార సంబంధాలలో ఏర్పడే వివాదాలపై చాలావరకు హైకోర్టు / సుప్రీంకోర్టుల తీర్పులు లేదా కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి చేసే స్పష్టీకరణలతో పరిష్కరమవుతున్నాయి. వోడాఫోన్ కేసులో మినహా, న్యాయస్థానాలు ఇటీవల ఇచ్చిన

తీర్పులను కేంద్ర ప్రభుత్వం దాదాపుగా ఆమోదించింది. వివాదాల పరిష్కారంలో ఇది శుభపరిణామం.

వ్యాపార ప్రపంచీకరణ విస్తృతం కావడంతో బహుళ జాతి బృందాలు ఏర్పడ్డాయి. తక్కువ పన్ను రేట్లున్న ప్రాంతాలకు లాభాలను బదిలీ చేయడంతో పాటు (లేదా పన్నులు లేని ప్రాంతాలకు) ఈ బృందాల సంస్థలు తమ ఉత్పత్తులు / సేవలపై ఖర్చు తగ్గించుకోవడానికో, లేదా ఫోరెక్స్ లావాదేవీలను పర్యవేక్షిస్తున్న షరతుల నుంచి తప్పించుకోవడానికో పన్ను ప్రణాళికలో భాగంగా పన్నుల ఎగవేతలో భాగంగా ఇదంతా చేస్తున్నాయి. 2002 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఆర్థికచట్టం 2001లో ఎస్సెస్‌మెంట్ ఇయర్ 2002-03 ఆదాయపన్ను చట్టం 1961, చాప్టర్ Xలో పన్నుల ఎగవేతపై ప్రత్యేక నిబంధనలు జోడించారు. పన్నుల ఎగవేత లేదా బాకీ వున్న పన్నుల ఎగవేతను నివారించడమే ఈ నిబంధనల లక్ష్యమైనప్పటికీ, ట్రాన్స్‌ఫర్ ప్రైసింగ్ అధికారుల చురుకుదనం ఫలితంగా న్యాయవివాదాలు తలెత్తుతున్నాయి. సిబిడిటి హేతుబద్ధమైన కొన్ని మార్గదర్శకాలు రూపొందిస్తే దీన్ని నివారించవచ్చు. నిజానికి ధరల బదిలీ (ట్రాన్స్‌ఫర్ ప్రైసింగ్) అంశంపై అంతర్జాతీయంగా ఉత్పన్నమైన ఎక్కువ భాగం కేసుల తీర్పులు భారతీయ న్యాయస్థానాలు లేదా ఆదాయపన్ను అప్పిల్లేట్ ట్రిబ్యునళ్ల నుంచే వున్నాయి.

### దీర్ఘకాలిక ఆర్థిక విధానం

ఆదాయపన్ను చట్టం 1961ను సరళీకృతం చేయడమే ఉద్దేశ్యమైనప్పటికీ, పన్నుల చట్టాల్లో అస్థిరత కొనసాగుతోంది. చట్టాన్ని హేతుబద్ధీకరించి, సరళీకృతం చేయడమే లక్ష్యమైనప్పటికీ ఆర్థిక చట్టానికి చేస్తున్న సవరణలు మరింత గందరగోళానికి దారి తీస్తున్నాయి. ప్రత్యక్ష పన్నుల కోడ్ ప్రవేశపెట్టడానికి గత దశాబ్దంలో రెండు మార్లు ప్రయత్నం జరిగింది. గత కొంత కాలంగా దీనిపై చర్చ జరుగుతున్నప్పటికీ ఇటువంటి సంస్కరణ వెంటనే చట్టరూపంలో వచ్చే అవకాశం లేదు. ఆర్థికవ్యవస్థ ప్రపంచీకరణతో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలపై సంతకాలు, సమీక్షలతో, సరిహద్దుల ద్వారా లావాదేవీల్లో పెరుగుదల, పన్ను ఒప్పందాలు, మెర్జర్లు సేకరణలు, ధరల బదలీ, తదితరాలతో భారతీయ పన్నుల చట్టాలు సంక్లిష్టంగా మారుతున్నాయి. ప్రత్యక్ష పన్నుల విధానంలో సంస్కరణలు ఎంతైనా అవసరం. అయితే, పన్ను సంస్కరణల చరిత్ర గమనిస్తే, రాజా చెల్లయ్య కమిటీ, కేల్కర్ కమిటీ, ఇటీవలి ఈశ్వర్ కమిటీల సిఫార్సులను ప్రస్తుత చట్ట సవరణలో క్రోడీకరించారు. పన్నుల స్వరూపాన్ని హేతుబద్ధీకరించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. వీటివల్ల పన్నుల మినహాయింపులు, తగ్గింపుల ఎత్తివేత, వివిధ రకాల రిటర్నులు దాఖలు చేయడానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగింపు, చెల్లించిన పన్నులకు (క్రెడిట్) మినహాయింపునిచ్చే ప్రక్రియ, రిఫండులు, వివిధ దశల్లో అప్పీలు చేసుకోవడానికి ఆర్థిక పరిమితుల పెంపుదలతో అప్పీళ్ల సంఖ్య తగ్గుతోంది. న్యాయస్థానాల నిర్ణయాలకు వ్యతిరేకంగా వెనుక నుంచి సవరణలకు పాల్పడకుండా, న్యాయస్థానాల నిర్ణయాలకు కట్టుబడి అమలు చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వ తీరు పన్నుల చట్టాలకు స్థిరత్వం ఏర్పడటానికి ఎంతో దోహదపడుతుంది. మనం ఉమ్మడి న్యాయవ్యవస్థను అనుసరించడం వల్ల న్యాయనిర్ణయాలు అనుసరణీయం, వాటికి ప్రామాణికత వుంటుంది. అయితే న్యాయవివాదాల పరిష్కారానికి ఎంతో సమయం పడుతుంది. అందువల్ల, పరోక్ష పన్నులకు జిఎస్‌టి చట్టం తెచ్చినట్లుగానే ప్రస్తుతం ఉన్న ప్రత్యక్ష పన్నుల చట్టాన్ని హేతుబద్ధీకరించి, సత్వరమే ప్రత్యక్ష పన్నుల నియమావళి (డైరెక్ట్ ట్యాక్స్ కోడ్) తీసుకు రావల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా, భారత్‌లో వ్యాపారం చేసుకునే స్వేచ్ఛలో భాగంగా పన్ను చెల్లింపు దారులకు సహకరించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. విదేశీ బహుళజాతి సంస్థల సౌకర్యార్థం సిబిడిటి స్పష్టీకరణలు సర్క్యులర్ల ద్వారా ముందస్తు నిబంధనలను వెల్లడించడం, ఆదాయపన్ను అధికారుల వైఖరిలో మార్పు రావడం హర్షించదగిన పరిణామాలు. ■

## యోజన చందా ఆన్-లైన్‌లో

ప్రచురణల విభాగం వారి యోజన, ఇతర పత్రికలకు చందాను ఆన్-లైన్‌లో చెల్లించవచ్చు. www.Bharatkosh.gov.in వెబ్ సైట్‌లో Publications' Divistion వారి linkను క్లిక్ చేసి సూచనలను అనుసరించండి. చెల్లింపు నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ ద్వారా చెయవచ్చు. చందా వివరాలు సంవత్సరానికి రూ. 230/-, రెండు సంవత్సరాలకు రూ. 430/-, మూడు సంవత్సరాలకు రూ. 610/-లు.

*సీనియర్ ఎడిటర్*

# పరోక్ష పన్ను సంస్కరణల్లో కీలక పరిణామం - జియస్‌టి




**జి.యస్.టి. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జి.యస్.టి. నెట్‌వర్క్ (జి.యస్.టి.ఎన్.) రూపొందించడం జరిగింది. దీని ద్వారా దేశంలోని పన్ను చెల్లింపుదారులు లైసెన్స్‌లు (రిజిస్ట్రేషన్లు) పొందడం, రిటర్నులు దాఖలు చేయడం, పన్నులు చెల్లించడం మరియు వివిధ రకాల నివేదికలు పొందడానికి వీలు కలుగుతుంది. జి.యస్.టి.ఎన్ పోర్టల్ దేశ వ్యాప్తంగా ఒకే రకంగా ఉంటుంది. వార్షిక టర్నోవరు 20 లక్షల రూపాయలలోపు ఉన్న వ్యాపారస్తులు ఈ పన్ను పరిధి నుండి మినహాయించబడుతారు.**

స్వాతంత్ర్యానంతరం భారత దేశ చరిత్రలో అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా వస్తుసేవల పన్ను నిలిచిపోనుంది. దీని అమలుతో దేశమంతటా ప్రస్తుతం అమలులో ఉన్న వివిధ రకాల పరోక్ష పన్నులు ఒకే గొడుగు క్రిందకు రానున్నాయి. ఇది భారతదేశ మంతటా తయారీదారు నుండి వినియోగ దారుని వరుకు వస్తుసేవల సరఫరాపై విధించే సమగ్రమైన పన్ను. జి.యస్.టి. తయారీ మొదలుకొని అంతిమ వినియోగం వరుకు ప్రతి దశలో అంటే ఉత్పత్తిదారు నుండి వినియోగ దారుని వరకు వస్తువు లేదా సేవలను జోడించే విలువపై విధించే విలువ ఆధారిత పన్ను. వస్తుసేవల పన్ను సరుకులు లేదా సేవలు అమ్మకానికి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పద్ధతి ఆధారంగా ప్రతి దశలో విధించి సేకరించడం జరుగుతుంది.

జి.యస్.టి. ద్వారా ఏకీకృత జాతీయ మార్కెట్ స్థాపనకు మార్గం సుగమం అవుతుంది. ఈ విధానం వలన ప్రస్తుతం సంక్లిష్టంగా మరియు అసంపూర్తిగా ఉన్న పన్ను ఉపలబ్ది విధానం (ITC) మరియు పన్ను మీద పన్ను భారం (Cascading effect) తొలగించబడతాయి. ప్రస్తుతం వస్తుసేవలపై ఉన్న పన్ను భారం (30%-35%) గణనీయంగా తగ్గి అంతిమ వినియోగదారుల వరకు లబ్ది కలుగుతుంది.

ఈ పన్ను విధానం వలన మన వస్తు సేవలకు జాతీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో గిరాకీ పెరుగుతుంది. ఈ విధానం వలన కేంద్ర, రాష్ట్రాలకు ఆదాయం పెరగడమే కాకుండా పన్నుల నిర్వాహణ సులభంగాను, పారదర్శకంగాను ఉంటుంది. దీనికి తోడు వ్యాపార లావాదేవీలు పెరిగి తాద్వారా మరింత మంది పన్ను చెల్లింపుదారులు జి.యస్.టి. పరిధిలోకి వస్తారు. తద్వారా కేంద్ర, రాష్ట్రాల ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. జి.యస్.టి. వలన తక్షణ ఆర్థికాభివృద్ధి జరుగుతుందని అనేక పన్నుల అధ్యాయనాలు తెలియజేస్తున్నాయి.

## నేపథ్యం

సుదీర్ఘమైన చర్చల అనంతరం సాధికారిక కమిటీ సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను విధించడానికి 122వ రాజ్యాంగ సవరణ బిల్లును డిసెంబరు 17, 2014న లోక్‌సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లును లోక్‌సభ మే 6, 2015న ఆమోదం పొందింది. ఆ తరువాత దీనిని కొన్ని సవరణలతో రాజ్యసభ ఆగస్టు

**వి. అనిల్‌కుమార్,** ఐ.ఏ.యస్. ఛీఫ్ కమీషనర్, వాణిజ్య పన్నుల శాఖ, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్.
E-mail:akumar500000@gmail.com

3, 2016న ఆమోదించింది. రాజ్యాంగంలోని 368వ అధికరణ ప్రకారం దేశంలోని సగానికి పైగా రాష్ట్రాల శాసనసభల ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు సెప్టెంబర్ 8, 2016న 101వ రాజ్యాంగ సవరణ చట్టంగా రూపొందింది.

### జి.యస్.టి. - కేంద్ర, రాష్ట్రాల ఆర్థిక సంబంధాలు

ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు విధించే అధికారాలు రాజ్యాంగంలోని 7వ షెడ్యులులో స్పష్టంగా పేర్కొన్నారు. రాష్ట్రాలలో జరిగే వస్తువుల అమ్మకాలపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) లేదా అమ్మకపు పన్ను ఆయా రాష్ట్రాలు విధించి వసూలు చేస్తున్నాయి. అంతర్‌రాష్ట్ర వస్తువుల అమ్మకాలపై పన్ను విధించే అధికారం కేంద్రానిదే అయినా వస్తువులు సరఫరా చేసే రాష్ట్రాలు ఆ పన్నులను వసూలు చేస్తున్నాయి. వస్తువుల తయారీ మీద ఎక్సైజ్ డ్యూటీ, సేవల సరఫరాల పైన సేవాపన్ను మరియు దిగుమతులపైన కస్టమ్స్ సుంకం విధించే అధికారం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వానికి ఉంది.

### 101వ రాజ్యాంగ సవరణ చట్టం (122వ రాజ్యాంగ సవరణ బిల్లు) లోని ముఖ్యాంశాలు

రాజ్యాంగంలో క్రొత్తగా పొందుపరచ బడిన 246 (ఎ) అధికరణ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలలో జరిగే అంతర్‌రాష్ట్ర వస్తువులు మరియు సేవల సరఫరాల మీద జి.యస్.టి. విధించే అధికారం కల్పిస్తుంది.

రాజ్యాంగంలో క్రొత్తగా పొందుపరిచి 246 (ఎ) మరియు 269 (ఎ) అధికరణాలు కేంద్ర ప్రభుత్వం అంతర్‌రాష్ట్ర వస్తువులు మరియు సేవల సరఫరాల మీద జి.యస్.టి. విధించే అధికారం కల్పిస్తుంది.

279 (ఎ) రాజ్యాంగ అధికరణం జి.యస్.టి. మండలి ఏర్పాటును పేర్కొంటున్నది. ఈ మండలికి కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి అధ్యక్షులుగాను, కేంద్ర రెవెన్యూ సహాయ మంత్రి మరియు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు లేదా రాష్ట్ర ప్రభుత్వంచే నియమింపబడిన మంత్రులు సభ్యులుగా ఉంటారు. జి.యస్.టి.కి సంబంధించి ప్రతి నిర్ణయం 3/4 వంతు సభ్యుల మద్దతుతో జి.యస్.టి. మండలి తీసుకుంటుంది. జి.యస్.టి.ని అమలు చేయడం ద్వారా రాష్ట్రాలు ఆదాయాన్ని కొల్పోయినట్లయితే 5 సం॥ల పాటు పార్లమెంటు చట్టం ద్వారా నష్టాన్ని భర్తీ చేస్తుంది. (వివరాలను 29 పేజీలోని దర్పణం శీర్షికలో చూడవచ్చు)

### జి.యస్.టి. మండలి ఈ క్రింది విషయాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు మరియు సూచనలు చేస్తుంది

1. వస్తుసేవల పన్ను పరిధిలో కలిసిపోయే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్థానిక సంస్థలు విధించే పన్నులు, సెస్సులు మరియు సర్ చార్జీలు.
2. వస్తు సేవల పన్ను నుండి మినహాయింపు పొందినవి.
3. నమునా కేంద్ర, రాష్ట్ర వస్తు సేవల పన్ను చట్టాలు మరియు సమీకృత వస్తు సేవల చట్టం.
4. పెట్రోలియం ఉత్పత్తులపై వస్తు సేవల పన్ను విధించు తేదీ ఖరారు.
5. పన్ను విధించదగ్గ కనీస టర్నోవర్ పరిమితి మరియు పన్ను రేట్లు.
6. ప్రత్యేక హోదా కలిగిన 11 కొండ ప్రాంతాల రాష్ట్రాలకు మరియు జమ్ము & కాశ్మీర్‌కు సంబంధించిన విషయాలు.
7. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించే విధివిధానాలను నిర్ణయించడం.

జియస్‌టి అమలును కేంద్రం మరియు రాష్ట్రాలు ఒకేసారి సమన్వయంతో ప్రారంభించాల్సిన అవసరం ఉంది. ఐ.జి.యస్.టి.ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ సమన్వయం తప్పనిసరి.

### సమాచార సాంకేతిక పరిజ్ఞాన (IT) సన్నద్ధత

జి.యస్.టి. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జి.యస్.టి. నెట్‌వర్క్ (జి.యస్.టి.ఎన్.) రూపొందించడం జరిగింది. దీని ద్వారా దేశంలోని పన్ను చెల్లింపుదారులు లైసెన్సులు (రిజిస్ట్రేషన్లు) పొందడం, రిటర్నులు దాఖలు చేయడం, పన్నులు చెల్లించడం మరియు వివిధ రకాల నివేదికలు పొందడానికి వీలు కలుగుతుంది. జి.యస్.టి.ఎన్ పోర్టల్ దేశ వ్యాప్తంగా ఒకే రకంగా ఉంటుంది. ఇతర పన్ను శాఖలు (ఉదాహరణకు ఆదాయపు పన్ను) తదితర వాటితో అనుసంధానిస్తారు. జి.యస్.టి. కింద పన్నులు సిజియస్‌టి, యస్‌జియస్‌టి, ఐజియస్‌టి అని వేరువేరుగా ఉన్నప్పటికీ ఒకటే రిజిస్ట్రేషన్, ఒకటే రిటర్ను, ఒకటే పన్ను చలాను వంటి ప్రత్యేకతలు జియస్‌టిఎన్ సొంతం.

### జియస్‌టి ముఖ్యాంశాలు

జియస్‌టి వస్తువులు మరియు సేవల సరఫరాల విలువపై విధించబడుతుంది. కాబట్టి, ప్రస్తుతం ఉన్న అమ్మకపు పన్ను, తయారీపై పన్ను మరియు సేవా పన్నులకు భిన్నంగా ఉంటుంది. వస్తువులు లేదా సేవల వినియోగం ఆధారంగా పన్ను విధింప బడుతుంది. అంటే, ఏ రాష్ట్రంలో వస్తువులు లేదా సేవలు వినియోగింపబడుతాయో ఆ రాష్ట్రాలకు పన్ను ఆదాయం చేకూరుతుంది.

ఈ పన్నును కేంద్ర, రాష్ట్రాలు సమాంతరంగా విధిస్తాయి. అంతర్ రాష్ట్ర వస్తువులు లేదా సేవలపై కేంద్రం విధించే పన్నును సిజియస్‌టి అని రాష్ట్రాలు విధించే యస్‌జియస్‌టి అని అంటారు. అంతర్ రాష్ట్ర వస్తువులు లేదా సేవలపై కేంద్ర విధించే పన్నులను ఐజియస్‌టి అంటారు.

ఈ విధానం కింద మద్యం, పెట్రోలియం ఉత్పత్తులు మినహాయించి (ముడి

చమురు, పెట్రోలు, డీజిల్, సహజవాయువు, విమాన ఇంధనం) అన్ని వస్తువులు, సేవలపై పన్ను విధించడం జరుగుతుంది. ప్రస్తుతం కేంద్రం అమలు చేస్తున్న తయారీపై పన్ను (సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ) అదనపు ఎక్సైజ్ పన్ను (మందులు, టాయిలెటరీ ఉత్పత్తులు) సేవ పన్ను కేంద్రం విధించే సెస్సులు మరియు సర్ చార్జీలు (స్వచ్ఛభారత్ సెస్సు వంటివి) వస్త్రాలు మరియు వాటి ఉత్పత్తులపై విధించే అదనపు ఎక్సైజ్ పన్ను మరియు ప్రత్యేక అదనపు ఎక్సైజ్ పన్ను ఏకీకృతం అవుతాయి.

అలాగే రాష్ట్రాలు విధించే విలువ ఆధారిత పన్ను (వ్యాట్), కేంద్ర అమ్మకపు పన్ను (సియస్‌టి) కొనుగోలు పన్ను, విలాస పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించే పన్ను మినహాయించి), అన్ని రకాల ప్రవేశ పన్నులు, ప్రకటనల పైన పన్ను, సెస్సులు మరియు సర్ చార్జీలు మరియు లాటరీలు, జూదము మరియు పందెంలపై పన్నులాంటివి జియస్‌టిలో ఏకీకృతం అవుతాయి.

**వార్షిక టర్నోవరు 20 లక్షల రూపాయలలోపు ఉన్న వ్యాపారస్తులు ఈ పన్ను పరిధి నుండి మినహాయించబడుతారు.**

ఈ మినహాయింపు ప్రత్యేక హోదా కలిగిన 11 రాష్ట్రాలకు 10 లక్షల రూపాయలుగా నిర్ధారించాలని జియస్‌టి మండలి సూచించింది.

అంతే కాకుండా, టర్నోవర్ 20 లక్షల రూపాయల నుండి 50 లక్షల రూపాయల వరకు ఉన్న వ్యాపారస్తులు కంపోజిషన్ స్కీమ్ ఎంచుకొనే వెసలుబాటు కల్పించారు. వీరు పన్ను రేట్లకు సంబంధం లేకుండా తమ లావాదేవీలపై కనీస పన్ను మండలి సూచనల మేరకు చెల్లిస్తారు. ఇలాంటి వ్యాపారులు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందలేరు. అంతర్ రాష్ట్ర లావాదేవీలు నిర్వహించేవారు ఈ కంపోజిషన్ స్కీమ్‌కు అనర్హులు.

అంతర్‌రాష్ట్ర సరఫరాలపై కేంద్రం సమీకృత పన్ను జియస్‌టి (ఐజియస్‌టి)ని విధిస్తుంది. ఇందులో రాష్ట్రాలకు చెందిన పన్నును దశలవారీగా రాష్ట్రాలకు బదలాయిస్తారు. అలాగే దిగుమతులపై కస్టమ్స్ సుంకంతో పాటు ఐజియస్‌టిని కూడా విధిస్తారు. అలా చెల్లించిన ఐజియస్‌టిని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌గా పొందే వీలు కల్పించారు. ఈ పన్ను సిజియస్‌టి మరియు ఐజియస్‌టి మొత్తానికి సమానంగా ఉంటుంది.

ఈ విధానంలో ఎగుమతులపై పన్ను ఉండదు. అంతేకాక ఎగుమతులకు నిర్దేశించిన వస్తుసేవ సరఫరాపై చెల్లించిన పన్ను తిరిగి పొందే అవకాశం లేదు.

పన్ను చెల్లింపుదారులు తమకు సరఫరా చేయబడిన వస్తుసేవలపై చెల్లించిన పన్నును (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) చెల్లించవలసిన పన్ను (అవుట్ పుట్ ట్యాక్స్) నుండి మినహాయింపు వెసలుబాటు కల్పించారు. అయితే కేంద్ర జియస్‌టి అనగా సిజియస్‌టి నుండి రాష్ట్ర జియస్‌టి (యస్‌జియస్‌టి)కి పరస్పరం ఈ మినహాయింపును పొందలేరు.

సరళీకృత నామకరణ విధానం (హెచ్‌యస్‌యస్) కోడ్ ద్వారా వస్తువులు మరియు సేవ గణాంకాల కోడ్ (యస్‌ఏసి) ద్వారా సేవల వర్గీకరణ జరుగుతుంది.

ఈ విధానంలో పన్ను చెల్లింపుదారుల నమోదు, పన్ను రేట్లు, పన్నులు చెల్లించే విధానం, పన్నుల చెల్లింపు కేంద్రంతో సహా అన్ని రాష్ట్రాలలో దాదాపు ఒకటే విధంగా ఉంటాయి. జియస్‌టిని సమర్థవంతంగా నిర్వహించడానికి పైన తెలిపిన సమాచార సాంకేతిక పరిజ్ఞానం జియస్‌టియన్ రూపంలో అందుబాటులో ఉంటుంది.

వివిధ రకాల వస్తువులు మరియు సేవలపై విధించే పన్ను రేట్లను జియస్‌టి మండలి సూచనలమేరకు 4 నుండి 5 స్లాబులుగా నిర్ణయించే అవకాశం ఉంది. అలాగే, పన్ను నుండి మినహాయింపబడే వస్తువులు, సేవలు జియస్‌టి మండలి సూచనలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉంటాయి.

**జియస్‌టి వల్ల లాభాలు**

జియస్‌టి వల్ల పన్ను చెల్లింపు దారులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి.

ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో విధిస్తున్న 9 రకాల పన్నులు, 8 రకాల కేంద్ర పన్నుల స్థానంలో జియస్‌టిని విధిస్తారు. దీనివలన పన్నుపై పన్ను ప్రభావం తొలగిపోయి దేశ వ్యాప్తంగా ఒకటే ఏకీకృత జాతీయ మార్కెట్ ఏర్పడుతుంది. ప్రస్తుతం ఉన్న వివిధ రకాల పన్నుల భారం (30%-35%) నుండి (18%-26%) వరకు తగ్గవచ్చు, నిర్వహణ వ్యయం, న్యాయ పరమైన చిక్కులు తగ్గుతాయి. వనరుల సద్వినియోగం, సమయపాలన పెంపొందుతాయి. ఇందులో ప్రధానంగా స్వీయ మదింపు వలన పన్ను చెల్లింపుదారులు పన్ను కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు తొలుగుతాయి.

**ముగింపు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జియస్‌టిని ఏప్రిల్ 1, 2017 నుండి అమలు చేయలని నిర్ణయించాయి. జియస్‌టి పన్ను విధానంవల్ల ప్రస్తుతం రాష్ట్రాల మధ్యవున్న అసమానతలు తొలిగిపోయే అవకాశం వుంది.

జియస్‌టి దేశ ఆర్థికాభివృద్ధికి ఊతం కల్పించి ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చుతుందన డంలో సందేహం లేదు. ఉద్యోగ అవకాశాలు పెరిగి వ్యాపార రంగంలో అనేక ఇబ్బందులు తొలగడానికి అవకాశమేర్పడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే వేగవంతమైన దేశాభివృద్ధికి జియస్‌టి అమలు నిస్సందేహంగా ఒక మైలురాయి. ■

# పరోక్ష పన్నుల సంస్కరణ - వస్తు సేవల పన్ను (GST)





**జియస్‌టి గమ్యస్థాన పన్నుగా చెప్పవచ్చును. అనగా కొనుగోలు, అమ్మకాలతో సంబంధము లేకుండా, ఎక్కడైతే వస్తువు లేదా సేవ వినియోగింపబడుతుందో పన్ను విధింపు మరియు చెల్లింపు అక్కడే జరుగుతుంది . తెలంగాణాలో ఉత్పత్తి అయిన వస్తువులు కర్ణాటకలో అమ్మినప్పుడు పన్ను కర్ణాటకలో చెల్లింప బడుతుంది. జియస్‌టి ఒక గొప్ప సంస్కరణగా అమలు కావాలంటే వర్తక వ్యాపారులు వారికి జియస్‌టి వలన కలిగే లాభాలను వినియోగదారులకు బదలా యించాలి. అప్పుడేఈ సంస్కరణలకు విలువ ఉంటుంది.**

ప్రభుత్వ ఆదాయ వనరులలో పన్నులు అతి ముఖ్యమైనవి. పన్ను విధింపు మరియు వసూలు అనేవి రాజ్యాంగ అనుమతి మరియు ప్రకరణాలకు లోబడి ఉండాలి. ప్రత్యక్ష పన్నుల పరిధి ఉదాహరణకు ఆదాయపు పన్ను పరిధిపై కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. పరోక్ష పన్నుల పరిధి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల మధ్య విభజించ బడినవి. ప్రత్యక్ష పన్నుల్లో పన్ను చెల్లింపుదారు నేరుగా ప్రభుత్వానికి చెల్లిస్తారు. పరోక్ష పన్నులకు పన్నులు చెల్లింపు దారులు ఒకరైతే, వాటిని వారి తరపున చెల్లించే వారు వేరు. అందుకే వాటిని పరోక్ష పన్నులు అంటారు. మనదేశంలో ప్రస్తుతము చాలా రకాల పన్నులు ఉన్నాయి . దిగుమతుల పై కస్టమ్స్ డ్యూటీ, ఒక రాష్ట్రము నుండి ఇంకొక రాష్ట్రానికి అమ్మకాలపై సి.ఎస్.టి, ఒకే రాష్ట్రములో అమ్మకాలపై వ్యాట్, స్థానిక సంస్థలు విధించే సెస్, డ్యూటీలు కేంద్ర ప్రభుత్వం రాబట్టే సేవా పన్ను కొన్ని పరోక్ష పన్నులకు ఉదాహరణలు.

రాజ్యాంగ ప్రకరణము 246 షెడ్యూల్–VII ప్రకారము పరోక్ష పన్నుల విధింపు మరియు వసూలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ఇన్ని రకాల పన్నులు, వాటి విధి విధానాలు, వాటిని విధించే పరిధుల వలన వినియోగదారుల పై ఎక్కువ భారము పడుతుంది. పన్నుల అమలు విధానము కూడా క్లిష్టతరంగా ఉంది . పన్నుల పై తిరిగి పన్నులు కూడా ఒక సమస్య. పన్నుల విధింపు పై ఒక రాష్ట్రము ఒక రేటు మరొక రాష్ట్రము మరో




**ప్రొఫెసర్ వి. ఉషాకిరణ్,** డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
E-mail: usha_ou@yahoo.co.in

రేటును అమలు చేస్తున్నాయి. 'ఒకే దేశం, ఒకే పన్ను' నినాదముతో ప్రస్తుత NDA ప్రభుత్వము వస్తు సేవా పన్ను (GST) విధింపు కొరకై 2016లో పార్లమెంటు ఆమోదాన్ని పొందింది. ఈ చట్టము అమలు చేసేందుకు 122 వ రాజ్యాంగ సవరణ కూడా జరిగినది. ఈ సవరణ ప్రకారము కేంద్రము మరియు రాష్ట్రాలు వస్తు మరియు సేవా పన్నులను ఏకరీతిగా అమలు చేయవచ్చును. మన దేశములో ఉభయ ద్వంద్వ పద్ధతి అమలు చేయనున్నారు. ఈ పద్ధతి ప్రకారము పన్ను విధింపు మూడు రకాలుగా ఉంటుంది.

GST గమ్యస్థాన పన్నుగా చెప్పవచ్చును. అనగా కొనుగోలు, అమ్మకాలతో సంబంధము లేకుండా, ఎక్కడైతే వస్తువు లేదా సేవ వినియోగింపబడుతుందో పన్ను విధింపు మరియు చెల్లింపు అక్కడే జరుగుతుంది . తెలంగాణాలో ఉత్పత్తి అయిన వస్తువులు కర్ణాటకలో అమ్మినప్పుడు పన్ను కర్ణాటకలో చెల్లింప బడుతుంది.

వస్తుసేవా పన్ను విధింపు వలన అంతర్జాతీయ వర్తకముపై దేశ ఆర్థిక వ్యవస్థపై దేశీయ వర్తక సంస్థలపై, వినియోగదారులపై ప్రభావము పడుతుంది. పన్ను విధింపు మొత్తము సరఫరా గొలుసులో వ్యాపింప బడుతుంది. వస్తు / సేవా సరఫరా గొలుసులో ప్రతి దశలో లేదా ఎక్కడైతే వస్తు/ సేవా విలువ పెరుగుతుందో అక్కడ పన్ను విధిస్తారు.

దీనివలన GST ఇన్‌పుట్ పన్ను క్రెడిట్ ఉత్పత్తిదారులకు వర్తకులకు మరియు డీలర్లకు లభ్యమవుతుంది. ఇన్‌పుట్ పన్ను క్రెడిట్ ఔట్‌పుట్ సరఫరా విధించే GST నుండి తగ్గించుకొని మిగిలిన మొత్తాన్ని డబ్బు రూపములో చెల్లిస్తారు.

### వర్తకులు చెల్లించాల్సిన GST = GST on output - GST on input credit

వస్తు సేవ సరఫరా వర్తకుల, డీలర్ల వార్షిక ఆదాయము రూ. 20 లక్షలు మించితే వారు మాత్రమే GST పరిధిలోకి వస్తారు.

### జియస్‌టి పాలక సమితి

జియస్‌టి విధింపు, వసూళ్ళ నిబంధనల రూపకల్పనకు జియస్‌టి పాలక సమితి ఏర్పడినది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రులు సభ్యులుగా ఈ పాలక సమితి జియస్‌టి రేట్లు, మినహాయింపులు నిర్ణయిస్తుంది. ప్రస్తుతము 26% అత్యధికంగా, 18, 12, 6, 4 రేట్లను కేంద్ర ప్రభుత్వము ప్రతిపాదించినది. ఈ రేట్లు సభ్యులందరి ఆమోదము తర్వాతనే చట్టబద్ధీక రించ బడతాయి.

ఇంతకుముందు చెప్పిన విధంగా GST వలన రాష్ట్ర ప్రభుత్వాలు పన్ను విధించే లేదా సవరించే అవకాశము కోల్పోతాయి. ఈ విషయములో గల స్వతంత్ర ప్రతిపత్తిని రాష్ట్రాలు కోల్పోతాయి. రాష్ట్ర VAT నుండి GST పరిధిలోనికి రావడానికి చాలా రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. రాష్ట్ర ఆదాయాల్లో కూడా గణనీయమైన తగ్గుదల కనిపించ వచ్చును. ముఖ్యంగా ఉత్పత్తి ఎక్కువగా చేసే తమిళనాడు, గుజరాత్, కేరళ మొదలగు రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. కేంద్ర ప్రభుత్వ అంచనా ప్రకారం, GST అమలు తర్వాత రాష్ట్రాలకు సుమారు 56వేల కోట్ల పన్ను నష్టము వస్తుంది. ఏ రాష్ట్రాలైతే నష్టాన్ని పొందుతాయో వాటికి ఐదేళ్ళపాటు నష్ట పరిహారాన్ని చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించారు. ఈ విషయము కూడా GST పాలక సమితి పరిధిలోనే ఉన్నది. పన్ను ఏకరీతిగా ఉన్నట్టుగానే పన్ను విధింపు కూడా ఒకే ప్రభుత్వము అంటే కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని కేంద్ర ప్రతిపాదన. పన్ను రేటు అధికంగా ఉంటే ప్రజలకు భారమవుతుంది. ద్రవ్యోల్బణము పెరుగుతుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని పన్ను రేట్లు నిర్ణయించాల్సి ఉంటుంది. ప్రస్తుతము GST నుండి మినహాయింపు పొందిన ఉత్పత్తుల్లో ముడిచమురు, సహజ వాయువు, విమానాల్లో ఉపయోగించే ఇంధనము , డీజిల్ మరియు పెట్రోల్ కలవు.

## GST Network :

పన్ను మదపుదారులను రాష్ట్ర ప్రభుత్వాలను మరియు కేంద్ర ప్రభుత్వాలను అనుసంధానము చేయడానికై ఒక జీఎస్‌టీఎన్ అనే నెట్‌వర్క్ (GST Network) ఏర్పడింది. దీని ద్వారా పన్ను మదుపు దారులు, రిజిస్ట్రేషన్, రిటర్న్ సమర్పించడము పన్ను చెల్లింపులు చేసుకొనవచ్చును. GSTN రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా సేవలను అందిస్తుంది. ఒక డీలరుకు క్రెడిట్ ఎంత ఉంది, దానిని పన్నులో ఎలా సర్దుబాటు చేయవచ్చును మొదలగు అంశాలన్ని GSTN దానంతటదే సవరిస్తుంది.

### ముగింపు :

GST సంస్కరణ లోని కీలక అంశాలు

- మొదటిసారిగా వస్తువులకు, సేవలకు ఒకే రీతిలో పన్ను విధించబడును.
- ప్రస్తుత పరోక్ష పన్నులు చాలా వరకు GST లో కలుపుతారు.
- సేవ అనేది ఎక్కడయితే అందించ బడుతుందో అక్కడే పన్ను విధిస్తారు.
- వస్తువుల వినియోగము లేదా కోనుగోలు జరుగుతుందో అక్కడే GSTపన్ను విధిస్తారు.
- GST విధింపు, వసూళ్ళ నిబంధనల రూపకల్పనకు GST పాలక సమితి ఏర్పడింది.
- పన్ను మదుపుదారులను రాష్ట్ర ప్రభుత్వాలను, కేంద్ర ప్రభుత్వాలను అనుసంధానం చేయడానికై ఒక జీ ఎస్ టీ ఎన్ అనే నెట్‌వర్క్ (GST Network) ఏర్పడినది.

ఏది ఏమైనప్పటికీ, ఏప్రిల్ 1, 2017 నుంచి జియస్‌టిని అమలుచేయాలని కేంద్రం భావిస్తోంది. GST ఒక గొప్ప సంస్కరణగా అమలు కావాలంటే వర్తక వ్యాపారులు వారికి GST వలన కలిగే లాభాలను వినియోగదారులకు బదలా యించాలి. అప్పుడేఈ సంస్కరణలకు విలువ ఉంటుంది. ■

**విదేశీ పెట్టుబడులు**

# పన్ను ప్రోత్సాహకాలతో తయారీ రంగానికి ఊతం




**రానున్న 2020వ సంవత్సరంనాటికి మనదేశం 29 సం॥ల సగటు వయసుతో ప్రపంచంలోనే అత్యంత యువదేశంగా నిలవనున్నది. అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్ళడానికి మొత్తం ప్రపంచంలో యువశక్తి 56 మిలియన్ల మేర తక్కువగా ఉంటే, మనదేశంలో మాత్రం, 47 మిలియన్ల మంది అధికంగా ఉంటారు. కనుక అధిక జిడిపి రేటు సాధించడానికీ, అభివృద్ధి వేగాన్ని ఇనుమడింప చేయడానికీ, మానవ వనరులను సక్రమంగా వినియోగించుకోవాలి.**

రానున్న 2020వ సంవత్సరంనాటికి మనదేశం 29 సం॥ల సగటు వయసుతో ప్రపంచంలోనే అత్యంత యువదేశంగా నిలవనున్నది. అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్ళడానికి మొత్తం ప్రపంచంలో యువశక్తి 56 మిలియన్ల మేర తక్కువగా ఉంటే, మనదేశంలో మాత్రం, 47 మిలియన్ల మంది అధికంగా ఉంటారు. కనుక అధిక జిడిపి రేటు సాధించడానికీ, అభివృద్ధి వేగాన్ని ఇనుమడింప చేయడానికీ, మానవ వనరులను సక్రమంగా వినియోగించుకోవాలి. మానవ వనరులను మనం ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలను మెరుగు పరచడం ద్వారానే సమర్ధవంతంగా వినియోగించుకోగలం. ఈ లక్ష్యాన్ని సాధించడం కోసం మన తయారీరంగం సమర్ధమైనది. సేవల రంగం నుండి జిడిపిలో అధికభాగం చేకూరుతున్నప్పటికీ, దీర్ఘకాలంలో ఏదేశానికైనా తయారీ రంగమే స్థిరమైన ప్రగతినిచ్చేది. గత కొంతకాలంగా మన తయారీ రంగం వాటా జిడిపి లో 16 శాతంవద్దే నిలిచిపోయింది. కనుక, ఈ రంగంపై మరింతదృష్టి సారించాల్సిన అవసరం ఉన్నది.

**జాతీయ తయారీ విధానము (మేక్ ఇన్ ఇండియా):**

దేశ అభివృద్ధి ఎజెండాలో జనసామాన్యానికి ప్రయోజనం కలిగించిన ఏ విధాన పరమైన మార్పు అయినా, అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ఎక్కడైనా ఆటంకం లేదా 'స్పీడ్ బ్రేకర్' ఉంటే, వాటినధిగమించడానికి 'జాతీయ తయారీ విధానం' తగు చర్యలను తీసుకుంటున్నది. ముందుగా నిర్ణయించిన ప్రకారం, 2025 నాటికి 25 శాతం జిడిపిని సాధించడానికి ఉన్న ఆటంకాలను తొలగిస్తున్నది. మన తయారీ రంగం మెక్కిన్సే నివేదిక ప్రకారం, 2025 నాటికి, 90 మిలియన్ల ఉపాధి అవకాశాల సృష్టితో పాటు, ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన ఉత్పత్తిని సాధించే సామర్థ్యం కలిగి ఉన్నదని తెలుస్తున్నది. ఈ అంచనాను సుసాధ్యం చేసేందుకు, తయారీ రంగం–జాతీయ పెట్టుబడులు, ఎన్.ఐ.ఎం.జడ్. ను ఏర్పాటు చేశారు. మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యమిస్తూ, ఈ సంస్థ తన ప్రోత్సాహక చర్యలను ఆరంభించింది. తయారీ రంగంలో పెట్టుబడులకు సంబంధించిన అన్ని అవసరాలకూ కలిపి ఈ సంస్థ ఏక గవాక్ష విధానంలో పని చేస్తుంది. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం, దేశంలోని పెట్టుబడులలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. బహుళజాతి సంస్థలకు తయారీ రంగంలో ప్రాధాన్యం పెరిగింది. దీనికి, స్కిల్ ఇండియా కార్యక్రమం తోడయింది.

**డా. అమియకుమార్ మహాపాత్ర,** ఫార్చ్యూన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్, న్యూ ఢిల్లీ.
E-mail: amiyaacademics@gmail.com

**తయారీ రంగం - పన్ను సంస్కరణలు:**

- జి.ఎస్.టి. చట్ట రూపంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పరోక్ష పన్నుల సంస్కరణలను ప్రారంభించింది. ఈ చట్టాన్ని, మన ఆర్థిక వ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పుగా వర్ణిస్తున్నారు.
- అసంఖ్యకంగా ఉన్న పరోక్ష పన్నులను సంఘటితపరచి, ప్రామాణీకరించి, తయారీ రంగ వ్యయాన్ని గణనీయంగా తగ్గేటట్లు చేయగలిగారు. ఇంతవరకూ మన తయారీరంగానికి అనేక స్థాయిల్లో చెల్లించ వలసి వస్తున్న అనేక పన్నులు భారంగా పరిణమించాయి. ఇప్పుడు, ఈ జి.ఎస్.టి. వల్ల కొంత ఊపిరి పీల్చుకునే అవకాశం కలిగింది.
- వివిధ రాష్ట్రాలలో వివిధతీరుల్లో ఉన్న పన్నులు అంతర్రాష్ట్ర వాణిజ్యంలో ఆటంకంగా మారాయి. నేడు ఈ జి.ఎన్.టి. వల్ల, ఈ అంతరాలు తొలగిపోయి, ధరల స్థిరీకరణకు అవకాశం, ఏర్పడు తున్నది. దీనివల్ల, ఉత్పాదకునికీ, వినియోగదారునికీ కూడ వెసులుబాటు. అంతర్రాష్ట్ర వ్యత్యా సాలు తొలగిపోయి, ఒకే జాతీయ మార్కెట్ పటిష్టంగా మారుతుంది.
- జి.ఎస్.టి అమలు వల్ల, ఉత్పత్తి వ్యయం, 15-25 శాతం తగ్గి, ద్రవ్యోల్బణ స్థితిని నియంత్రించి, తయారీ రంగంలో లాభదాయకతను ఇనుమడింపచేస్తుంది.
- జి.ఎస్.టి అమలుతోపాటు, ప్రభుత్వం సమస్యలులేని, పెట్టుబడిదారులకు అనుకూలంగాఉండే తయారీ రంగాన్ని సృష్టించి, యావత్ ప్రపంచానికీ ఆకర్షణీయంగా నిలిపింది.
- ఇటీవలి బడ్జెట్లో, ఏప్రియల్, 2016 నుండి, మార్చి, 2019 మధ్యకాలంలో ప్రారంభమైన అంకుర సంస్థలకు మొదటి ఐదు లాభదాయక సంవత్సరాలలో, మూడింటికి, ప్రభుత్వం పన్ను మినహాయింపు ప్రకటించింది.
- మార్చి 01, 2016 తరువాత నమోదైన నూతన తయారీ సంస్థలకు 25 శాతం గానీ, లేదా సర్ ఛార్జి, సెస్సులు (ఇతర సంబంధిత నియమాలతో) రెంటిలో ఏది గత సంవత్సరం కన్నాతక్కువైతే దానిని చెల్లించే వెసులుబాటు కల్పించారు.
- చిన్నతరహా రంగాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో, ఐదు కోట్ల రూపాయలకన్నా, తక్కువ టర్నోవరు కలిగిన సంస్థలకు, కార్పోరేట్ పన్ను మినహాయింపును ప్రకటించింది.
- దేశీ పరిశ్రమల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, పోటీపడగల శక్తిని పెంచేందుకు, కస్టమ్స్ సుంకాలను కూడ తగ్గించి మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రభుత్వం మరింత ఆకర్షణీయం చేసింది.
- విదేశీ పెట్టుబడిదారులకు ఎం.ఏ.టి. మినహాయింపు సౌకర్యాన్ని తిరిగి కలగచేసి, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి మరిన్ని ఊపిరులూదింది. ముఖ్యంగా, ప్రత్యేక ఎగుమతుల మండళ్ళలో ఉన్న తయారీ దారులకు ఇది నూతన జవజీవాలనిస్తుంది.
- మూలధన సామగ్రిని ఎటువంటి సుంకాలూ లేకుండా ఎలక్ట్రానిక్ సామగ్రిని దిగుమతి చేసుకునే వెసులుబాటు కల్పించింది.

**ముగింపు:**

అర్థికవ్యవస్థ అవసరాలకనుగుణంగానే ఆచరణాత్మకంగా విధాన నిర్ణయాలుండాలి. మనదేశ తయారీ రంగం ప్రధానంగా సాంకేతికత ఆధారంగా కాకుండా, వనరుల ఆధారంగా ఉన్నది. కనుకనే ఉత్పత్తిక వసరమైన ఇన్‌పుట్ వ్యయం, తదితర పన్నులు రంగాన్ని క్లిష్టంగా చేశాయి. దీనిని సులభ సాధ్యం చేయడానికి, పన్నురాయితీలు/ మినహాయింపులు, తగ్గింపులు వంటి సౌలభ్యాలను కల్పించడం ఉచితంగా ఉంటుంది. దీనికితోడు, యంత్రపరికరాలు, సాంకేతికతలను కూడ దిగుమతి చేసుకోనిస్తే, మరింత వెసులుబాటు కలుగుతుంది. అయితే, ఎటువంటి ప్రోత్సాహకాలైనా, వాటి ఫలితం ప్రయోజనకరంగా ఉంటేనే సత్ఫలితాల నిచ్చినట్లు కదా! మొత్తంమీద, జి.ఎస్.టి. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని ఘన విజయం వైపు నడిపిస్తుందని ఆశిద్దాం.

■

## గమనిక


**వ్యాసకర్తలకు సూచన** యోజన మాసపత్రికకు వ్యాసాలు పంపేవారు తమ వ్యాసం సాఫ్ట్ కాపీని పేజిమేకర్ 6.5 లేదా 7 మరియు "అను" 7 ఫాంట్‌లో, వర్డ్‌లోనూ పంపాలి. వ్రాతప్రతిని కూడ హామీ పత్రంతో కలిపి పోస్టుద్వారా పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదం, అనుసరణ కాదనీ, మరే పత్రికకూ పంపలేదనీ, ఇంతకుముందు పుస్తకంగా ముద్రించలేదని పేర్కొనాలి. రచనలు 15వ తేది లోపు మాకు చేరాలి. ప్రచురణకు నోచుకోని రచనలు తిరిగి పంపబడవు. దీనపై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకూ చోటులేదు. గమనించగలరు.

***సీనియర్ ఎడిటర్***

యోజన తెలుగు మాసపత్రిక, 205, రెండవ అంతస్థు, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ - 500 080.

E-mail: yojana_telugu@yahoo.co.in - yojana.telugu@nic.in

# భారత్‌లో ప్రత్యక్ష పన్నుల దశ-దిశ




**వివిధ కారణాలు, కోర్టు కేసులవల్ల పన్ను వసూళ్ళు మందగించడం పట్ల కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ విషయాల్ని త్వరితగతిలో పరిష్కరించిన పక్షంలో పన్ను ఆదాయం మరింత పెరుగుతుంది. 2016-17 బడ్జెట్ ప్రకారం వసూలుకాని మొత్తం పన్ను ఆదాయం రూ. 7,00,761 కోట్లు అయితే అందులో ప్రత్యక్ష పన్ను వాటా రూ. 5,64,403 కోట్లు అందులో రూ. 4,97,846 కోట్లు వివాదాల్లో చిక్కుకున్నదే. ఈ సందర్భంగా ప్రత్యక్ష పన్నుల నియమావళి (Direct Taxes Code) గురించి ఆలోచించాల్సిన అవసరం ఎంతైన ఉంది.**

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు 1985లో మొదలైనప్పటికీ, ప్రముఖంగా ఆర్థిక సంస్కరణలు మొదలైంది 1991 సం॥ నుండి అని చెప్పాలి. గతంలో వివిధ కమిటీలు - జాన్ మత్తయ్ కమిటీ (1953), నికోలాస్ కాల్డర్ కమిడీ (1956), వాంఛూ కమిటీ (1970), సంస్కరణల గురించి ప్రస్తావించాయి. అయితే రాజా. జె. చెల్లయ్య కమిటీ (1991) సిఫార్సులను దశల వారిగా అమలు చేశారు. ఇందులో భాగంగానే, దేశ ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న పన్నుల (ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులు) విధానాల్లో కూడా మార్పులు వాటి ప్రభావంవల్ల ప్రత్యక్ష పన్నుల ఆదాయంలో చోటుచేసుకున్న పరిణామాలు ప్రస్తావించడం ఈ వ్యాస ముఖ్యోద్దేశం. అవసరమైన చోట పరోక్ష పన్నుల ఇతరత్రా విషయల ప్రస్తావన ఉండడం సహజం.

అభివృద్ధి చెందుతున్న దేశాలోలాగే భారత్‌లో మొత్తం పన్నుల ఆదాయంలో ప్రత్యక్ష పన్నుల శాతం తక్కువగానూ పరోక్ష పన్నుల శాతం చాలా ఎక్కువగా ఉండేవి. ప్రత్యక్ష పన్ను చెల్లింపుదారులు దేశ జనాభలో 1 శాతానికి మించి ఉండేవారు కాదు. పైగా మినహాయింపులు ఎక్కువ. పన్ను విధానలో సరళతరం లోపించడంవల్ల, క్లిష్టతరం కావడం వల్ల పన్ను చెల్లింపుల్లో జాప్యం, కోర్టు కేసులకు ఎక్కువ అవకాశం ఉండేది. దీనికి తోడు పన్ను రేట్లు అధికంగా ఉండడం వల్ల పన్ను ఎగవేత ధోరణి ప్రభలంగా ఉండేది. పన్ను వసూళ్ల విధానంలో తగినంత పటిష్టత లేకపోవడం వల్ల పన్ను ఆదాయం రావాల్సిన మేరకు వచ్చేది కాదు.

### ప్రత్యక్ష పన్నులు - సంస్కరణలు

పన్నుల సంస్కరణల ప్రధానోద్దేశం, పన్నుల విధానం సరళీకృతం చేయడం, ఎక్కువగా ఉన్న పన్ను శ్లాబ్‌లకు కుదించడం, పన్ను పరిధిని పెంచడం, పన్ను రేట్లను తగిన రీతిలో సవరించడం, పన్ను చెల్లింపుదారులకు పన్ను చెల్లించే క్రమంలో ఎదుర్కోనే ఇబ్బందులను తొలగించడం మొదలైనవి. పై చర్యల ద్వారా పన్ను ఆదాయాన్ని పెంచు కోవడం కూడా ముఖ్యమైన లక్ష్యమే. ప్రత్యక్ష పన్నులో ప్రస్తావించ దగ్గవి ముఖ్యంగా రెండు పన్నులు : 1) వ్యక్తిగత ఆదాయ పన్ను 2) కార్పోరేటు ఆదాయ పన్ను.

### వ్యక్తిగత ఆదాయ పన్ను

1985-86కు పూర్వం 8 శ్లాబులుగా ఉన్న ఆదాయం పన్నును 1985-86 మొదటి సారిగా 4 శ్లాబులకు తగ్గించారు. ఆ తర్వాత సంస్కరణల్లో భాగంగా వాటిని 3 శ్లాబ్‌లకు

**ప్రొఫెసర్ ఆర్. సుదర్శన్ రావు,** సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మండలి.
**డా॥ ఎన్. శ్రీదేవి,** అసోసియట్ ప్రొఫెసర్, సెంటర్ ఫర్ ఎకనమిక్ & సోషల్ స్టడీస్. E-mail: nsreedevi@cess.ac.in

కుదించారు. క్రింది స్థాయిలో ఉన్న పన్ను శ్లాబ్ రేటును 1985–86లో 25% గా నిర్ణయిస్తే దాన్ని 1990–92లో 20% గాను 1997–98లో 10 శాతానికి తగ్గించారు. అదే విధంగా 1985లో పై స్థాయిలో ఉన్న పన్ను శ్లాబ్ రేటు 50 శాతంగా ఉంటే దాన్ని 1995–96లో 40 శాతంగాను, 2000–01లో 35 శాతంగాను 2003–04లో 30 శాతానికి తగ్గించారు. పన్ను మినహాయింపుల్లోనూ మార్పులు తీసుకొని రావడం జరిగింది. క్రమక్రమంగా పన్ను మినహాయింపులను తగ్గించారు. పన్ను చెల్లింపు ఫారాలను సరళీకృతం చేస్తూ అంతర్జాల చెల్లింపు విధానాన్ని ప్రవేశపెట్టారు.

## కార్పోరేటు పన్ను

ఆదేవిధంగా కార్పోరేటు సంస్థలపై విధించే ఆదాయ పన్నుల్లోను ఇటువంటి మార్పులు చేశారు. కనీస ప్రత్యామ్నాయ పన్ను (Minium Alternative Tax) విధానాన్ని 1996–97లో ప్రవేశపెట్టారు. దీంతో పెట్టుబడి మార్కెట్ (Capital market) పురోగతి బాటపట్టింది.


## పన్ను ఆదాయం–సంస్కరణల ఫలితాలు

ప్రత్యక్ష పన్నుల ఆదాయం, జాతీయ స్థూల ఉత్పత్తిలో (జిడిపి) 1990–2000 దశాబ్దంలో 1.73 శాతంగా ఉంటే 2000–2010 దశాబ్దంలో 3.59 శాతానికి పెరిగింది. 2010–16 నాటికి ఈ శాతం 3.85 కు చేరింది. ఈ విధంగా ప్రత్యక్ష పన్నుల శాతం పెరగాడానికి కార్పోరేట్ సంస్థల నుండి వచ్చిన ఆదాయ పన్ను దోహదపడింది.

కాని సంస్కరణల ఫలితాలు పరోక్ష పన్నుల విషయంలో వేరుగా ఉన్నాయి. జిడిపిలో పరోక్ష పన్నుల శాతం తగ్గుతూ వస్తోంది. అంటే దీని అర్థం పరోక్ష పన్నులపై ఇంతకాలం ఆధారపడుతూ ఉన్న భారతదేశం క్రమక్రమంగా, అభివృద్ధి చెందిన దేశాలవలే, ప్రత్యక్ష పన్నులపై ఆధార పడడం మొదలుపెట్టింది. ఇది శుభ పరిణామం.

## చేపడుతున్న చేపట్టవలసిన చర్యలు

వివిధ కారణాలవల్ల, కోర్టు కేసులవల్ల పన్ను వసూళ్ళు మందగించడం పట్ల కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ విషయాల్ని త్వరితగతిలో పరిష్కరించిన పక్షంలో పన్ను ఆదాయం మరింత పెరుగుతుంది. 2016–17 బడ్జెట్ (Receipts Budget) ప్రకారం వసూలుకాని మొత్తం పన్ను ఆదాయం రూ. 7,00,761 కోట్లు అయితే అందులో ప్రత్యక్ష పన్ను వాటా రూ. 5,64,403 కోట్లు అందులో రూ. 4,97,846 కోట్లు వివాదాల్లో చిక్కుకున్నదే. ఈ సందర్భంగా ప్రత్యక్ష పన్నుల నియమావళి (Direct Taxes Code) అవసరం గురించి, కేల్కర్ కమిటీ (2002) సిఫార్సుల అమలు గురించి ఆలోచించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

# ఆదాయ పన్ను సంస్కరణలు

**పన్నులలో మార్పులు చేయటమేగాక, కాలానుగుణంగా పన్ను చెల్లింపుదారులకు సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో వివిధ సేవలు అందిస్తున్నారు. పౌరులకు పాన్ కార్డ్ / ప్రత్యేక సంఖ్యలను కేటాయించటం దగ్గర నుండీ వారు చేసిన చెల్లింపులను పర్యవేక్షించడం వాటిలో అవసరమయిన సవరణలు / మార్పులు చేయటం, రిటర్నులు దాఖలు చేయడంలో సరళత, ఆదాయం మదింపు చేసిన ఆదేశాలు సత్వరమే జారీచేయడం, ఫిర్యాదులేమైనా ఉంటే వాటిని పరిష్కరించడం వరకు అనేక సేవలు వీటిలో అంతర్భాగంగా ఉన్నాయి.**

ఆదాయ పన్ను శాఖ ప్రారంభమైనప్పటి నుండి అనేక మార్పులు జరిగాయి. పన్నులలో మార్పులు చేయటమేగాక, కాలానుగుణంగా పన్ను చెల్లింపుదారులకు సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో వివిధ సేవలు అందిస్తున్నారు. పౌరులకు పాన్ కార్డ్ / ప్రత్యేక సంఖ్యలను కేటాయించటం దగ్గర నుండీ వారు చేసిన చెల్లింపులను పర్యవేక్షించడం వాటిలో అవసరమయిన సవరణలు / మార్పులు చేయటం, రిటర్నులు దాఖలు చేయడంలో సరళత, ఆదాయం మదింపు చేసిన ఆదేశాలు సత్వరమే జారీచేయడం, ఫిర్యాదులేమైనా ఉంటే వాటిని పరిష్కరించడం వరకు అనేక సేవలు వీటిలో అంతర్భాగంగా ఉన్నాయి. సాంకేతికత అభివృద్ధి వలన ఆదాయ పన్ను ఉద్యోగులు కూడా పౌరులకు సులువుగా సత్వరమే సేవలు అందించ గలుగుతున్నారు. ఇలాంటి ముఖ్యమైన సంస్కరణలపై ఈ వ్యాసంలో వివరించడం జరిగింది

**1. శాశ్వత ఖాతా సంఖ్య:** PAN (PERMANENT ACCOUNT NUMBER)

దీన్ని ప్రతీ ఒక్క ఆదాయపు పన్ను చెల్లింపు దారునూ ప్రత్యేకంగా గుర్తించటం కోసం ఉద్దేశ్యింపబడిన, అంకెలు అక్షరాలు కలగలసిన సంఖ్య. ఈ సంఖ్య ప్రతీ ఒక్క ఆదాయపు పన్ను చెల్లింపుదారుకూ ప్రత్యేకం కావడం వల్ల, బ్యాంకులలో ఖాతా కొరకు, d-mat ఖాతా కొరకు కేంద్ర ఎక్సైజ్ మరియు కస్టమ్స్ శాఖ, అమ్మకపు పన్ను శాఖ వంటి అనేక విభాగములు ఈ సంఖ్యను వినియోగిస్తున్నాయి. e-biz అనే పోర్టల్ ద్వారా కంపెనీలను స్థాపించే సంధర్భంలో కూడా ఈ సంఖ్య అవసరం అవుతుంది. ప్రారంభంలో ఈ సంఖ్యను ఆదాయపు పన్ను శాఖ జారీచేసేది. 2003వ సంవత్సర ప్రారంభంలో, ఆర్థిక లావాదేవీలను నిర్వహించేవారి లావాదేవీలను అన్నింటినీ ఒకే గొడుగు క్రిందకు తెచ్చి, వారిని గుర్తించుటకు శాశ్వత ఖాతా సంఖ్యను వేగంగా జారీచేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. తన వద్ద ఉన్న పరిమితమైన సాంకేతిక. మానవవనరుల దృష్ట్యా, పెరుగుతున్న దరఖాస్తుల సంఖ్య నేపథ్యంలో, ఈ బాధ్యతను, UTITSL మరియు NSDL సంస్థలకు ఇచ్చారు. ఈ సంఖ్య ఇప్పుడు 25 కోట్లకు చేరుకుంది. వ్యక్తేతర వ్యాపార నిర్వహణ సమూహాలను గుర్తించడంలో శాశ్వత ఖాతా సంఖ్య ముఖ్య భూమిక పోషిస్తోంది. అందువలన, e-biz పోర్టల్ ద్వారా శాశ్వత ఖాతా సంఖ్య కొరకు అర్జీ దాఖలు చేస్తే, ఒక్క రోజులోనే దానిని జారీచేయాలని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు లక్ష్యంగా పెట్టుకుంది.

**యం. రవీంద్ర సాయి,** కమీషనర్ (పరిపాలన) ఆదాయ పన్ను శాఖ, హైదరాబాద్. ఫోన్ : 040-23236281
**కె. రఘురాం,** పౌరసంబధాల అధికారి ఆదాయ పన్ను శాఖ, హైదరాబాద్. E-mail: raghu.r.kundeti@incometax.gov.in

## 2. పన్నుల చెల్లింపులు – సరళత:

2003వ సంవత్సరానికి ముందు, ప్రత్యక్ష పన్నుల చెల్లింపు విధానం ఎంతో క్లిష్టంగా ఉండేది. నాలుగు భాగాలుగా ఉన్న చలానాను పూర్తి చేసి బ్యాంకులో చెల్లింపులు చేయవలసి ఉండేది. ఇది చెల్లింపుదారులకు భారంగా ఉండేది. 2003లో OLTAS (ONLINE TAX ACCOUNTING SYSTEM) ప్రవేశపెట్టిన తర్వాత ఈ నాలుగు భాగాల చలానా రెండు భాగాలకు తగ్గిపోయింది. 2007లో ఇది ఒక్క భాగము అయ్యింది. దీని వలన పన్ను చెల్లింపుదారులకు పన్నుల చెల్లింపుల నిర్వహణ భారం బాగా తగ్గింది.

OLTAS విధానంలో, బ్యాంకుల ద్వారా వారు చేసిన చెల్లింపులలో, అప్పటికప్పుడే ఆ తప్పులు సరిచూడటానికి, సరిదిద్దటానికి అవకాశం ఏర్పడింది. 12 వేల బ్యాంకు శాఖలలో పన్ను చెల్లింపులు అంగీకరిస్తున్నారు. తద్వారా పన్ను చెల్లింపుదారులకు సేవలు దగ్గరలోనే అందుబాటులోకి వచ్చాయి. ఏప్రిల్ 1, 2008 నుండి అమలులోకి వచ్చిన e-tax పద్ధతి వలన ఈ సరళీకరణ మరింత వేగం పుంజుకుంది. e-tax పద్ధతిలో బ్యాంకు శాఖల వద్దకు వెళ్ళవలసిన అవసరము లేకుండా, అంతర్జాలం ద్వారా లేదా ATMల ద్వారా కూడా పన్ను చెల్లింపులను అంగీకరిస్తున్నారు. ఈ చెల్లింపులు ఏ సమయంలోనైన, ఎక్కడ నుండి (ఇల్లు లేక కార్యాలయం) అయినా జరుపగలిగే సౌకర్యం కూడ అందుబాటులోకి వచ్చింది.

## 3. మూలం వద్ద పన్నుకోత (TDS):

మూలం వద్ద పన్నుకోత జరిగినప్పుడు, పన్ను చెల్లింపుదారు రిటర్నులు దాఖలు చేసినప్పుడు, పన్నుకోతదారు ఇచ్చిన సమాచారం ఆధారంగా మూలం వద్దనే పన్నుకోత జరుగుతుంది. ఆదాయ పన్ను విభాగం దృష్టిలో ఇది అంత నమ్మదగిన పద్ధతి కాదు. పన్నుకోతదారు ఇచ్చిన సమాచారం విశ్వసనీయతను విభాగము ప్రశ్నింపగలగడం వలన పన్ను చెల్లింపుదారు ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. e-TDS పద్ధతి ప్రవేశపెట్టిన తరువాత పరిస్థితి పూర్తిగా మారింది. ఈ పద్ధతిలో, పన్నుకోతదారు మూలం వద్ద పన్నుకోత జరిపి ఆ వివరాలు విభాగానికి సమర్పించాలి. అప్పుడు విభాగము పన్ను చెల్లింపుదారు రిటర్నులలో పేర్కొన్న వివరాలతో ఈ వివరాలను సరి పోల్చి పన్ను జమలను అంగీకరిస్తుంది. ఈ క్రమంలో మానవ ప్రమేయం ఏమీ అవసరం ఉండదు. అన్ని వివరాలు సరిగ్గా సమర్పించినట్లయితే పన్ను కోతదారు మూలం వద్ద జరిపిన పన్నుకోతల తాలుకు జమలు వాటంతట అవే అమలు అవుతాయి / ఇవ్వబడతాయి. దీని కోసం ప్రత్యేకంగా 16 లేదా 16A పత్రాలు విడిగా రిటర్నులతో దాఖలు చేయవలసిన అవసరం లేదు.

e-TDS పద్ధతి క్రింద, పన్నుకోత దారుచే మూలం వద్ద చేయబడిన పన్నుకోతల వివరాలు, ఎలక్ట్రానిక్ సంకేత రూపంలో (Electronic transmission) ఆదాయపు పన్ను శాఖకు సమర్పించటం సాధ్యపడుతోంది. మూలం వద్ద చేయబడిన పన్నుకోతల 66కోట్ల లావాదేవీలను e-TDS పద్ధతి క్రింద ప్రతి సంవత్సరం నిర్వహించటం జరుగుతోంది. అలాగే మూలం వద్ద చేయబడిన పన్నుకోతల రిటర్నులను కూడా ఎలక్ట్రానిక్ సంకేత రూపంలో దాఖలు చేసే వీలు కలుగుతోంది. 2012 నుండి కేంద్రీకృత TDS (CPC TDS) ను అమలులోనికి తేవడం వలన, e-TDS పద్ధతికి మరింత బలం చేకూరింది. ప్రతి సంవత్సరం జరిగే 66 కోట్ల పైబడిన లావాదేవీలను క్రోడీకరించి పన్నుమదింపు చేసే సామర్ధ్యాన్ని CPC TDS మరింతగా పెంచింది. అంతర్జాలంలోనే మూలం వద్ద చేయబడిన పన్నుకోతల వివరాల ధృవీకరణ పత్రాలు (Form16/16A) జారీచేసే వీలు కలుగుతోంది. పన్ను చెల్లింపుదారులకు అత్యంత ఖచ్చితంగా పన్నుల జమలు ఇవ్వబడుతున్నాయి.

## 4. ఆదాయ పన్ను రిటర్నుల దాఖలు, మదింపు (Processing):

e-filing పద్ధతిలో ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసే సౌకర్యాన్ని అమలులోకి తేవడం వలన, అప్పటిదాకా అమలులో ఉన్న ఆదాయపు పన్ను శాఖ కార్యాలయాలకు తప్పని సరిగా వ్యక్తిగతంగా వెళ్ళవలసిన పద్ధతికి స్వస్తి పలికారు. ఈ పద్ధతి అమలులోకి రాక ముందు, ప్రతి ఒక్క మదింపు అధికారి వద్ద దాఖలు చేయబడిన ఆదాయపు పన్ను రిటర్నులను కార్యాలయ సిబ్బంది సహాయముతో ఎవరికి వారుగా మదింపుచేసే వారు. దానివలన ఆదాయపు పన్ను రిటర్నుల మదింపులలో జాప్యం జరిగేది. మానవ తప్పిదములకు కూడా ఆస్కారము ఉండేది. ఈ లోపాలను పరిష్కరించడానికి, ఆదాయపు పన్ను విభాగము ఆదాయ పన్ను రిటర్నుల కేంద్రీకృత ప్రాసెసింగ్ కేంద్రం Centralised Processing Centre for Income tax returns (CPC ITR) ను ప్రారంభించాలని 2009లో నిర్ణయించారు. ఇప్పుడు CPC ITR ద్వారా గణక యంత్రముల సహాయంతో, e-filing పద్ధతిలో దాఖలు చేయబడిన ఆదాయపు పన్ను రిటర్నులను, ఆదాయపు పన్ను చట్టంలోని నియమ నిబంధనలు పాటిస్తూ, పన్ను చెల్లింపుదారు కట్టవలసిన మొత్తాలను గాని వారికి తిరిగి యివ్వవలసిన మొత్తాలను అత్యంత ఖచ్చితంగా మదింపు చేయడం జరుగుతోంది. ఈ పద్ధతిలో మదింపులో వేగం కూడా పెరిగింది. అంతేగాక కాగిత రూపములో దాఖలు చేయబడిన రిటర్నులను విద్యుత్ సంకేత రూపంలోకి మార్చి నిల్వచేయటం, మదింపు ఆదేశాలలో జరిగే తప్పులను సరి చేయడానికి కూడా అవకాశం ఉంటోంది.

## 5. Ayakar Seva Kendra (ASK) ఆదాయపు సేవా కేంద్రములు :

భారతదేశంలోని నలుమూలల ఉన్న ఆదాయపు పన్ను శాఖ కార్యాలయాలలోని

300 పైబడిన ఆదాయ పన్ను సేవా కేంద్రాలు తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఏక గవాక్ష పద్ధతిలో నిర్వహించబడుతున్న ఈ కేంద్రాలలో, విభాగమును ఉద్దేశించిన అన్నిలేఖలు, ఆయా కార్యాలయాలలో ఉన్న అధికారులను ఉద్దేశించిన అన్ని వినతులు స్వీకరిస్తారు. ప్రస్తుతం ఉన్న రూపములో, ఈ కేంద్రాలు చిన్నచిన్న అవసరములకు ఆయా అధికారులను వెతుక్కోవలసిన అవసరం లేకుండా చేస్తున్నాయి. ఇంకా ఈ దిగువ పేర్కొన్న సేవాలను కూడా అందిస్తున్నాయి.

I) పన్ను చెల్లింపుదారుల సేవా సంచాలకుని కార్యాలయం (Directorate of Taxpayer Services) (TPS): పన్ను చెల్లింపుదారులకు ప్రత్యేకంగా సేవలను అందించుటకు ఒక క్రొత్త పన్ను చెల్లింపుదారుల సేవా సంచాలకుని కార్యాలయం ప్రారంభింపబడినది.

II) వెసులబాటు కేంద్రము (Facilitation Services): పన్ను చెల్లింపుదారు తమ తమ పన్నుకోత / జమలు (FORM 26AS) సరిచూసుకొనుటకు, ఆదాయపు పన్ను రిటర్నుల మదింపు ప్రస్తుత పరిస్థితి, వారికి తిరిగి రావలసిన మొత్తాల వివరాల ప్రస్తుత పరిస్తితి, చిరునామా మార్పు, బ్యాంకు ఖాతా సంఖ్య మార్పు వంటి ప్రాథమిక అవసరాలు పన్ను చెల్లింపుదారులకు అందించవలసిన ఆవశ్యకతను ఈ సదుపాయాల కేంద్రాలు తీరుస్తున్నాయి. ఆదాయ పన్ను శాఖ కార్యకలాపాలు అంతర్జాలీకరణ అవుతున్న కారణంగా, పన్ను చెల్లింపుదారు సహాయం కోసం మరియు ఆయా సైట్లలోకి వెళ్ళటానికి ఈ సదుపాయాల కేంద్రాలను సంప్రదించ వచ్చు.

III) పరిష్కార కేంద్రము (Resolution services): పన్ను చెల్లింపుదారు తమ పన్ను మదింపు అధికారులను కలుసుకోకుండా ఏక గవాక్ష పద్ధతిలో తమ ఫిర్యాదుకు తగిన పరిష్కారము పొందవచ్చు.

### 6. e-మదింపు (e-assessment) సౌకర్యం:

ఆదాయ పన్ను శాఖ తన వద్ద దాఖలు చేయబడిన రిటర్నులలో కొన్నింటిని (1% కంటే తక్కువ) నిశిత పరిశీలన (scrutiny) కొరకు స్వీకరిస్తుంది. ఈ మదింపు కొరకు తగు వివరణలు ఇవ్వడానికి పన్ను చెల్లింపుదారులు ఆదాయపు పన్ను శాఖ కార్యాలయములకు తప్పని సరిగా వెళ్ళవలసి ఉంటుంది. అయితే ఇప్పుడు ఈ పద్ధతికి కొన్ని మార్పులు చేయబడ్డాయి. పన్ను చెల్లింపుదారులు ఐచ్ఛికంగా అంతర్జాలం ద్వారా తమ వివరణలు దాఖలు చేయవచ్చు. వాటిని పన్ను మదింపు అధికారి తప్పని సరిగా పరిగణన లోకి తీసుకున్న తరువాతనే ఈ విషయము లో తమ/తగు ఆదేశములను జారీ చేస్తారు. అయితే ఈ సౌకర్యం హైదరాబాద్‌తో సహా 10 నగరాలలో మాత్రమే అందుబాటులో ఉంది.

### 7. e-నివారణ్ (e-nivaran):

ఇప్పటి వరకు వివిధ వెబ్‌సైట్ల ద్వారా ఆదాయ పన్ను చెల్లింపుదారులు తమ తమ ఫిర్యాదులను దాఖలు చేస్తున్నారు. ఈ అసౌకర్యాన్ని దూరం చేస్తూ ఆదాయపు పన్ను శాఖ ఇప్పుడు ఈ క్రొత్త సౌకర్యాన్ని అమలు చేయబోతోంది. దీని ద్వారా ఆదాయపుపన్ను చెల్లింపుదారులు తమ అన్నిరకాల ఫిర్యాదులనూ ఇక్కడే దాఖలు చేసి ఎప్పటికప్పుడు ఆ ఫిర్యాదు పరిష్కరింప బడిందా లేదా అన్న విషయాన్ని ఎక్కడి నుంచి అయినా తెలుసుకో గలుగుతారు.

అందువల్ల రాబోయే కాలంలో ఆదాయ పన్ను శాఖ పన్ను చెల్లింపుదారులకు మరిన్ని సేవలను మరింత వేగవంతంగా అందిస్తుదని భావించవచ్చు. ■

## పాఠకుల స్పందన:

యోజన ఒక అద్భుతమైన పత్రిక. ముఖ్యంగా, సివిల్ సర్వీసెస్ పరీక్షల తయారీలో ఎంతో ఉపయుక్తంగా ఉన్నది. అయితే, పేజీలను రంగులలో ముద్రిస్తే, మరింత మంది పాఠకులను ఆకర్షించవచ్చు. ధన్యవాదాలు యోజనా!

– జాదవ్ సాయికుమార్, jsknayak@gmail.com

ధన్యవాదాలండి. మీ సూచన పరిశీలనలో ఉంది.

## పాఠకులకు మనవి

**యోజన తెలుగు మాసపత్రిక పాఠకుల స్పందనలను ఆహ్వానిస్తోంది. యోజన పాఠకులు, చందా దారులు, శ్రేయోభిలాషులు పత్రికలో వచ్చే వ్యాసాలపై తమ సందేహాలు, సూచనలు, స్పందనను లేఖలు, ఈ-మెయిల్ (yojana_telugu@yahoo.co.in), ట్విట్టర్ (@TeluguYojana)ల ద్వారా తెలియచేయగలరు. యోజన నాణ్యతను మరింత మెరుగు పరచడానికి మీ స్పందన ఎంతో ఉపకరిస్తుంది.**

**The Editor,**
**Yojana (Telugu), Room No. 205, Second Floor,**
**CGO Towers; Kavadiguda, Hyderabad - 500 080.**

***– ఎడిటర్, యోజన***

# పన్నుల సంస్కరణలో నవశకం




**ఆదాయపన్ను విభాగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వినియోగాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడం వల్ల ఏఏ మార్గాల్లో పన్ను ఎగవేతకు ఆస్కారం ఉందో వాటిపై దృష్టి సారించే అవకాశం లభిస్తోంది. దీని ఫలితంగా సుమారు 16 వేల కోట్ల రూపాయలు పన్ను వసూలు జరిగింది. ఆదాయపన్ను పరిమితిని పెంచడం, పన్ను చట్టాలను మరింత సరళీకరించడం, పన్ను విషయంలో ఫిర్యాదులకు తావులేకుండా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సేవలను వినియోగించుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చింది.**

ప్రస్తుత ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టినప్పటినుండి నల్లధనం సమస్యను పరిష్కరించేందుకే కంకణం కట్టుకున్నది. అధికారంలోకి వచ్చిన వెంటనే 2014 మేలో జరిగిన తొలి కేబినెట్ సమావేశంలోనే సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ ఎం.బీ.షా,జస్టిస్ అరిజిత్ పసాయత్‌లు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ప్రత్యేక దర్యాప్తు సంఘాన్ని (సిట్) నియమించింది. కొందరు వ్యక్తులు అక్రమపద్ధతుల్లో సంపాదించి, లేదా పన్నులు ఎగ్గొట్టి విదేశాల్లో పెద్ద మొత్తంలో దాచివుంచిన నల్లధనాన్ని వెనక్కి రప్పించాలని సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను పాటించడమేగాక ఈ దర్యాప్తు సంఘం నియామకం ద్వారా నల్లధనాన్ని వెనక్కి రప్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుంది.

అప్పటినుంచి నల్లధనాన్ని వెలికి తీసేందుకు తీసుకోవలసిన చర్యలపై ఈ దర్యాప్తు బృందం ఇచ్చిన సలహాలను ప్రభుత్వం పాటిస్తూ వచ్చింది. ముఖ్యంగా నగదు చెల్లింపులు, స్వీకరణ సందర్భంగా తప్పనిసరిగా పాన్ కార్డును వినియోగించేలా ఆదేశించాలనీ దర్యాప్తు సంఘం ఇచ్చిన సూచన ఇప్పుడు ఎంతో ఉపయోగపడుతోంది.

ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2016 బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ప్రకటించిన విధంగా కేంద్ర ప్రభుత్వం దేశీయంగా నల్లధనాన్ని వెలికి తీసేందుకు చేపట్టిన స్వచ్ఛంద ఆదాయ పథకం (ఐ డీఎస్) – 2016 భారీగా విజయవంతమైంది. ఈ ఏడాది జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వ తేదీ అర్ధరాత్రివరకు ముద్రిత పత్రాల ద్వారా గాని లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడం ద్వారా అప్రకటిత ఆస్తులు, ఆదాయాలను ప్రకటించి వాటికి నిర్ణీత పన్ను చెల్లించి క్రమబద్ధం చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

ఐడీఎస్ పథకం కింద గడువు ముగిసే సమయానికి (సెప్టెంబర్ 30, అర్ధరాత్రి వరకు) ఇలా వచ్చిన 64,275 దరఖాస్తుల ద్వారా 65,250 కోట్ల రూపాయల మేరకు అప్రకటిత ధనం వెల్లడైనట్టు అధికారులు తెలిపారు.

వీటితో పాటు విదేశాల్లో దాచిన సొమ్ముపై పన్నుల ఎగవేతను ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ చట్టం (పిఎంఎల్ఏ), ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్మెంట్ చట్టాల కింద తీవ్ర నేరంగా పరిగణించడమేగాక, విదేశాల్లో అక్రమంగా దాచిన సొమ్ముకు సరిపడా స్వదేశంలో ఆస్తులను జప్తుచేసేందుకు వీలుగా

**డి.ఎస్.మాలిక్,** అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఎం&సి), పత్రికా సమాచార కార్యాలయం, భారత ప్రభుత్వం.
E-mail: dprfinance@gmail.com

నల్లధనం నిరోధక చట్టాన్ని తయారు చేయడమేగాక, బినామీ చట్టానికి కూడా సవరణలు చేశారు. వీటితోబాటు పన్నులు ఎగవేసిన వ్యక్తులు ఇతర దేశాల్లో అక్రమంగా సంపాదించిన ఆస్తుల వివరాలకు సంబంధించి పరస్పర సమాచార మార్పిడికి అవసరమైన కొన్ని, అంతర్జాతీయ స్థాయి ఒప్పందాలు కూడా కేంద్ర ప్రభుత్వం చేసుకుంది. అమెరికాతో ఎఫ్ఏటీసీఏ ఒప్పందం, గతంలో మారిషస్‌తో కుదుర్చుకున్న ఒప్పందానికి సవరణలు చేయించడమేగాక, స్విట్జర్లాండ్‌తో సహా పలు దేశాలతో ఆటోమేటిక్ ఎక్స్ఛేంజి ఆఫ్ ఇన్ఫర్మేషన్, బేస్డ్ ఏరోసన్ అండ్ ప్రాఫిట్ షేరింగ్ (బిఈపీఎస్), ప్లేస్ ఆఫ్ ఎఫెక్టివ్ మేనేజ్మెంటు (పీఓఈఎం) వంటి పలు ఒప్పందాలు కుదుర్చుకుంది.

హెచ్ ఎస్ బీ సీ లో సుమారు 8 వేల కోట్ల రూపాయలకు సంబంధించిన 175 కేసులకుగాను,164 కేసులలో ప్రోసిక్యూషన్‌కు చర్యలు తీసుకోవడమేగాక, ఇంటర్నేషనల్ కన్సార్టియం ఆఫ్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్లు వెల్లడించిన వివరాల ఆధారంగా విదేశాల్లో దాచిన 5 వేల కోట్ల రూపాయలకు సంబంధించి 55 కేసులలో కూడా విచారణ ప్రారంభించింది. అలాగే 250 పనామా కేసులకు సంబంధించి పత్రికలు వెల్లడించిన వివరాల ఆధారంగా పన్ను ఎగవేతదారులపై పెద్దఎత్తున దర్యాప్తు ప్రారంభించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన దాడుల సందర్భంగా 1986 కోట్ల రూపాయల సొమ్ము స్వాధీనం చేసుకోవడమే గాక మొత్తం 56,378 కోట్ల రూపాయలమేరకు లెక్క చూపని నల్లధనం పట్టుబడింది. అంతేగాకుండా ఆదాయపన్ను విభాగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వినియోగాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడం వల్ల ఏఏ మార్గాల్లో పన్ను ఎగవేతకు ఆస్కారం ఉందో వాటిపై దృష్టి సారించే అవకాశం లభిస్తోంది. దీని ఫలితంగా సిస్టం ఆఫ్ నాన్-ఫైలర్స్ మానిటరింగ్ ద్వారా సుమారు 16 వేల కోట్ల రూపాయలు పన్ను వసూలు జరిగింది. అంతేగాకుండా గత రెండేళ్లలో అంతకు ముందుకంటే దాదాపు రెట్టింపు సంఖ్యలో అంటే 3626 కేసులలో చట్టబద్ధంగా జరిమానా విధించడం జరిగింది.

ప్రత్యక్ష పన్నుల విషయంలో గతంలో ఉన్న చట్టాలను సవరించడాన్ని ప్రభుత్వం కీలకమైన బాధ్యతగా స్వీకరించింది. ఆదాయపన్ను పరిమితిని పెంచడం, పన్ను చట్టాలను మరింత సరళీకరించడం, పన్ను విషయంలో ఫిర్యాదులకు తావులేకుండా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సేవలను వినియోగించుకుని పన్ను చెల్లింపుదారులు నేరుగా తమ పన్ను చెల్లించే అవకాశం కల్పించడం, వాస్తవికతకు దగ్గరగా ఉండేలా పన్ను శాతాన్ని తగ్గించడం, ప్రభుత్వం తన భాధ్యతను తగ్గించి ప్రజాప్రాతినిధ్యం హెచ్చుగా ఉండేలా చూడడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విషయాన్ని పదేపదే తాను నిర్వహించే ప్రగతి (ప్రోయాక్టీవ్ గవర్నెన్స్ అండ్ టైం లీ ఇంప్లిమెంటేషన్) సమావేశాల్లో స్పష్టం చేసేవారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ప్రధానమంత్రి ఆదేశించారు.

ఆదాయపన్ను శాఖకు ప్రధాన ప్రతిబంధకంగా తయారైన వివాదాల పరిష్కారం కోసం డిస్ప్యూట్ రెసొల్యూషన్ స్కీం (వివాద పరిష్కార పథకం) ప్రవేశపెడతామని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2016-17 బడ్జెట్ సమావేశంలో హామీ ఇచ్చిన విధంగా వన్ టైం సెటిల్మెంట్ విధానాన్నిఅమలుచేస్తున్నారు. ఆదాయపన్ను కమీషనర్ సమక్షంలో పన్ను వివాదం పెండింగ్ లో ఉన్నప్పుడు ఆ వ్యక్తి తాను చెల్లించవలసిన సొమ్మును, అసెస్మెంట్ రోజు వరకు వడ్డీని వెంటనే చెల్లిస్తే సరిపోతుందని ఆర్థికమంత్రి హామీ ఇచ్చారు. ఇప్పుడున్న పథకం ప్రకారం పన్ను సొమ్ము పది లక్షల రూపాయలలోపు ఉంటే ఎలాంటి పెనాల్టీ విధించబోరని మంత్రి హామీ ఇచ్చారు. అయితే ప్రత్యక్ష, పరోక్ష పన్నుల కింద చెల్లించవలసిన సొమ్ము 10 లక్షల రూపాయలకు మించి ఉంటే 25 శాతం కనీసపు పెనాల్టీ ఉంటుందని, ఇలా పెనాల్టీ విషయంలో కూడా ఏదైనా వివాదం ఉంటే 25 శాతం పెనాల్టీ సొమ్ము చెల్లించి పరిష్కరించుకో వచ్చునని జైట్లీ సూచించారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన పారదర్శక విధానం వల్ల దేశీయ, విదేశీ పెట్టుబడిదారులు ఎలాంటి సమస్య లేకుండా సులువుగా పన్నులు చెల్లించగలుగుతున్నారని, ఈ విధానాలను మరింత సరళం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ విధానం వల్ల మారిషస్‌తో చేసుకున్న ఒప్పందంలోని లోపాలను అధిగమించేందుకు తోడ్పడుతుంది. ఈ ఏడాది మేలో మారిషస్‌తో చేసుకున్న ఒప్పందం ప్రకారం డబుల్ టాక్స్ అవాయిడెన్సు చట్టం కింద 2017 ఏప్రిల్ 1వ తేదీ నుంచి అక్కడ షేర్లు అమ్ముకున్న కంపెనీపై ఇక్కడ పెట్టుబడిపై వచ్చే లాభాల (కాపిటల్ గెయిన్స్)పై పన్నువిధించే అవకాశం. ఈ ఒప్పందం కుదిరిన వెంటనే ఆర్థిక మంత్రిత్వశాఖ రంగంలోకి దిగి దీనిపై ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవచ్చునని విదేశాల్లో పెట్టుబడులు పెట్టినవారికి తెలియజేసింది. ఇలాగే సింగపూర్ తదితరదేశాల్లో పెట్టుబడులు పెట్టామని చెప్పుకునే వారుకూడా తమ పెట్టుబడులపై అక్కడ లాభాలు ఆర్జిస్తానే అక్కడి వ్యవహారాలను కూడా ఇక్కడ మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు వచ్చేఏడాది వరకు అవకాశం కల్పిస్తున్నామని ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసింది.

ఇక కార్పొరేట్ పన్నుల వ్యవహారంలో కూడా సంస్కరణలు తీసుకురావాల్సి ఉంది. 2017-18 ఆర్థిక సంవత్సరం నుంచి

నాలుగు విడతల్లో కార్పొరేట్ పన్నును 30 శాతం నుంచి 25 శాతానికి తగ్గించేందుకు వీలుగా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అరుణ్ జైట్లీ 2015-16 బడ్జెట్ ప్రసంగంలోనే స్పష్టంచేశారు దీనివల్ల మనదేశంలో పన్నులు ఇతర ఆసియా దేశాలతో సమాన స్థాయికి చేరడమేగాక ప్రభుత్వం పై రాయితీల రూపంలో ఇవ్వాల్సిన భారం కూడా తగ్గిపోతుంది.

ఇక పరోక్ష పన్నుల విధానం సరళం చేసేదిశలో చాలారోజుల నుంచి వస్తు సేవల పన్ను (గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్) అంశం తలనొప్పి వ్యవహారంగా ఉండేది. 2017 ఏప్రిల్ ఒకటి నుంచి దేశమంతటా ఒకే విధమైన వస్తుసేవల పన్ను చట్టాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. ప్రపంచ పన్నుల చరిత్రలోనే ఈ చట్టం గతంలో ఎన్నడూ లేనంత విప్లవాత్మకమైనదని 2015-16 ఆర్థిక సర్వే వెల్లడించింది. ఇందుకోసం 122వ రాజ్యాంగ సవరణను ఈ ఏడాది ఆగస్ట మొదటివారంలో వర్షాకాల సమావేశాల్లోనే పార్లమెంటు ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం వెనుక ప్రస్తుత ప్రభుత్వం కృషి ప్రశంసనీయమైనది.

దేశమంతటా ఒకే విధమైన పన్ను ఉండాలంటే కేంద్రానికి సంబంధించిన సెంట్రల్ ఎక్సయిజ్ డ్యూటీ, సర్వీస్ టాక్స్ వగైరాలతో బాటు రాష్ట్రాలకు సంబంధించిన వేల్యూ ఆడెడ్ టాక్స్, ఎంట్రీటాక్స్, పర్చేస్ టాక్స్, ఎంటర్టయిన్మెంట్ టాక్స్ వగైరాలెన్నో కలగాపులగంగా ఉన్న వస్తుసేవల పన్ను విధానం అమలు చేయాల్సి ఉంటుంది.

ఈశాన్య రాష్ట్రాల్లో 10 లక్షల రూపాయల లోపు, ఇతర రాష్ట్రాలలో 20 రూపాయల లోపు వార్షిక టర్నోవర్ ఉన్న చిన్న వ్యాపారులకు వస్తుసేవల పన్ను నుంచి మినహాయింపు లభిస్తుంది అలాగే ఒకటిన్నర కోట్ల రూపాయల లోపు వార్షిక టర్నోవర్ కలిగిన చిన్న ఉత్పత్తిదారులపై అజమాయిషీ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంటుంది. ఆపైన టర్నోవర్ కలిగిన ఉత్పత్తిదారులపై అజమాయిషీ విషయంలో సాధ్యాసాధ్యాలను బట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రెండింటికి ఉమ్మడి బాధ్యత ఉంటుంది.

అయితే వచ్చే ఏప్రిల్ నుంచే వస్తుసేవల పన్ను విధానం అమలు చేయడంలో సాధ్యాసాధ్యాలపై పలువురు విశ్లేషకులు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. ఉదాహరణకు పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు, విద్యుచ్ఛక్తి వంటి పలు అంశాలకు వస్తుసేవల పన్నుపరిధి నుంచి మినహాయింపు లభిస్తోంది. ఆ విధంగా ఈ ఉత్పత్తులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఎడాపెడా పన్నులు వేసే ప్రమాదం ఉంది. అయితే ఇలాంటి కీలక అంశాలపై కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఒక అవగాహనకు వచ్చి వస్తుసేవల పన్ను విధానం అమలును శీఘ్రతరం చేసే అవకాశం ఉందని పలువురు ఆశిస్తున్నారు.

వస్తుసేవల పన్ను విధింపునకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోబాటు పన్ను చెల్లింపుదారులకు కూడా అవసరమైన జియస్టి నెట్వర్క్ ఉమ్మడి సాఫ్ట్వేర్ను రూపొందించే కార్యక్రమం కూడా పూర్తవుతుంది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఈ సాఫ్ట్వేర్ను పరీక్షించి లోటుపాట్లను సరిచేసుకోగలుగుతారు.

పన్నుల విషయంలో కేంద్రంతో బాటు వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల వల్ల ఎదురవుతున్న అవరోధాలను అధిగమించి సులువుగా వ్యాపారం చేసుకునేందుకు ఎలాటి అవకాశాలు కల్పిస్తుందో పరిశీలించేందుకు కొత్త చట్టం రాకపై దేశీయంగానే గాక విదేశాల్లో సైతం పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" నివేదిక ప్రస్తుతం సులువుగా వ్యాపారం చేసుకునే అవకాశం ఉన్న 189 దేశాలలో భారత దేశానికి 130వ స్థానం కేటాయించింది. కొత్త చట్టం అమలులోకి వస్తే మన స్థాయి మొదటి 50 స్థానాలలో ఉండగలదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

దేశమంతటా ఒకే విధమైన వస్తుసేవల పన్ను విధానం అమలు వల్ల భారత దేశంలో మధ్యంతర పెరుగుదల రేటు కూడా గణనీయంగా ఉండగలదని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) కూడా అంచనా వేస్తోంది. సబ్సిడీల రూపంలో ప్రభుత్వ ఆదాయం హరించుకుపోతున్న దశలో వాటిని అదుపుచేసి ప్రభుత్వాదాయం గణనీయంగా పెంచుకుని విద్య, ఆరోగ్యం వంటి మౌలిక మౌలిక వసతులుకల్పించేందుకు పెట్టుబడులు పెంచడం కోసం పన్నుల విధానంలో వచ్చే సంస్కరణలు తోడ్పడతాయని ఐఎంఎఫ్ నివేదిక వ్యాఖ్యానించింది

ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఈ ఏడాది అక్టోబర్లో వాషింగ్టన్ పర్యటన సందర్భంగా వస్తుసేవల పన్ను విధానం భారత దేశంలో గణనీయమైన అభివృద్ధికి తోడ్పడగలదని చెప్పారు. వచ్చే రెండేళ్లలో భారత దేశపు అభివృద్ధి 7.6 శాతం పైగా ఉండగలదని ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థలు అంచనా వేస్తున్నాయి.

ఇప్పటివరకు పన్నుల విధానంలో ఉన్న లోటుపాట్లను సరిదిద్ది, పన్ను ఎగవేతలను అరికట్టడం ద్వారా స్థూల జాతీయోత్పత్తి కనీసం రెండు శాతం పెరిగేందుకు వస్తుసేవల పన్ను విధానం పనికొస్తుందని అందరు అంచనా వేస్తున్నారు. ఆవిధంగా ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానాలను సరళం చేయడం వల్ల స్నేహపూర్వక వాతావరణం ఏర్పడి భారత దేశంలో తయారీకి అవసరమైన పెట్టుబడులు పెరగడం వల్ల ప్రపంచంలోనే భారత దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందే బలమైన ఆర్థిక వ్యవస్థగా రూపుదిదుకోగలుగుతుందనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. ■

# ప్రభుత్వ లావాదేవీలకు రాచమార్గం - జి.ఈ.ఎం.



**ఇటీవల సవరించిన సాధారణ ఆర్థిక నిబంధనల, (జీఎఫ్ఆర్) ప్రకారం, ఏ ప్రభుత్వ కొనుగోలుదారు అయినా రూ. 50,000/-ల విలువ వరకూ ఆన్‌లైన్ కొనుగోలు చేయవచ్చు. ఈ పరిమితిని మించిన కొనుగోలుకు కూడా తగిన నిబంధనలను పాటిస్తూ ఈ సైట్ నుండి కొనుగోలు చేయవచ్చు. ఆన్లైన్ బిడ్డింగ్‌కు, లేదా రివర్స్ వేలంపాటకు ఈ సైట్ తగిన సహకారాన్ని అందిస్తుంది.**

ప్రభుత్వ కార్యాలయాలలో ఏవైనా కొనుగోళ్ళు, అమ్మకాలు, సేవలు అంటే ఎంతో ప్రయాసతో కూడిన కార్యక్రమమని మనందరకూ తెలుసు. అయితే, ఇలాంటి లావాదేవీలను సులభ సాధ్యం చేస్తూ కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన DIRECTORATE GENERAL SUPPLIES AND DISPOSALS, DGS&D, విభాగము గవర్నమెంట్ ఈ-మార్కెటింగ్, జి.ఈ.ఎం. అనే ఒక డిజిటల్ విధానాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ కొనుగోళ్లలో వేగం, పారదర్శకత ప్రధానాంశాలుగా కొనుగోలుదార్లకూ, అమ్మకందార్లకూ కూడా లావాదేవీలను మరింత సులభసాధ్యం చేసే ఈ విధానంలో:

అ) వస్తు, సేవల ఆన్‌లైన్ లభ్యత, త్వరితంగా ఆర్డర్ చేసే వీలు, సులభంగా చెల్లించే విధానం.

ఆ) అమ్మకందార్ల పోటీ ధరలు, ఇన్వాయిస్ త్వరితంగా తీసుకునే వీలు, ఆధీకృత ఈ-సంతకం (సైన్) విధానం.

ఇ) ఆన్‌లైన్ ద్వారా దేశంలో ఎక్కడైనా అమ్ముకునే సౌలభ్యం.

ఈ) ఆన్‌లైన్ విధానంలోనే కాంట్రాక్ట్ మంజూరు బిల్లుల చెల్లింపు.

ఉ) రిజిస్టర్ చేసుకున్న చిన్న తరహా సంస్థలకు మేక్ ఇన్ ఇండియా ప్రోత్సాహం, వీటితోపాటు.

ఊ) సమస్యలేమైనా ఉంటే, 0120-6619563 హెల్ప్ లైన్ సౌలభ్యం ఈ విధాన ప్రత్యేకతలు.

**జి.ఈ.ఎం. లో నమోదు చేసుకోవడం ఎలా?:**

**అమ్మకందారులు నమోదు చేసుకోవడానికి క్రింది అంశాలు ప్రధానం:**

అ) స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థలు, అనుబంధసంస్థలు/పునః అమ్మకందారులు నమోదు చేసుకోవచ్చు.

ఆ) సరైన అమ్మకం పద్ధతులు, నిజాయితీని అమ్మకందారు తప్పనిసరిగా పాటించాలి.

ఇ) ఒక స్వతంత్ర అమ్మకందారు తన వివిధ వస్తువులను ఈ పోర్టల్లో నమోదు చేసుకోవచ్చు.

ఈ) షరతులను, మార్పులను 15 రోజుల ముందుగానే నమోదు చేయాలి.

ఉ) అమ్మకందారులు చేయకూడని పనులు:

- నాసిరకం వస్తువుల సరఫరా, ఒప్పందం లేకుండా సరఫరా చేయడం, సరఫరా సక్రమంగా చేయకపోవడం, ఆధీకృత పత్రాలను అవసరమైన వేళ చూపకపోవడం.

ఊ) కొనుగోలు విభాగం తనకు అవసరమైన ప్రమాణాలున్న సరుకును ఏ ప్రాంతంలోని అమ్మకందారు నుండైనా కొనుగోలు చేయవచ్చు. ప్రమాణాల విషయంలో రాజీపడాల్సిన అవసరం లేదు.

**హెచ్.ఆర్. శర్మ,** ఐ.ఐ.యస్., డిప్యూటీ డైరెక్టర్ జనరల్, (నాణ్యతా ప్రమాణాలు) కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ, హైదరాబాద్.

E-mail: hrsharma@dgsnd.gov.in

ఎ) నిర్వహిస్తున్నది ప్రభుత్వ సంస్థ కనుక, లావాదేవీలలో ప్రభుత్వ నియమ నిబంధనలను సంపూర్ణంగా పాటించవచ్చు.

DGS&D సంస్థ ఎప్పుడైనా అమ్మకందారుని సంస్థను, సరఫరా చేసే వస్తు నాణ్యతను పరిశీలించవచ్చు. ఒక సంస్థ రిజిస్ట్రేషన్‌ను, లేదా సరఫరాను ఆపే హక్కు ఈ సంస్థకు ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వరంగ సంస్థలు లేక స్థానిక సంస్థలు ఏవైనా ఈ విభాగం సేవలను పొందవచ్చు. అలాగే, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, లేక ఉత్పత్తిలోనున్న, లేదా సేవలనందించే ఏ అధీకృత సంస్థ అయినా ఈ వెబ్ సైట్ లో నమోదు చేసుకోవచ్చు.

ఇటీవల సవరించిన సాధారణ ఆర్థిక నిబంధనల, (జిఎఫ్ఆర్) ప్రకారం, ఏ ప్రభుత్వ కొనుగోలుదారు అయినా రూ. 50,000/–ల విలువ వరకూ ఆన్‌లైన్ కొనుగోలు చేయవచ్చు. ఈ పరిమితిని మించిన కొనుగోలుకు కూడా తగిన నిబంధనలను పాటిస్తూ ఈ సైట్ నుండి కొనుగోలు చేయవచ్చు. ఆన్‌లైన్ బిడ్డింగ్‌కు, లేదా రివర్స్ వేలంపాటకు ఈ సైట్ తగిన సహకారాన్ని అందిస్తుంది.

**నియమ, నిబంధనలు:**

1. జి.ఈ.ఏం.లోని అమ్మకందారులు యదార్ధంగా వస్తు ఉత్పత్తి దారులు కనుక, ఉత్పత్తి ప్రమాణాలలో ఎలాంటి రాజీకీ తావు లేదు.
2. నమోదుచేసుకున్న అమ్మకందారులు నిర్ణీత ప్రమాణాలను పాటించవలసి వుంటుంది.
3. ఒకసారి నమోదుచేసుకున్న ఒక అమ్మకందారు ఎన్ని ఉత్పత్తులనైనా అందచేయవచ్చు.
4. అమ్మకందారులు లేదా సరఫరాదారులు తమ ఉత్పత్తులలో ఏవైనా మార్పులుంటే, 15 రోజులలోగా తమ సైట్ లో పేర్కొనాలి.
5. అమ్మకందారులు నమోదు సమయంలో తమ గురించిన పూర్తి వివరాలనూ, అందించవలసి ఉంటుంది.
6. ఈ క్రింది సందర్భాలలో అమ్మకందారుల రిజిస్ట్రేషన్ను ఈ విభాగం నిషేధించవచ్చు:

-- సరఫరా చేసిన సామగ్రి నాణ్యతకు తగినట్లుగా లేకపోయినా, లేక నాసిరకం సరఫరా చేసినా.

-- ఒప్పందం లేకుండా సరఫరా చేసినా.

-- అంగీకరించిన సమయానికి అంగీకరించిన మొత్తాలలో సరుకు సరఫరా చేయలేకపోయినా లేదా, దివాళా తీసినట్లు ప్రకటించినా.

-- తనిఖీ సమయాలలో అవసరమైన పత్రాలను అందచేయకపోయినా, లేక మరే ఇతర కారణం వల్ల ఈ అమ్మకందారుని తమ రిజిస్ట్రేషన్‌లో ఉంచడం దేశ ప్రజల ఆసక్తులకు వ్యతిరేకమని ఈ విభాగం భావించినా.

7. వస్తువులు తయారయ్యే ప్రాంతానికి వెళ్ళి, సదరు తయారీ విధానాన్ని పరీక్షించే అధికారం ఈ విభాగానికుంటుంది.

సాధారణంగా ప్రభుత్వ విభాగాల కొనుగోలు, అమ్మకాల లావాదేవీలంటే చాలా నియమ, నిబంధనలు, కాలయాపన ఉంటుందనేది ప్రజలలో ఉన్న నమ్మకం. దీనిని పత్రాచారాలతో సంబంధం లేకుండా సులభతరం చేసే ఈ విధానాన్ని ప్రతి విభాగము, వస్తు తయారీదారు, సేవలనందచేసేవారు తగినవిధంగా సద్వినియోగం చేసుకుంటారని ఆశిద్దాం. ■

అభివృద్ధి మార్గసూచి

## క్రమంగా అగ్ర స్థానానికి

ప్రపంచ మార్కెట్ పోటీలో మనదేశం క్రమంగా అగ్ర స్థానానికి చేరుతున్నది. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వారి సర్వే ప్రకారం, వరుసగా రెండవ సంవత్సరం, మనదేశం ప్రపంచ పోటీ సూచిలో 16 స్థానాలు పైకి పాకింది మొత్తం 138 దేశాలలో, 39వ స్థానంలో నిలిచింది. బ్రిక్స్ దేశాలలో అయితే చైనా తప్ప మిగిలిన అన్ని దేశాలకన్నా పైన ఉన్నది. చైనా 28వ స్థానంలో ఉన్నది. ఈ సూచిని మొత్తం ప్రపంచదేశాలన్నీ అత్యంత ప్రధాన, నమ్మదగిన సూచిగా గుర్తించాయి. ఈ సంవత్సరం మనదేశ పోటీ సామర్థ్యం ప్రధానంగా మార్కెటింగ్ సామర్థ్యం, వ్యాపార ఆధునికీకరణ, సృజనాత్మకతలలో గణనీయమైన ప్రగతిని రికార్డు చేసింది. పెట్టుబడిదారులకు భద్రత కల్పించడంలో మనదేశం 8వ స్థానంలో వున్నది. రానున్న సంవత్సరాలలో సరుకు మార్కెట్ మరింత బలపడుతుందని ఆశిస్తున్నాం. దీనికి సరుకులు, సేవల పన్ను, జి.ఎస్.టి. దేశీయ మార్కెట్ మరింత ముక్కలు కాకుండా కాపాడుతుందని ఆశిద్దాం.

## షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలకు మూలధన నిధి

కేంద్ర సామాజిక న్యాయ, సశక్తీకరణ మంత్రిత్వ శాఖ 2014–15లో షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహక సంచిత మూలధన నిధిని అందచేసే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం క్రింద మొదటి లబ్దిదారుడు కర్ణాటకలో ఆ రాష్ట్ర సంక్షేమ విభాగం సౌజన్యంతో మెస్సర్స్ మల్లార్ ఫ్లోరో & హాస్పిటాలిటీ లిమిటెడ్ అనే పేరుతో ఒక ఆయుర్వేద మందు ఉత్పత్తిని ప్రారంభించాడు. కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వశాఖ 2014–15 సంవత్సరానికి ఇలాంటి మొత్తం 50 మంది పారిశ్రామికవేత్తలకు మూలధన సహాయమందించింది. ■

## మీకు తెలుసా?

## ప్రాజెక్ట్ సక్షమ్

కేంద్ర ఎక్సైజు, కస్టమ్స్ బోర్డు, సి.బి.ఈ.సి., వారి నూతన కార్యక్రమం "ప్రాజెక్ట్ సక్షమ్" అంటే, నూతన వస్తు సేవల పన్ను విధానం, జి.ఎస్.టి.ని అమలుచేసే నాటికి, అంటే ఏప్రిల్, 2017 నాటికి అమలులోకి వచ్చే ఒక నెట్‌వర్క్ విధానం. ఆర్థిక వ్యవహారాల కేంద్ర కమిటీ ఆమోదించిన ఈ సక్షమ్, ఒక ఏక గవాక్ష విధానంలో వ్యక్తిగత, వాణిజ్య పన్ను చెల్లింపుదారులందరికీ వారి లావాదేవీలకు తగిన సహాయసహకారాలను అందిస్తుంది. డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రారంభించిన ఈ నెట్‌వర్క్ ఇప్పటికే వినియోగంలో ఉన్న కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజువారి ఆన్‌లైన్ విభాగాలన్నింటినీ అనుసంధానం చేసుకుంటూ, ప్రస్తుతమున్న 36 లక్షల స్థాయి నుండి, ఏప్రిల్, 2017 నాటికి పెరుగుతారని అంచనా వేస్తున్న, 65 లక్షల మంది వినియోగదారుల అవసరాలన్నింటినీ తీరుస్తూ, జి.ఎస్.టి.కి అనుగుణంగా సేవలనందిస్తుంది. ఈ-నివేశ్, ఈ-తాళ్, ఈ-సైన్‌లను కూడ దీనిలో విలీనం చేస్తారు.

సి.బి.ఈ.సి. కస్టమ్స్ క్లియరెన్సు కోసం, భాగస్వామ్య సంస్థల కోసం ఒక ఏక గవాక్ష ఇంటర్ ఫేస్‌ను కూడ అభివృద్ధి చేసింది. దీనికోసం, ఇప్పుడున్న 140 సేవ కేంద్రాలను మరిన్ని పెంచుతారు. మొత్తం రూ. 2,256 కోట్ల వ్యయంతో ఈ ప్రాజక్టును ఏడు సంవత్సరాలలో పూర్తి చేస్తారు.

## బినామి లావాదేవీలు:

బినామీ లావాదేవీలంటే సాధారణంగా మనందరికీ తెలిసిందే! సూక్ష్మంగా చెప్పాలంటే, మారుపేర్లతో చేసేలావాదేవీలను బినామీ లావాదేవీలంటారు. ఎవరైనా వ్యక్తి, ప్రభుత్వానికి లెక్క చూపని, అంటే ఆదాయపుపన్ను కట్టని ధనంతో వేరొకరి పేరుతో ఆస్తులు కొనుగోలు చేయడం అన్న మాట. పర్షియన్ భాషలో బినామీ అంటే, కృత్రిమమైన పేరుతో అని అర్థం. ఇవి ప్రధానంగా నిర్మాణరంగంలో ఎక్కువ. ఈ జాడ్యాన్ని నివారించడానికి 1988లోనే బినామీ లావాదేవీల నియంత్రణ చట్టాన్ని చేశారు కానీ, ఈ చట్టంలో బినామీ నిర్వచనం లోపభూయిష్టంగా ఉన్నదని ఆనాటి కేంద్ర ప్రభుత్వం అమలును నిలిపివేసింది తరువాత సంవత్సరం మరల, లోపాలను సరిదిద్దు కుంటూ, నూతన చట్టాన్ని చేశారు. మొదటి చట్టంలో, 3,4,5 సెక్షన్లు ప్రధానం. సెక్షన్ 3 ప్రకారం, ఎవరైనా, తన భార్య లేదా కుమార్తె పేరుమీద ఆస్తి కొనుగోలు చేస్తే, దానిని అతని ఆస్తిగానే పరిగణిస్తారు. సెక్షన్ 4 ప్రకారం, ఇలాంటి బినామీ ఆస్తుల పరిరక్షణకు, ఎలాంటి వ్యాజ్యాలనూ న్యాయస్థానాలు అంగీకరించరాదు. సెక్షన్ 5 ప్రకారం, ఇలాంటి ఆస్తులను ప్రభుత్వం తగిన రుజువులతో తక్షణమే, స్వాధీనం చేసుకోవచ్చు. అయితే, 2016 సవరణ చట్టం ప్రకారం ఇట్టి బినామీ ఆస్తులు వ్యక్తుల పేరు మీదనే కాక, సంస్థల పేరుమీద ఉన్నా, ప్రభుత్వం ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా స్వాధీనం చేసుకోవచ్చు.

- వ్యక్తులు తమ అవసరాలకోసం గరిష్టంగా 15 లక్షల రూపాయలను మాత్రం తమవద్ద వుంచుకోవచ్చు. అంతకుమించి నగదు అవసరమైతే, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు వారి అనుమతిని తీసుకోవాలి.
- ప్రభుత్వ, ప్రైవేటు లావాదేవీలన్నింటికీ రెండు లక్షల రూపాయలు మొత్తం పైబడిన వాటన్నింటికీ, పాన్ కార్డ్ తప్పనిసరి చేయడంతో, ఐ.టి. సహకారంతో మరింత మంది పన్ను ఎగవేతదారులను గుర్తించే అవకాశం ప్రభుత్వానికి కలిగింది.
- ఇప్పుడు విదేశాలలో ఆస్తుల కొనుగోలుకు రిజర్వ్ బ్యాంక్ వారి అనుమతితో పాటు, ఆదాయపుపన్ను శాఖవారి అనుమతికూడ తప్పనిసరి!
- ఇటీవలి కాలంలో మనదేశం అనేక ఇతర దేశాలతో అక్కడి ఆర్థిక సంస్థలలో భారతీయుల పెట్టుబడుల వివరాలను ఆటోమేటిక్‌గా పంచుకునే ఒప్పందాల్ని చేసుకుంది. ఈ ఒప్పందాలన్నీ ఏప్రిల్ 01, 2017 నుండి అమలులోకి వస్తాయి.

■

Publishing date 1st November 2016, Posting on 4-5 November 2016
Yojana (Telugu) November 2016 RNI Regd. No 37729/80 Regd. No. H/HD-663/2015-17


సత్యమేవ జయతే

## భారతీయ స్టేట్ బ్యాంక్

# సుకన్య సమృద్ధి యోజన

### మీ కుమార్తె ఉజ్వల భవిష్యత్తు కోసం

(భారత ప్రభుత్వ పథకం)

**ప్రత్యేక అంశాలు :-**

- 10 సంవత్సరాల వయస్సు వరకు ఆడబిడ్డ (గరిష్టంగా ఇద్దరు) పేరున బ్యాంకు ఖాతా తెరవవచ్చు
- 21 సంవత్సరాల పరిపక్వతతో కేవలం 14 సంవత్సరాల కొరకు జమ
- 18 సంవత్సరాల వయస్సు తరువాత 50% చెల్లింపు సౌకర్యం
- 18 సంవత్సరాల తరువాత వివాహమైతే ఖాతా ముగింపు సౌకర్యం
- ప్రతి సంవత్సరం కనిష్టంగా రూ. 1000/- గరిష్టంగా రూ. 1,50,000/- జమచేయవచ్చు
- ఇతర అన్ని సేవింగ్స్ పథకాల కంటే అత్యధిక వడ్డీ రేటు (ప్రస్తుతం 8.50%)
- సెక్షన్ 80 సి క్రింద ఆదాయపు పన్నులో మినహాయింపు

మరిన్ని వివరాల కోసం, మీ సమీపంలోగల SBI బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి.


Printed & Published by Mrs. Sadhana Rout, Additional Director General and Head on behalf of the Publications Division, Ministry of I & B, Govt. of India.
and Printed at Prakhya Art Printers Pvt. Ltd. 1-8-724/A/31, Vegetable Market Street, Nallakunta, Hyderabad - 500 044. E-mail: print@prakhyaarts.com
and Published at Yojana (Telugu), 205, 2nd Floor, C.G.O. Towers, Kavadiguda, Hyderabad - 500 080. Senior Editor: Vijayakumar Vedagiri, Tel: 040-27546314